ఖమ్మం - భద్రాద్రి కొత్తగూడెం
వార్త
గురువారం 22, జనవరి 2026 | 16 పేజీలు





## పురపాలక ఎన్నికల నిర్వహణకు సంసిద్ధంగా ఉండాలి

**రాష్ట్ర ఎన్నికల సంఘం కమిషనర్ రాణి కుముదిని**

ఖమ్మం, జనవరి 21, ప్రభాతవార్త
పురపాలక ఎన్నికల నిర్వహణకు జిల్లాలో అవసరమైన ఏర్పాట్లు చేసి సంసిద్ధంగా ఉండాలని రాష్ట్ర ఎన్నికల సంఘం కమిషనర్

2వ పేజీలో...

# సంపన్న వర్గాలపైనే.. మోడీ ప్రేమ

## మతోన్మాద వ్యతిరేక శక్తులను కూడగడతాం




- మోడీ పాలనలో సంక్లిష్ట స్థితికి దేశం
- ట్రంప్స్ సామ్రాజ్యవాద ధోరణి
- కేరళను కాపాడుకుంటాం
- బలాన్ని పెంచుకుంటాం
- మీడియా సమావేశంలో సిపిఐ జాతీయ ప్రధాన కార్యదర్శి డి. రాజా

ప్రభాతవార్త ప్రతినిధి, ఖమ్మం:
మోడీకి ఈ దేశంలో రైతులు, కార్మికుల గురించి పట్టదని ఆయన ప్రేమంతా సంపన్న వర్గాలపైనేనని సిపిఐ జాతీయ ప్రధాన కార్యదర్శి డి. రాజా తెలిపారు. ట్రంప్ సామ్రాజ్యవాద ధోరణితో వ్యవహరిస్తున్నా కనీసం ఖండించలేని స్థితిలో భారత ప్రధాని మోడీ ఉన్నారని ఆయన తెలిపారు. సిపిఐ జాతీయ కౌన్సిల్ సమావేశాలు ముగిసిన తర్వాత ఖమ్మంలో జరిగిన మీడియా సమావేశంలో రాజా మాట్లాడుతూ భారత కమ్యూనిస్టు పార్టీ శతాబ్ది ఉత్సవాల ముగింపు వేడుకలు అత్యంత ఘనంగా జరిగాయని పెద్ద సంఖ్యలో ప్రజలు

2వ పేజీలో...



2వ పేజీలో...

# సింగరేణిని.. చిదిమేస్తున్నారు

- ప్రకాష్ పంప్స్ పనితీరులో అధికారుల వాటా ఎంత
- సామర్థ్యాన్ని మించి ఎలా పని చేస్తున్నాయి
- ఆ ఇంజనీర్ కితాబు వెనుక మతలబు ఏంటి

**పినపాక నియోజకవర్గ ప్రతినిధి, ప్రభాతవార్త :** జనవరి 21 సింగరేణి మనుగడ ప్రశ్నార్థకం గా మారి పోయింది. అంతంత మాత్రంగా బొగ్గు ఉత్పత్తి లో పాల్గొంటున్న సింగరేణి ఉద్యోగులు, యంత్రాలు సంస్థకు భారంగా మారి భవిష్యత్ ను అంధకారం లోకి నెట్టటంలో క్షేత్రస్థాయి అధికారులదే కీలక పాత్ర అని చెప్పాలి. మాతృ సంస్థను చిదిమేసి ప్రయివేటు కంపెనీలకు ఊడిగం చేస్తున్న సింగరేణి ఉద్యోగులు,అధికారుల తీరు రోజు రోజుకి మరింత దారుణంగా తయారయ్యింది. సింగరేణి జీతం తీసుకుంటూ ప్రయివేటుకు ఊడిగం చేస్తున్న ఉద్యోగుల తీరుపై ప్రభాత వార్త ప్రచురించిన కథనానికి స్పందించినట్లు నటించిన మణుగూరు ఏరియా యాజమాన్యం సుదీర్ఘ విచారణ చేసి సదరు ఉద్యోగిని ఆప్రాంతం నుంచి బదిలీ చేస్తున్నట్లు ఆదేశాలు ఇచ్చి చేతులు దులుపుకుంది.



2వ పేజీలో...

# సైట్ విజిట్ విధానాన్ని వెంటనే రద్దు చేయాలి

- కాంగ్రెస్ కబంధ హస్తాల నుంచి సింగరేణిని కాపాడుకుందాం
- హెడ్ ఆఫీస్ ఎదుట ధర్నా

కొత్తగూడెం టౌన్, జనవరి 21

ప్రభాతవార్త:
అసలు కోల్ ఇండియా తో పాటు దేశంలో ఎక్కడ లేని విధంగా సింగరేణి సంస్థ లో కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన సైట్ విజిట్ విధానాన్ని

# ఆర్థిక అసమానతలు లేని సమాజ నిర్మాణమే కమ్యూనిజం లక్ష్యం

- కట్టా గాంధీ ఆశయాల సాధనకు కృషి చేద్దాం
- సంస్మరణ సభలో రాష్ట్ర కార్యదర్శి జాన్ వెస్లీ, పోతినేని

మధిర జనవరి 21ప్రభాతవార్త



2వ పేజీలో...

# సంపన్న వర్గాల పైనే మోడీ ప్రేమ

(మొదటి పేజీ తరువాయి..)

హాజరై ప్రదర్శనను, బహిరంగ సభను విజయవంతం చేశారన్నారు. ఈ ఉత్సవాలకు వేదికగా నిలిచిన ఉమ్మడి ఖమ్మం జిల్లా పార్టీకి తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సిపిఐ శాఖలకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు. ట్రంప్ సామ్రాజ్య వాద ధోరణితో వ్యవహరిస్తూ అత్యంత ప్రమాద కారిగా మారుతున్నారని ఈ సమయంలో వెనుజులాకు తాము మద్దతుగా నిలుస్తున్నా మన్నారు. వెనుజులాపై దాడి కేవలం ఆయిల్ సంపద కోసమేనని ఆయన స్పష్టం చేశారు. రష్యా నుంచి ఆయిల్ కొనుగోలు చేయవద్దని భారత్పై ఒత్తిడి తీసుకు వస్తున్నా మోడీ స్పందించడం లేదని నోరు మెదిపే సాహసం కూడా చేయలేకపోతున్నారని రాజా ఆరోపించారు. పాలస్తీనా, వెనుజులాలకు అంతర్జాతీయ మద్దతు పెరుగుతుందన్నారు.

భారతదేశాన్ని నాల్గవ అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా మోడీ చెబుతున్నారని కానీ దేశంలో నిరుద్యోగం, ఆర్థిక అసమానతలు పెరిగిపోతున్నాయని ఆశ్రిత పెట్టుబడిదారి విధానంతో దేశం విచ్ఛిన్నం దిశగా ప్రయత్నిస్తుందని రాజా తెలిపారు. అంబానీ, అదానీ లాంటి కార్పొరేట్ శక్తులు శ్రామిక జనులను దోపిడీ చేస్తున్నాయని ఆయన ఆరోపించారు. ప్రభుత్వ రంగం నిర్వీర్యం



అవుతుందని ప్రభుత్వ రంగాన్ని పూర్తిగా ప్రైవేట్ పరం చేస్తున్నారని ఇటువంటి సమయంలో ప్రైవేటు రంగంలోనూ రిజర్వేషన్లు కల్పించాలని ఆయన డిమాండ్ చేశారు. ఎయిర్పోర్టులు, ఓడరేవులు, అగ్రికల్చర్, ఎలసి, అణు విద్యుత్ కేంద్రాలను కార్పొరేట్ శక్తులకు అప్పగిస్తున్నారని రాజా తెలిపారు. ఎన్ఆర్ఆజీఎస్ పథకాన్ని పోరాడి సాధించుకుంటే దానిని రద్దు చేసేందుకు బిజెపి కుట్ర చేస్తుందని ఇందుకు వ్యతిరేకంగా ఫిబ్రవరి 12న జరిగే సార్వత్రిక సమ్మెకు సిపిఐ సంపూర్ణ మద్దతునిస్తూ సమ్మె జయప్రదానికి కృషి చేస్తుందన్నారు. సంఘ్ పరివార్ శక్తులు కులాన్ని, మతాన్ని అడ్డుపెట్టుకుంటున్నాయని వీటికి వ్యతిరేకంగా పోరాడతామన్నారు. సనాతన ధర్మం, మహిళల పట్ల వివక్ష కొనసాగుతుందని ఆయన తెలిపారు. మతతత్వ శక్తుల కారణంగా దేశంలో లౌకికవాదం, ప్రజాస్వామ్యం ప్రమాదంలో పడ్డాయని ఆయన తెలిపారు. గవర్నర్ల వ్యవస్థను సిపిఐ తీవ్రంగా వ్యతిరేకిస్తుందని అనేక రాష్ట్రాల్లో గవర్నర్లు స్థానిక ప్రభుత్వాలను ఇబ్బందులు పెడుతుందని ఆయన తెలిపారు. ప్రజలు ఎన్నుకున్న ప్రభుత్వాలను గవర్నర్ శాసించడం ఏమిటని ఆయన ప్రశ్నించారు. గవర్నర్ వ్యవస్థను రద్దు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. విద్య రంగంలోనూ మతాన్ని చొప్పిస్తున్నారని విద్యా వ్యవస్థను వ్యాపారమయంగా మార్చారని రాజా తెలిపారు. పార్లమెంటును నిర్వీర్యం చేయడం ద్వారా ప్రజాస్వామ్యాన్ని ప్రమాదంలోకి నెట్టివేస్తున్నారని బిజెపి పాలన ఆర్ఎస్ఎస్ కనుసన్నల్లో సాగుతుందని ఆయన తెలిపారు. దేశంలో లౌకికవాద ప్రజాతంత్ర శక్తులను కలుపుకుని సమైక్య పోరాటం చేస్తామన్నారు. కేరళను కాపాడుకోవడంతో పాటు త్వరలో ఎన్నికలు జరగనున్న మిగిలిన నాలుగు రాష్ట్రాల్లో కలిసి వచ్చే శక్తులతో కలిసి బలాన్ని పెంచుకుంటామన్నారు. వందేళ్ల కమ్యూనిస్టు ఉద్యమం అంటే త్యాగాలు, పోరాటాలేనని ఈ స్ఫూర్తితో భవిష్యత్తులో మరిన్ని ఉద్యమాలకు, పోరాటాలకు సమాయత్తం అవుతామని రాజా తెలిపారు. ఈ సమావేశంలో సిపిఐ జాతీయ కార్యదర్శులు రామకృష్ణ పాండా, పల్లా వెంకటరెడ్డి, కె. రామకృష్ణ, సిపిఐ తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావు, సిపిఐ జాతీయ సమితి సభ్యులు బాగం హేమంతరావు, ఎస్కె సాబీర్ పాషా, ఖమ్మం జిల్లా కార్యదర్శి దండి సురేష్ పాల్గొన్నారు.

# సింగరేణిని చిదిమేస్తున్నారు

(మొదటి పేజీ తరువాయి..)

లోపం ఎక్కడ జరుగుతుందో కూడా విచారణ చేయకుండా వార్త వచ్చింది కాబట్టి ఓ బదిలీ తో సరిపెట్టిన సింగరేణి యాజమాన్యం సంస్థ భవిష్యత్తుకు భారంగా మారిన గనుల్లో కి చేరిన నీటిని తోడే టెండరు పొందిన ప్రయివేట్ కంపెనీకి సాగిలపడి పని చేయకుండానే పర్యవేక్షణ పేరుతో పనితీరును గాలికి వదిలేసింది. సదరు పంపుల టెండర్లో పొందు పరిచిన నియమ నిబంధనలకు అనుగుణంగా కంపెనీ వ్యవహరిస్తున్న తీరు మొత్తం చూడాల్సిన ఓ ఇంజనీర్ స్థాయి అధికారి తన విధులనే పూర్తి గా మరిచి ప్రయివేటు కంపెనీకి గుమస్తాగా మారి తల్లి లాంటి సంస్థ వనరులకు గండి కొట్టేస్తూ...కాంట్రాక్టర్ల జేబులు నింపేస్తున్నాడు. మణుగూరు పీకే ఓసి వాటర్ పంప్ ల టెండర్లలో భారీగా నిధులు దుర్వినియోగం జరుగుతున్న విషయం ఉన్నతాధికారులకి తెలిసినా ఏమి తెలియనట్లు వ్యవహరిస్తున్నారని ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఓ పక్క మణుగూరు ఏరియా లో సింగరేణి భవిష్యత్తు పై గనుల వేలం బండపడి యావత్తు కార్మిక లోకం ఆందోళన చెందుతుంటే అధికారుల తో కుమ్మక్కైన కొందరు ఉద్యోగులు ఏకంగా సింగరేణి సొమ్ము అందినకాడికి దోచుకునేందుకు ఓ ప్రయివేట్ పంప్స్ కంపెనీకి దళారీలు గా మారిపోయారు. సంస్థ ఉపరితల గనుల నుంచి నీరు బయటకు తోడేందుకు తన సొంత పంపులను వినియోగిస్తునే అదనపు వాడకం కోసం ప్రయివేటు అపరేటర్లను కాంట్రాక్ట్ పద్ధతిన సింగరేణి యాజమాన్యం టెండర్లు ఆహ్వాని స్తోంది. ఇందులో భాగంగా ఏరియా లో టెండర్ దక్కించుకున్న ప్రయివేట్ కంపెనీ ఏర్పాటు చేసిన పంపులు 240 హార్స్ పవర్ సామర్థం కలిగినవి కాగా సింగరేణి సంస్థ కు చెందిన 350 హార్స్ పవర్ మోటార్లు నీరు తోడేందుకు వినియోగిస్తుంది. ఇక్కడి వరకు బాగానే ఉంది అసలు కథ ఇక్కడే మొదలవుతుంది. సింగరేణి యంత్రాలు నిమిషానికి 750 నుంచి 800 గ్యాలన్ల నీటిని తన సామర్థ్యానికి తగ్గట్టు గా తొడుతుండగా అంతకంటే తక్కువ కెపాసిటీ కలిగిన ప్రయివేట్ మోటార్లు వాటి సామర్థ్యాన్ని మించి 900 గ్యాలన్ల నీటి ని బయటకి తోడుతున్నట్లు కితాబులిస్తున్న అధికారి భారీగా సింగరేణి సొమ్ముకు గండి పెడుతున్నట్లు తెలుస్తుంది. Samj ప్రయివేట్ కంపెనీ తరుపున ఏ ఒక్క వ్యక్తి పంపులు పని చేస్తున్న ప్రాంతానికి వెళ్లక పోయినా అంతా తామే అయి ప్రయివేట్ కంపెనీ భాద్యతలు కూడా తమ బుజలపైనే మోస్తూ ఊడిగం చేస్తున్న సింగరేణి అధికారులు ,ఉద్యోగులు నచ్చినట్లు బిల్లులు చెల్లించి భారీగా సంస్థను దోచేస్తున్నారు. 3నెలలకు ఒక సారి బిల్లులు చెల్లించే విధంగా ఉన్న టెండరు నిబంధనలు అధికార గణానికి బాగా కలిసి వచ్చాయి. ఒక్కో బిల్లుకు రూ 5 లక్షలు అధికారికి,నెలకు రూ 50 వేలు గని నిర్వాహకులకు ఇలా చెప్పుకుంటూ పోతే లక్షల రూపాయలు చేతులు మారుతున్న ఈ టెండర్ లో సింగరేణి వ్యాప్తంగా చేసుకోవచ్చు. కొసమెరుపు ఏమిటంటే తమ సంస్థ పంపులు సరిగా పనిచేయటం లేదు ... మొత్తం ప్రయివేట్ కే ఇచ్చేద్దాం అని ఇటీవల సదరు అవినీతి ఇంజనీర్ ఉన్నతాధికారులకు నివేదిక ఇచ్చినట్లు తెలిసింది. యంత్ర వినియోగ సామర్థం సరిగా లేక ఉత్పత్తి కుంటుబడుతుంది..వాటి వినియోగం పెంచాలి అనే నినాదం తో సింగరేణి కార్మికుల్లో చైతన్యం నింపే కార్యక్రమాలు చేస్తుండగా...ఉన్న యంత్రాలు సరిగా పనిచేయటం లేదు అని కితాబులిస్తున్న అధికారుల పై చర్యలు తీసుకుంటే తప్ప సింగరేణి మనుగడ కష్టమే.

# సైట్ విజిట్ విధానాన్ని వెంటనే రద్దు చేయాలి

(మొదటి పేజీ తరువాయి..)

రద్దు చేయాలని బి ఆర్ ఎస్, తెలంగాణ బొగ్గు గని కార్మిక సంఘం నాయకులు డిమాండ్ చేసారు. బుధవారం కొత్తగూడెంలోని సింగరేణి హెడ్ ఆఫీస్ ఎదుట ధర్నా నిర్వహించారు. సింగరేణిలో కాంగ్రెస్ ప్రభుత్వ జోక్యం తగ్గించుకోవాలని, సైట్ విసిట్ విధానంతో పిలిచిన టెండర్లను అన్నింటిని రద్దు చేసి రీ టెండర్ కు పిలవాలని పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. ఈ సందర్భంగా రాజ్యసభ ఎంపీ వద్దిరాజు రవిచంద్ర, మాజీ ఎమ్మెల్యే, బిఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు రేగా కాంతారావు, మాజీ మంత్రి వనమా వెంకటేశ్వరరావు, కాపు కృష్ణ లు మాట్లాడుతూ... సీఎం, డిప్యూటీ సీఎం, మరొక మంత్రి కలిసి సింగరేణిలో సైట్ విజిట్ విధానాన్ని ప్రవేశపెట్టి తమ బంధువులకు, శ్రేయోభిలాషులకు సింగరేణి సొమ్మును దోచి పెట్టేందుకు తెర లేపారని విమర్శించారు. సైట్ విజిట్ విధానంతో తమ అనునాయులకు అడ్వాన్సా ఎలా టెండర్లను ఇవ్వాలని దురాలోచనతో ప్రవేశపెట్టిన విధానాన్ని వెంటనే రద్దు చేయాలని అన్నారు. తెలంగాణ రాష్ట్ర సాధన ఆశయంపుట్టిన సింగరేణి సంస్థను ప్రైవేట్ పరం కాకుండా కేసీఆర్ ప్రభుత్వం కాపాడిందని కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన రెండేళ్లకే సింగరేణి సొమ్మును ప్రభుత్వ సోకులకు ఏటీఎంగా ఉపయోగించుకుంటుందన్నారు. ఆ విధానాన్ని పూర్తిగా రద్దుచేసి నైని బ్లాక్ తో పాటు మిగిలిన ఏడు బ్లాకులకు కూడా మళ్లీ రీటెండర్ పెట్టాలని డిమాండ్ చేశారు. సింగరేణిలో 49 శాతం వాటా ఉన్న కేంద్ర ప్రభుత్వం సైట్ విజిట్ విధానాన్ని ఎలా అంగీకరించిందని, దీనిపై కేంద్ర బొగ్గు శాఖ మంత్రి ఎందుకు స్పందించడం లేదని ప్రశ్నించారు. దేశంలో ఎక్కడా లేనివిధంగా సింగరేణిలో మాత్రమే ప్రవేశపెట్టిన సైట్ విజిట్ విధానాన్ని రద్దుచేసి సిబిఐ చే విచారణ చేపట్టి దోషులను కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు లేకుంటే సింగరేణి సంస్థను కాపాడు కునేందుకు మరో పోరాటం తప్పదని హెచ్చరిం చారు. ఈ కార్యక్రమంలో బి ఆర్ ఎస్ నాయ కులు మాజీ మున్సిపల్ చైర్మన్లు మున్సిపల్ కౌన్సిలర్ కౌన్సిలర్లు సత్తుపల్లి చంద్రుగొండ మానుగూరు ఏరియాల టీబీజీకేఎస్ బీఆర్ ఎస్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

# ఆర్థిక అసమానతలు లేని సమాజ నిర్మాణమే కమ్యూనిజం లక్ష్యం

మధిర జనవరి 21ప్రభాతవార్త

దేశంలో ఆర్థిక అసమానతలు కుల వివక్షత లేని సమాజం కోసం పోరా టం చేసేది కమ్యూనిస్టులేనని సిపిఎం పార్టీ రాష్ట్ర కార్యదర్శి జాన్ వెస్లీ, రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు పోతినేని సుదర్శన్‌రావు అన్నారు. బుధవారం పట్టణంలోని రిక్రియేషన్ క్లబ్ కల్యాణ మండపంలో ఇటీవల మృతి చెందిన సిపిఎం రాష్ట్ర నాయకులు కట్ట గాంధీ సంస్మరణ సభ డివిజన్ కార్యదర్శి మడుపల్లి గోపాలరావు అధ్యక్షతన నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన జాన్ వెస్లీ ముఖ్య నాయకులు కట్టా గాంధీ చిత్రపటానికి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా జాన్ వెస్లీ మాట్లాడుతూ కమ్యూనిస్టు పార్టీ సిద్ధాంతం సమాజం కోసం పోరాడు తుందని అన్నారు. ప్రభుత్వాల ఆర్థిక అవసరాలు బూర్జువ విధానాలు దేశ సంపదను కార్పొరేట్ సంస్థల చేతిలో ఉండడం ద్వారానే దేశంలో ఆర్థిక అసమానతలు పెరిగిపోతున్నాయని, 50!! పైగా ఉన్న పేదలకు మూడు శాతం దేశ సంపద మాత్రమే అనుభవించే పరిస్థితులు నెలకొనడం జరుగుతున్నది అన్నారు. నాలుగు దశాబ్దాలుగా ఈ ప్రాంతంలో కమ్యూనిస్టు పార్టీకి క్రియాశీలక కార్యకర్తగా ఏ బాధ్యతలు చేపట్టిన దానికి సంపూర్ణ న్యాయం చేయడంతో పాటు మధిర పట్టణంలో ఏ ప్రాంతంలో చూసిన ఆయన ద్వారా చేపట్టిన ఉద్యమ పోరాటాల వలన ప్రయోజనం పొందిన పేద బడుగులకు బలహీన వర్గాలే కనిపిస్తారని పోతినేని సుదర్శన్ అన్నారు. నగర పట్టణంలో బంజారా కాలనీ హనుమాన్ ఎంప్లాయిస్ కాలనీ ప్రాంతాలతో పాటు ఎస్సీ కాలనీలలో సమస్యల పరిష్కారానికి రేషన్ కార్డులు సంక్షేమ పథకాల అమలుకు ప్రధానంగా మౌలిక వసతుల కల్పన కోసం గాంధీ పార్టీ సిద్ధాంతానికి అనుగుణంగా పార్టీ పిలుపు లో భాగంగా నిర్వహించిన పోరాటాలు మధిర చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోతాయని అన్నారు. చివరి వరకు కమ్యూనిస్టుగా సిద్ధాంతం కోసం పనిచేసిన నాయకునిగా ఆయన స్ఫూర్తిని ప్రతి ఒక్కరు కొనసాగించాలని పోతినేని పిలుపునిచ్చారు. ఈ సంస్మరణ సభలో సిపిఎం జిల్లా కార్యదర్శి నున్న నాగేశ్వరరావు, జిల్లా బాధ్యులు బండి రమేష్, కళ్యాణం వెంకటేశ్వరరావు, తెలుగుదేశం పార్టీ రాష్ట్ర నాయకులు డాక్టర్ వాసిరెడ్డి రామనాథం, పుతుంబక శ్రీకృష్ణ ప్రసాద్, టిఆర్ఎస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జ్ లింగాల కమల్ రాజ్, కాంగ్రెస్ పార్టీ మండల పట్టణ అధ్యక్షులు సూరంశెట్టి కిషోర్ మిర్యాల రమణ గుప్తా, శీలం నరసింహారావు పడకంటి మురళి, పాపినేని రామ నరసయ్య, మందా సైదులు, కట్ట గాంధీ తన ఇల్లు కట్ట పూర్ణచంద్రరావు కట్ట సుధీర్ తదితరులు పాల్గొన్నారు.

# పురపాలక ఎన్నికల నిర్వహణకు సంసిద్ధంగా ఉండాలి

(మొదటి పేజీ తరువాయి..)

ఐ. రాణి కుముదిని అన్నారు.మున్సిపల్ ఎన్నికల సన్నద్ధత పై రాష్ట్ర ఎన్నికల సంఘం కమీషనర్, జిల్లా కలెక్టర్ లతో బుధవారం వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు. కలెక్టరేట్ వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుండి జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డా. పి. శ్రీజ తో కలిసి పాల్గొన్నారు.ఈ సందర్భంగా రాష్ట్ర ఎన్నికల సంఘం కమీషనర్ రాణి కుముదిని మాట్లాడుతూ.. మున్సిపల్ ఎన్నికల షెడ్యూల్ త్వరలో కమిషన్ విడుదల చేస్తుందని, షెడ్యూల్ రాగానే ఎన్నికల ప్రవర్తన నియమావళి అమలు, పులపాలక ఎన్నికల నోటిఫికేషన్ జారీ, నామినేషన్ల స్వీకరణ, నామినేషన్ పరిశీలన, పోలింగ్ నిర్వహణ కౌంటింగ్ కు అవసరమైన అన్ని ఏర్పాట్లు ప్రణాళికాబద్ధంగా సిద్ధం చేసుకోవాలని అన్నారు. క్రిటికల్ పోలింగ్ కేంద్రాల వద్ద చురుగ్గా ఉండే భద్రత సిబ్బంది నియమించాలని అన్నారు. పోలింగ్ కేంద్రాల వద్ద వెబ్ కాస్టింగ్ సౌకర్యం ఉండాలని, ప్రతి పోలింగ్ కేంద్రం బయట సిసి కేమేరా తప్పనిసరిగా ఏర్పాటు చేయాలని అన్నారు. ఎన్నికల షెడ్యూల్ విడుదల కాగానే గత అనుభవాలను దృష్టిలో ఉంచుకొని సోషల్ ఎలిమెంట్స్ ను బైండోవర్ చేయాలని అన్నారు. ఎన్నికల ప్రచార పరిశీలన, కౌంటింగ్ కేంద్రాలు పోలింగ్ కేంద్రాల వద్ద సాధ్యమైన మేర డ్రోన్ వినియోగించాలని సూచించారు. ఎన్నికల విధుల నిర్వహణకు సంబంధించి మాస్టర్ ట్రైయినర్లు జిల్లా కు చేరుకుంటారని, సిబ్బందికి అవసరమైన శిక్షణ కార్యక్రమాలను ఏర్పాటు చేయాలని అన్నారు. ఎలక్టోరోల్ కు సంబంధించిన అన్ని ఫిర్యాదుల పరిష్కా రం చేయాలన్నారు. పోలింగ్ కేంద్రాలు, డిస్ట్రిబ్యూషన్, రిసిప్షన్, స్ట్రాంగ్ రూమ్, కౌంటింగ్ కేంద్రాల ఏర్పాటు చేయాలన్నారు. జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ.. జిల్లాలో ఖమ్మం కార్పొరేషన్ మినహా 5 మునిసి పాలిటీలు ఏదులాపురం, వైరా, మధిర, కల్లూరు, సత్తుపల్లి లలో ఎన్నికలు నిర్వహించనున్నట్లు తెలిపారు. పోలింగ్ కేంద్రాల వారీగా ఓటర్ జాబితా ప్రచురణ పూర్తి చేశామని అన్నారు. పోలింగ్ కేంద్రాల వద్ద అందుబాటులో ఉన్న వసతుల వివరాలు టి పోల్ లో నమోదు చేసినట్లు కలెక్టర్ తెలిపారు. మున్సిపల్ ఎన్నికలకు సంబంధించి 5 మునిసిపాలిటీల పరిధిలో 241 పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు చేసినట్లు, 55 మంది ఆర్ఓ లు, 55 మంది ఏఆర్ఓ లు, 291 మంది పీవో లు, 948 ఓపిఓ లను సిద్ధం చేశామన్నారు. 26 మంది జోనల్ అధికారులు, 10 ఎఫ్ఎస్టి, 10 ఎస్ఎస్టి టీములు ఏర్పాటుచేశామన్నారు. 580 బ్యాలెట్ బాక్స్ లు సిద్ధం చేసినట్లు, 25 సెన్సిటివ్, 32 క్రిటికల్ పోలింగ్ కేంద్రాల గుర్తింపు చేసి, అన్ని చర్యలు చేపట్టనున్నట్లు తెలిపారు. ప్రతి పోలి కేంద్రం వద్ద వెబ్ కాస్టింగ్, బయట సీసీ కెమెరా ఏర్పాటు చేసే దిశగా చర్యలు తీసుకుంటున్నట్లు కలెక్టర్ తెలిపారు.5 పట్టణాలకు సంబంధించి నామినేషన్ల స్వీకరణ కేంద్రాలను గుర్తించామని అన్నారు. బ్యాలెట్ పత్రాల ముద్రణ కొరకు ప్రింటింగ్ ప్రెస్ గుర్తింపు కూడా పూర్తి చేసినట్లు తెలిపారు. వీడియో కాన్ఫరెన్స్ అనంతరం అధికారులకు మునిసిపల్ ఎన్నికల సంసిద్ధతపై దిశానిర్దేశం చేశారు. ఈ సమావేశంలో జిల్లా రెవెన్యూ అధికారిణి ఏ. పద్మశ్రీ, జిల్లా ఉపాధికల్పన అధికారి కె. శ్రీరామ్, జిల్లా క్రీడలు, యువజన అభివృద్ధి అధికారి సునీల్ రెడ్డి, మున్సిపల్ కమిషనర్లు శ్రీనివాస రెడ్డి, సంపత్ కుమార్, నర్సింహ, రామచందర్ రావు, గురులింగం, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## గ్రామీణ వైద్యుడు కొలిశెట్టి నరేష్ ను పరామర్శ..

### వైరా ఎమ్మెల్యే మాలోతు రాందాస్ నాయక్.

ఏన్కూరు, జనవరి 21, ప్రభాతవార్త :

ఇటీవల ప్రమాదానికి గురైన ఏన్కూరు గ్రామానికి చెందిన గ్రామీణ వైద్యుడు కొలిశెట్టి నరేష్ ఇంటికి వెళ్లి వైరా నియోజకవర్గ శాసనసభ్యులు మాలోతు రాం దాస్ నాయక్ పరామర్శించారు. ఆరోగ్య పరిస్థితిని ఇప్పుడు ఎలా ఉందని అ డిగి తెలుసుకున్నారు. కొన్ని రోజులు పాటు విశ్రాంతి తీసుకోవాలని ఎమ్మెల్యే ఆయనకు సూచించారు. అనంతరం కొలిశెట్టి నరేష్ కుటుంబ సభ్యులను ఆ యన పరామ ర్శించారు. ఏలాంటి సమస్య ఉన్న నా దృష్టికి తీసుకురావాలని ఆయన కోరారు.



## బోటి తండా సర్పంచ్ మృతి.

### నివాళులర్పించిన మాజీ ఎమ్మెల్యే

కారేపల్లి జనవరి 21 ప్రభాతవార్త

నూతనంగా ఏకగ్రీవంగా ఎన్నికైన బోటి తండా సర్పంచ్ భూక్యా



తులసిరామ్ అనారోగ్యం తో బుదవారం మృతి చెందారు. విషయం తెలుసుకున్న వైరా మాజీ శాసన సభ్యులు లావుడియా రాములు నాయక్ పార్థివ దేహానికి పూలమాల వేసి ఘనంగా నివాళర్పించినారు. నివాళులర్పించిన వారిలో మాజీ ఎమ్మెల్యే వెంట మాజీ ఎంపీపీ మాలోత్ శకుంతల, వైస్ ఎంపీపీ రావూరి శ్రీనివాసరావు, మాజీ మండల ప్రధాన కార్యదర్శి అజ్మీర వీరన్న, చిమలపాడు మాజీ సర్పంచ్ మాలోత్ కిషోర్, బోటితండా మాజీ సర్పంచ్ మోనిక, పాటి మీద గుంపు మాజీ సర్పంచ్ శంకర్, మాజీ ఎంపిటిసి ధనరాజ్, నాయకులు రవీందర్, చందర్, మత్రు, రాజా స్థానిక నాయకులు తదితరులు నివాళులు అర్పించిన వారిలో ఉన్నారు.

## బాధిత కుటుంబాలను పరామర్శించిన వైరా ఎమ్మెల్యే

కారేపల్లి జనవరి 21 ప్రభాతవార్త

మండల పరిధిలోని బోటి తండా గ్రామం పంచాయతీ సర్పంచ్ భూక్యా తులసిరాం అనారోగ్యంతో మృతి చెందగా వైరా ఎమ్మెల్యే మాలోత్ రాందాస్ నాయక్ బుధవారం తులసిరారాం భౌతికయాన్ని పూల మాల వేసి నివాళులర్పించి కుటుంబ సభ్యులను ఓదార్చారు. అదేవిధంగా గాదె పాడు గ్రామానికి చెందిన సీనియర్ నాయకులు దాచేపల్లి కృష్ణారెడ్డి గుండెపోటుతో మృతి చెందగా భౌతిక కాయాన్ని సందర్శించి శ్రద్ధాంజలి ఘటించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర మహిళా కాంగ్రెస్ నాయకురాలు పగడాల మంజుల, భానోత్ రామ్మూర్తి ధరావత్ భీముడు, పెదబోయిన ఉమశంకర్, మాజీ ఎంపీపీ మాలోత్ శకుంతల కిషోర్, సర్పంచులు హీరాలల్ వీర ప్రతాప్ టోనీ, హేమలత రంజిత్, లలివిజయకుమారి, రాంచందర్ భావసింగ్, గాంధీ, లాలు, సూర్యకుమార్ సట్టు వీరభద్రం, శ్రీనివాస్, చంద్రం కాంగ్రెస్ నేతలు, తదితరులు పాల్గొన్నారు.



## స్వర్గీయ ఎన్టీఆర్ పై అనుచిత వ్యాఖ్యలు చేసిన వ్యక్తిపై ఫిర్యాదు

వైరా టౌన్ జనవరి 21 (ప్రభాతవార్త)



దివంగత మహానేత, తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకులు, బడుగు బలహీన వర్గాల అభ్యున్నతికి నిరంతరం పాటుపడిన మహానాయకుడు స్వర్గీయ నందమూరి తారక రామారావు ని తీవ్రమైన దుర్భాషలతోఅవమానించిన రంగా ప్రవీణ్ కుమార్ శెట్టి అనే వ్యక్తిపై క్రిమినల్ కేసు నమోదు చేయాలని కోరుతూ బుధవారం, వైరా తెలుగుదేశం పార్టీ కార్యాలయం నుంచి పలువురు ఫిర్యాదు చేశారు. ఈ మేరకు వైరా ఎస్సై పుష్పాళ రామారావుకు వైరా పట్టణ తెలుగుదేశం అధ్యక్షుడు బొల్లేపల్లి శ్రీనివాసరావుఫిర్యాదు చేశారు. ఈ కార్యక్రమంలో సీనియర్ తెలుగుదేశం నాయకులు మందడపు మధుసూదన్ రావు, మోత్కూరువెంకటేశ్వరరావు, సూర్యదేవర వెంకటకృష్ణ, రవి కిషోర్, మద్దిన్ని రామారావు, గుడ్ల నాగేశ్వరరావు, రణధీర్, చింతల శ్రీనివాసరావు, సంక్రాంతి శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

## మాజీ ఎమ్మెల్యే బొగ్గారపు సీతారామయ్య కుమారుడు ప్రభాకర్ రావు మృతి

### నివాళులర్పించిన కాంగ్రెస్ నాయకులు, గ్రామస్తులు

కామేపల్లి, జనవరి 21 ప్రభాతవార్త:



కామేపల్లి మండలం పండితాపురం గ్రా మానికి చెందిన సుజాతనగర్ నియోజక వర్గ ప్రథమ శాసనసభ్యులు బొగ్గరపు సీ తారామయ్య పెద్ద కుమారుడు బొగ్గారపు ప్రభాకర్ రావు (69) బుధవారం తెల్లవా రుజామున మృతి చెందారు. అందుకు సంబంధించిన వివరములు వారి కుటుం బ సభ్యులు, కాంగ్రెస్ పార్టీ శ్రేణులు, గ్రామ స్తుల కథనం మేరకు ఇలా ఉన్నాయి. ప్రభాకర్ రావు గుండెపోటుతో ఆకస్మికం గా మృతి చెందారు. మృతునికి భార్య, కుమారుడు, కుమార్తె కలరు. కుటుంబ య జమాని మృతితో వారు బోరున విలపిం చారు. ప్రభాకర్ రావు మృతదేహంపై జిల్లా కాంగ్రెస్ నాయకులు మేకల మల్లిబాబు యాదవ్, మండల కాంగ్రెస్ అధ్యక్షులు గింజల నరసింహారెడ్డి, జిల్లా నాయకులుతోటకూరి శివయ్య, షేక్ ఫత్తే మహమ్మద్, మద్దినేని రమేష్ బాబు, ధనియాకుల హనుమంతరావు, మండల కాంగ్రెస్ నా యకులు రామ్ రెడ్డి జగన్నాథ్ రెడ్డి, మం డల బీసీ సెల్ అధ్యక్షులు చల్ల మల్లయ్య, మండల సీనియర్ నాయకులు జక్కంపూ డి వెంకటేశ్వర్లు, అంబడిపూడి వెంకటేశ్వ ర్లు, బానోత్ నరసింహ నాయక్, ఉప సర్పం చ్ మేకల మల్లికార్జున్ రావు పూలమాల లు వేసి నివాళులర్పించారు. ప్రభాకర్ రా వు మృతి తీరనిలోటు అని అన్నారు. వారి సేవలు మరువలేనివని పేర్కొన్నారు. కు టుంబ సభ్యులను పరామర్శించి మనోధై ర్యం కల్పించారు. ఈ కార్యక్రమంలో మండ ల కాంగ్రెస్ నాయకులు దొడ్ల వేణు, దుం డిగల శబరినాథ్, అంబడిపూడి సత్యం, సామినేని మోహన్ రావు, నాగండ్ల జగ్గయ్య, కొమ్మిని శ్రీను, గ్రామస్తులు, రైతులు, వివిధ రాజకీయ పార్టీల నాయ కులు పాల్గొని నివాళులర్పించడం జరి గింది. అనంతరం వారి కుటుంబ సభ్యు లు, బంధువులు ప్రభాకర్ రావు మృతదే హానికి అంత్యక్రియలు నిర్వహించారు.

## క్రైస్తవ సమస్యల పరిష్కారమే ఎఐసిసి లక్ష్యం

కొనిజర్ల, జనవరి 21 ప్రభాత వార్త :



క్రైస్తవుల సంక్షేమము, సమస్యల పరిష్కారమే లక్ష్యంగా అసోసియేషన్ ఆఫ్ ఇండిపెండెంట్ క్రిస్టియన్ కమిటీ (ఎఐసిసి) నిరంతరం పనిచేస్తోందని ఆ సంఘం రాష్ట్ర అధ్యక్షులు రెవరెండ్ ఏనోశ్ కుమార్ అన్నారు. మండల పరిధిలో పల్లిపాడు గ్రామంలో క్రైస్తవ నాయకుల సమావేశంలో రాష్ట్ర అధ్యక్షులు ఏనోష్ కుమార్ పాల్గొని మాట్లాడుతూ క్రైస్తవ సమాజం పట్ల తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఎన్నో సంక్షేమ పథకాలు అమలు చేస్తుందని ప్రత్యేకమైన కృతజ్ఞతలు తెలియజేశారు. అదేవిధంగా క్రైస్తవ సమాజం ఎదుర్కొంటున్న అనేక సమస్యలపై ప్రభుత్వం దృష్టి కేంద్రీకరించి తక్షణమే పరిష్కార చర్యలు చేపట్టాలని ఆయన ప్రభుత్వాన్ని కోరారు. దేశాభివృద్ధిలో క్రైస్తవ సమాజం కీలక పాత్ర పోషిస్తోందని గుర్తు చేశారు. ఈ సమావేశ అనంతరం కొనిజర్ల మండల కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. మండల అధ్యక్షులుగా పి బెంజిమెన్, ఉపాధ్యక్షులు డిఎం దాసు, ప్రధాన కార్యదర్శి ఇర్మియా జాన్, జాయింట్ సెక్రెటరీ కే సమూయేల్, కోశాధికారి ఏ సాల్మన్ రాజు, సలహాదారులు కే తిమోతి, పి జాన్ పాల్, గౌరవ అధ్యక్షులు కే ప్రసాద్, మీడియా సెల్ అధ్యక్షులు పి యేషయా లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో జి జాన్, ఎం మెషక్, వినోద్, దాసు, పలువురు సేవకులు పాల్గొన్నారు.




## విద్యుత్ షాక్తో యువకుడు మృతి

గుండాల, జనవరి 21



విద్యుత్ షాక్ తో యువకుడు మృతి చెందిన సంఘటన బుధవారం గుండాల మండలంలో జరిగింది. గుండాల మండలం, నాగారం గ్రామానికి చెందిన ఈసం అనిల్(27) విద్యుత్ శాఖ అనుమతిలేకుండా యాపలగడ్డ డబుల్ బెడ్ రూం దగ్గర, ట్రాన్సు ఫార్మర్ ఫీజ్ వేసేందుకు ప్రయత్నిస్తూండగా ప్రమాదశాత్తు విద్యుత్ వైర్ తగిలి కిందపడిపోయాడు. స్థానికులు గమనించి 108 ద్వారా గుండాల పీహెచ్సీకి తరలించగా అప్పటికే మృతి చెందినట్టు వైద్యులు తెలిపారు. కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు ఎస్ఐ సైదా రవూఫ్ కేసు నమోదు చేసి, పోస్టుమార్టం నిమత్తం ఇల్లెందుకు తరలించి, అనంతరం మృతదేహాన్ని కుటుంబ సభ్యులకు అప్పగించారు.

## గుండెపోటుతో వ్యక్తి మృతి

మధిర జనవరి 21 ప్రభాతవార్త



మధిర మున్సిపాలిటీ పరిధిలోని జిలుగుమాడు గ్రామానికి చెందిన పాల వ్యాపారి దేవినేని మురళి (40) గుండెపోటుతో బుధవారంమృతి చెందాడు. మృతుడికి ఇద్దరు పిల్లలు ఉన్నారు. అందరితో కలుపుగోలుగా ఉండే మురళి హఠాత్తుగా గుండెపోటుకు చెందడంతో జిలుగు మాడు గ్రామంలో విషాద ఛాయలు నెలకొన్నాయి.

## నోరు లేని జీవాలపై రైతులు ప్రత్యేక దృష్టి సారించాలి

### - మండల పశు వైద్యాధికారి డాక్టర్ ఎండి. అనాస్

తల్లాడ, జనవరి 21, ప్రభాతవార్త



నోరు లేని జీవాలపై రైతులు ప్రత్యేక దృష్టి సారించాలని మండల పశు వైద్యాధికారి డాక్టర్ ఎండి. అనాస్ విజ్ఞప్తి చేశారు. మండల పరిధిలోని కొడవటిమెట్ట గ్రామంలో ఉచిత పశు వైద్య శిబిరాన్ని సర్పంచ్ మోదుగు తిరుమలరావు ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రస్తుతం ఎదకు రాని గర్భకోశ వ్యాధులు ఉన్న పశువులకు చికిత్స చేయడం జరుగుతుందని, సూడు కట్టని, ఎదకు రాని పశువులకు కూడా చికిత్స చేసి ఉచితంగా మందులు పంపిణీ చేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో గోపాలమిత్రలు వి. సత్యనారాయణ, ఆర్. లక్ష్మణరావు, బాబురావు, జి. రమేష్, సిబ్బంది నాగరాజు, డి. చొక్కారావు, ఎం. ఏడు కొండలు, సూపర్వైజర్ శివకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా పరిషత్ పాఠశాల ప్రతిష్ఠ పెంచేలా ఉపాధ్యాయులు విద్యాబోధన చేయాలి

తల్లాడ, జనవరి 21, ప్రభాతవార్త



పినపాక జిల్లా పరిషత్ పాఠశాల ప్రతిష్ఠ పెంచేలా ఉపాధ్యాయులు విద్యాబోధన చేయాలని సర్పంచ్ గుర్రం శ్రీనివాసరావు పిలుపునిచ్చారు. పినపాక విద్యార్థి గుడిపూడి విక్రమ్ సాంఘీక శాస్త్ర ప్రతిభా పాటవ పరీక్షల్లో మండల స్థాయిలోనే ప్రథమ స్థానంలో గెలిచి జిల్లా స్థాయికి ఎంపికవడం పట్ల అభినందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు ప్రాథమిక దశలోనే కష్టపడి చదివి, గ్రామానికి, విద్యనేర్పిన పాఠశాల ప్రతిష్ఠ పెంచేలా కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో హెచ్ఎం నర్సింహారావు, ఉపాధ్యాయులు శీలం శ్రీనివాసరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# వార్త రిపోర్టర్ కుటుంబ సభ్యులను పరామర్శించిన పొదెం వీరయ్య





**దుమ్ముగూడెం ప్రభాతవార్త :**
దుమ్ముగూడెం మండల వార్త విలేఖరి కర్రి సురేష్ కుమార్ మాతృమూర్తి కర్రి రాజ్యలక్ష్మి ్మ (84) ఇటీవల అనారోగ్యంతో మృతి చెందారు ఈ సందర్భంగా సురేష్ కుమార్ ను వారి అన్నదమ్ములైన కర్రి శివకుమార్ కర్రి జయశంకర్ కుటుంబ సభ్యులను రాష్ట్ర అటవీ అభివృద్ధి కార్పొరేషన్ చైర్మన్ మాజీ ఎమ్మెల్యే పొదెం వీరయ్య బుధవారం లక్ష్మీ ్మనగరం గ్రామంలో పరామర్శించారు అమ్మగారి మృతికి సానుభూతిని సంతాపాన్ని తెలిపారు ఆ కుటుంబానికి ధైర్యం చెప్పారు అలాగే దుమ్ముగూడెం లోని ఇటీవల మృతి చెందిన పలు కుటుంబాలను ఆయన పరామర్శించారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు వీరమాచినేని వినిల్ నటరాజస్వామి కనుబుద్ధి దేవా పిలక వెంకట రమణారెడ్డి గడ్డం బాలాజీ వేమన రెడ్డి పలువురు కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.




# యువత మత్తు పదార్థాలకు బానిస కావద్దు

## - మైనర్లు వాహనం నడిపి పట్టుబడితే కఠిన చర్యలు

## - భద్రాచలం సిఐ నాగరాజు

భద్రాచలం టౌన్, ప్రభాతవార్త :



యువత మత్తు పదార్థాలకు బానిస కావద్దని, మత్తుకు బానిసై జ్ఞానాన్ని వృధా చేసుకోకుండా ప్రయోజకులై తమ కుటుంబం, సమాజ శ్రేయస్సుకు పాటుపడాలని భద్రాచలం సీఐ నాగరాజు అన్నారు. జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఆదేశాల మేరకు బుధవారం సాయంత్రం పట్టణంలోని జగదీష్ కాలనీలో ఎరివ్ అలైవ్ 2026 క్యాంపెయిన్ లో భాగంగా గంజాయి, మాదకద్రవ్యాల నిర్మూలన, రోడ్డు భద్రత నియమాలపై అవగాహన కల్పించారు. ముందుగా కళాకారులు ప్రదర్శించిన వివిధ కళాఖండాలు చూపరులను మంత్రముగ్ధులను చేశాయి. చివరగా సిఐ మాట్లాడుతూ... యువత ముత్తు పదార్థాలకు బానిసలు కావద్దని, తల్లిదండ్రులు తమ పిల్లలపై బాధ్యతతో ఉండాలని, తల్లిదండ్రుల మాట వినకుండా మత్తుకు బానిస అయిన వారి వివరాలు చెబితే స్వయంగా పోలీస్ శాఖ తరపున రీహబిలిటేషన్ సెంటర్ పంపుతామని తెలిపారు. గంజాయి విక్రయిస్తున్నట్లు, లేదా సేవిస్తున్నట్లు తెలిస్తే వెంటనే పోలీస్ శాఖకు సమాచారం అందించాలని కోరారు. ప్రతి ఒక్కరూ రోడ్డు భద్రత నియమాలు తప్పకుండా పాటించాలని, మైనర్లు వాహనం నడిపి పట్టుబడితే కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని అన్నారు. మద్యం సేవించి వాహనాలు నడపడం నేరమని, మద్యం సేవించి వాహనం నడిపితే ప్రమాదవశాత్తు రోడ్డు ప్రమాదానికి గురై మీ కుటుంబం రోడ్డున పడడమే కాకుండా, ఎదురుంగ వచ్చే వాహన దారుడికి కూడా గాయాలై ఇరు కుటుంబాలు రోడ్డున పడే ప్రమాదం ఉందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పట్టణ ఎస్సై శ్యాం ప్రసాద్, ట్రాఫిక్ ఎస్ఐ తిరుపతి, 19వ వార్డు మెంబర్ తుర్రం మహేష్, కాంగ్రెస్ పార్టీ నాయకుడు అడబాల వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

# నికార్సైన వార్తలకు కేరాఫ్ వార్త



**బూర్గంపహాడ్, ప్రభాతవార్త:** నికార్సైన వార్తలకు కేరాఫ్ వార్తా జాతీయ దినపత్రిక నిలుస్తుందని తెలంగాణ ఆర్ఎంపీల సంఘం మండల అధ్యక్ష కార్యదర్శులు డాక్టర్ విష్ణు డాక్టర్ ప్రసాద్ లు కొనియాడారు. మండల కేంద్రంలో బుధవారం వార్త జాతీయ దినపత్రిక క్యాలెండర్లను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వాస్తవాలకు ప్రతిరూపంగా వార్త దినపత్రిక లోని వార్తలు ఉంటాయని అన్నారు. ప్రజల సమస్యల పట్ల ప్రభుత్వానికి అధికారుల దృష్టికి ఎప్పటికప్పుడు తీసుకెళ్తూ భవిష్యత్తులో మరింత ఎత్తుకు ఎదగాలని ఆకాంకరించారు.

# గిరిజన సాంప్రదాయాలకు ప్రతీక సమ్మక్క సారలమ్మల జాతర

## - అటవీ అభివృద్ధి కార్పొరేషన్ చైర్మన్ పొదెం వీరయ్య



**దుమ్ముగూడెం ప్రభాతవార్త:** గిరిజన సాంస్కృతి సాంప్రదాయాలకు ప్రత్యేకగా శ్రీ సమ్మక్క సారలమ్మల జాతర అందిస్తుందని అటవీ అభివృద్ధి కార్పొరేషన్ చైర్మన్ మాజీ ఎమ్మెల్యే పోదాం వీరయ్య అన్నారు దుమ్ముగూడెం మండలం కాటాయగూడెం గ్రామం వద్ద సమ్మక్క సారలమ్మల జాతర ప్రారంభం సందర్భంగా ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు గ్రామానికి వచ్చిన వీరయ్యను గిరిజన సాంప్రదాయ నృత్యాలు డప్పు వాయిద్యాలు కొమ్మును చాలా నడుమ సాదరంగా గ్రామస్తులు ఆహ్వానించారు అనంతరం శ్రీ సమ్మక్క సారలమల కు ఆయన పూజలు నిర్వహించారు మూడు రోజులపాటు జరిగే ఈ జాతరకు అధిక సంఖ్యలో భక్తులు తరలి రావాలని ఆయన విజ్ఞప్తి చేశారు సామాజిక ఐక్యతకు జాతరలు ఎంతో ఉపయోగపడతాయని గిరిజనుల ఇలవేల్పు దేవతలైన శ్రీ సమ్మక్క సారలమ్మల జాతర సంరక్షణకు ప్రభుత్వం కట్టుబడి ఉందని ఆయన తెలిపారు ఈ సందర్భంగా దేవర బాలల ఆశీర్వచనాన్ని పొందారు ఈ కార్యక్రమంలో ములకపాడు గ్రామపంచాయతీ సర్పంచ్ పర్షిక తులసమ్మ దేవరబాల కోడి మోక్షిత కాంగ్రెస్ పార్టీ నాయకులు వీరమాచినేని వినిల్ లంక శ్రీనివాసరావు నటరాజస్వామి కనుబుద్ధి దేవా గడ్డం బాలాజీ వేమన రెడ్డి ఆదివాసీ నాయకులు గ్రామస్తులు భక్తులు తదితరులు పాల్గొన్నారు.

# కిడ్నీ వ్యాధిగ్రస్తురాలుకు బ్యూటిఫుల్ లైఫ్ చేయూత

దుమ్ముగూడెం . ప్రభాతవార్త :



దుమ్ముగూడెం మండలంలోని గౌరవరం గ్రామపంచాయతీలోనున్న లింగాపురం గ్రామానికి చెందిన సున్నం సీతమ్మ అనే వృద్ధురాలు కిడ్నీ సంబంధిత వ్యాధితో బాధపడుతుండగా విషయం తెలుసుకున్న బ్యూటిఫుల్ లైఫ్ అసోసియేషన్ ఆ కుటుంబానికి చిరు ఆర్థిక సహాయాన్ని అందించారు గౌరవరం సర్పంచ్ బ్యూటిఫుల్ లైఫ్ అసోసియేషన్ వ్యవస్థాపకుడుశ్యామల రవి వర్మ పలువురు సభ్యులు ఆ కుటుంబానికి బుధవారం 2000 రూపాయల ఆర్థిక సహాయాన్ని అందించారు మానవత్వం ఉన్న దాతలు ఆ కుటుంబాన్ని ఆదుకోవాలని వారు విజ్ఞప్తి చేశారు ఈ కార్యక్రమంలో అసోసియేషన్ ఉపాధ్యక్షుడు కనితి రాజు ఉపసర్పంచ్ సున్నం రమేష్ సున్నం ఆదినారాయణ సున్నం వీరయ్య కట్టోజు రామకృష్ణ శ్యామల వీరస్వామి పలువురు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు

# వైద్య చికిత్సల కోసం సహాయం చేయండి

దుమ్ముగూడెం. ప్రభాతవార్త :

దుమ్ముగూడెం మండల పరిధిలోని డబ్ల్యూ ఎల్ రేగుబల్లి గ్రామపంచాయతీ లోనున్న అంబేద్కర్ నగర్ వీధిలో నివసిస్తున్న పడిదల నరసింహారావు అనే వ్యక్తి మెదడుకు వెళ్లే రక్తనాళాలు గడ్డ కట్టడంతో పక్షవాతానికి గురయ్యాడు దీంతో కుటుంబ సభ్యులు భద్రాచలంలోని ఒక ప్రైవేటు ఆసుపత్రిలో చికిత్సలు నిర్వహిస్తున్నారు. దీనికి సంబంధించిన ఆపరేషన్ చేయుటకు సుమారు రెండు లక్షల రూపాయలు ఖర్చు అవుతుందని వైద్యులు సూచించడంతో ఆ కుటుంబం దిక్కుతోచని పరిస్థితిలో ఉంది రెక్కాడితే గాని డొక్కాడని ఆ కుటుంబం ఆపన్న హస్తం కోసం ఎదురుచూస్తుంది సహృదయంతో చేయూతనందించే దాతలు 9381670426 నెంబర్ కు పడిదల అనిత పేరు పై ఫోన్ పే చేయగలరని కుటుంబ సభ్యులు దాతలను ప్రార్థించుచున్నారు

# వేద పండితుడు రచించిన పుస్తకాలు ఆవిష్కరణ

భద్రాచలం కల్చరల్, ప్రభాతవార్త :



భద్రాచలం శ్రీ సీతారామచంద్ర స్వామి వారి దేవస్థానం రామాయణ పారాయణదారులు ఎస్ జి టి అంతర్వేది కృష్ణమాచార్యులు రచించిన సంస్కృత పంచ కావ్య కథలు, కాళిదాస కావ్య కథలు వంటి పుస్తకాలను బుధవారం జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ తన చాంబర్లో ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో దేవస్థాన కార్యనిర్వహణాధికారి దామోదరరావు, ఏఈఓ భవాని రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# రైతుల ప్రయోజనాలకు కాంగ్రెస్ పార్టీ కట్టుబడి ఉంది

## - ఎంఎల్ ఏ డా,తెల్లం వెంకట్రావు



**చర్ల, జనవరి21,( ప్రభాతవార్త ):** సిఎం రేవంత్ రెడ్డి రైతుల్లో భరోసా నింపేలా ఎన్నో సంక్షేమ పథకాలను ప్రవేశ పెడుతోందని కాంగ్రెస్ ప్రభుత్వం రైతుల ప్రయోజనాల కోసం కట్టుబడి ఉందని ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకటరావు అన్నారు. స్థానిక రైతు వేదికలో బుధవారం వ్యవసాయ యాంత్రీకరణ పథకం కింద రాయితీ పై వచ్చిన రోటవేటర్లు ,పవర్ టిల్లర్లను ఆయన రైతులకు అందించారు. ఈ సందర్భంగా ఏ డీఏ సుధాకర్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో ఎమ్మెల్యే ప్రసంగించారు. గత పదేళ్లలో ప్రభుత్వం రైతులకు రాయితీ ఇచ్చింది లేదన్నారు. అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం రైతుల సంక్షేమమే ధ్యేయంగా ముందుకు సాగుతోందన్నారు. నాటి ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్ రెడ్డి నేతృత్వం నుంచి రైతులు కోసం ఎన్నో పథకాలను ప్రవేశ పెట్టిందన్నారు. నేడు రాష్ట్ర ప్రభుత్వం ఎన్ని ఇబ్బందులు ఉన్నా రైతులకు రూ. 2లక్షల రుణమాఫీ చేసిందన్నారు. రైతు భరోసా రైతు బీమా ఇస్తోందన్నారు. కార్పోరేట్ సంస్థలు చెప్పే మాటలు వినకుండా వ్యవసాయ అధికారుల సూచనలు పాటించాలన్నారు. నియోజకవర్గంలో గోదావరి ఉన్నా తాలిపేరు మినహా సాగునీటిని సౌకర్యాలు అంత గా లేకుండటం పై ప్రభుత్వం దృష్టి కి తీసుకెల్లా నన్నారు. దుమ్ముగూడెం మండలంలో ప్రగల్లపల్లి చర్ల మండలంలో ఓటి కుంటకు నీళ్ళు పారేలా ఎత్తిపోతలు తీసుకొస్తామన్నారు.

## విద్యార్థులే రోడ్డు భద్రతకు భవిష్యత్ దూతలు

**భద్రాచలం క్రైమ్ ప్రభాతవార్త :** రోడ్డు భద్రతా మాసోత్సవాల సందర్భంగా టీజీఎంఆర్ఎస్ అండ్ జెసి భద్రాచలం బాయ్స్ 1లో రోడ్డు భద్రతపై విస్తృత అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా భద్రాచలం మోటార్ వెహికల్స్ ఇన్‌స్పెక్టర్ సంగం వెంకట పుల్లయ్య మాట్లాడుతూ, రోడ్డు ప్రమాదాలకు ప్రధాన కారణాలు అతివేగం, హెల్మెట్ లేకుండా వాహనాలు నడపడం, సీట్‌బెల్ట్ వినియోగించకపోవడం, మద్యం సేవించి డ్రైవింగ్ చేయడమేనని స్పష్టం చేశారు. పిల్లలు రోడ్లపై నడిచేటప్పుడు,సైకిళ్ళు తొక్కేటప్పుడు తగిన జాగ్రత్తలు పాటించాలని, ఆట స్థలంగా మార్చి రోడ్లపై ఇష్టమొచ్చినట్టు ఆడుకోవడం చేయరాదని, చిన్నపాటి కూడా విలువైన ప్రాణాలను కోల్పోయే పరిస్థితికి దారి తీస్తుందని హెచ్చరించారు. విద్యార్థులు ట్రాఫిక్ నిబంధనలను కచ్చితంగా పాటించడమే కాకుండా, తమ కుటుంబ సభ్యులు, స్నేహితుల్లో కూడా రోడ్డు భద్రతపై



అవగాహన కల్పించాలని సూచించారు."ఈరోజు మీరు నేర్చుకున్న భద్రతా నియమాలే రేపటి ప్రమాదాల నివారణకు ఆయుధాలు" అని అన్నారు. కార్యక్రమంలో భద్రాచలం ఏఎంవీఐలు ఫారూక్, రాజశేఖర్ రెడ్డి,కళాశాల ప్రిన్సిపాల్ జి.రాజసమ్మయ్య, అధ్యాపకులు సిద్దెల రవి, రాంబాబు, సిబ్బంది, డివైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి కాళంగి హరికృష్ణ పాల్గొన్నారు.

## పిడిఎస్ బియ్యం దారి మళ్లించిన వ్యక్తికి జైలు శిక్ష, జరిమానా

**భద్రాచలం క్రైమ్ ప్రభాతవార్త :** ప్రజా ప్రయోజనాలను అక్రమదారికి మళ్లించిన వ్యక్తికి భద్రాచలం జ్యుడీషియల్ కోర్టు శిక్ష విధించింది. కేసు వివరాల్లోకి వెళితే... 23 జూన్ 2021 న భద్రాచలం టౌన్ పోలీసు వారికి నమ్మదగిన సమాచారం మేరకు ఆచంట వెంకట సీతామాధవరావు (మెడికల్ కాలనీ,భద్రాచలం )అను అతను పిడిఎస్ రైసును అక్రమంగా చుట్టుపక్కల ప్రాంతాలకు తరలిస్తూ ఎక్కువ లాభాలు ఆర్జిస్తున్నారని ముద్దాయిపై కేసు నమోదు చేసి కోర్టు నందు చార్జి షీట్ దాఖలు చేశారు. కోర్టు వారు ఆ కేసు నెంబర్ 808/2021 గా కేసు నెంబర్ ఇచ్చి కేసు వాదోపవాదములు విని బుధవారం తుది తీర్పును భద్రాచలం ప్రధమ శ్రేణి న్యాయమూర్తి వి.శివ నాయక్ వెలువరించారు. దీనిలో ముద్దాయి సదరు ఆచంట సీతామాధవరావు అను వ్యక్తికి వెయ్యి రూపాయలు జరిమానా, ఒక సంవత్సరం పాటు జైలు శిక్ష తీర్పునిచ్చారు. ఈ తీర్పులో ప్రజా ప్రయోజనాల కొరకు జడ్జి ఒక సారాంశాన్ని ఇచ్చారు. పిడిఎస్ బియ్యాన్ని ప్రభుత్వం తక్కువ ప్రాధాన్యత కలిగిన వారికి పంపిణీ చేస్తుంది కాబట్టి ముద్దాయి సొసైటీకి వ్యతిరేకంగా నేరం చేశారని, కాబట్టి ఈ కోర్టు పైదానిని పరిగణలోకి తీసుకొని ముద్దాయిపై దయగల అభిప్రాయాన్ని చూపించకూడదని భావించి ప్రజాప్రయోజనం కొరకు వ్యక్తిగత హార్డ్ షిప్ ను తోకం వేయాలని, మార్కెటింగ్ కొరకు బోర్డింగ్ ను నిర్వహించాలని పిడిఎస్ బియ్యం ప్రతిపాదికన కఠినమైన చర్య తీసుకోబడిందని సూచించారు.

## పసికందు మరణానికి కారకులైన వైద్య సిబ్బందిని తొలగించాలి

### - ఏవి ఎస్పీ డిమాండ్

***భద్రాచలం టౌన్ ప్రభాతవార్త :*** ఇటీవల ఆంధ్ర వేలేరుపాడు మండలానికి చెందిన ఆదివాసి మహిళ నిండు గర్భిణీ ఆమె ప్రసవం కోసం భద్రాచలం ఏరియా హాస్పిటల్ కి వస్తే ప్రభుత్వ ఆసుపత్రిలో ఆమెకు ప్రసవం చేసేందుకు డ్యూటీ డాక్టర్ లేక అక్కడ పని చేస్తున్నటువంటి స్టాఫ్ నర్సులే అసలైన డాక్టర్లుగా పెత్తనం తీసుకొని వైద్యం లో అన్ని మాకే తెలుసు అని ఆ యొక్క నిండు గర్భిణి పై నిరక్ష ్యంగా వైద్యం చేసి పసికందు ప్రాణాలు పోవడానికి కారకులు అయ్యారని ఏవిఎస్పీ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధ్యక్షులు సోందె మల్లుదొర బుధవారం ఒక ప్రకటన ద్వారా మండిపడ్డారు. తక్షణమే వారిని విధులనుండి తొలగించాలని డిమాండ్ చేశారు.వైద్యో నారాయణ అని భద్రాచలం ప్రభుత్వాసుపత్రిని ఆశ్రయిస్తే పేరుకే ప్రభుత్వ ఆసుపత్రి కానీ ప్రైవేట్ ఆసుపత్రి పరంగానే కొనసాగుతుందని బడుగు బలహీన సామాన్య ప్రజలకు బీద ప్రజలకు పూర్తిగా వైద్యం అందడంలో శూన్యమని ఆగ్రహించారు. ఏమైనా టెస్టులు



చెయించాలంటే ప్రైవేట్ హాస్పిటల్ కు పోవాల్సిందే నని,అదేవిధంగా ఆ యొక్క ఆసుపత్రిలో పనిచేస్తున్నటువంటి స్టాఫ్ పేషెంట్ల పట్ల పేషంట్ల సాహకుల పట్ల చాలా నిరక్ష ్యంగా దురుసుగా వ్యవహరించే విధంగా కనబడుతుందని మండిపడ్డారు.ఇంతకీ ఆ యొక్క ప్రభుత్వ ఆసుపత్రిలో ఎవరు అసలైన డాక్టర్లు ఎవరు కోసరైన డాక్టర్లు అనేది అంతు పొంతూ లేని విధంగా ఉందని తెలిపారు. మరల పసి కందుల మరణాలు పునరావృతం కాకుండా ఐటిడిఏ పిఓ, జిల్లా కలెక్టర్ కఠిన చర్యలు తీసుకోవాలని కోరారు. కార్యక్రమంలో నాయకులు కారం గోపాల్, కూరం బొర్రయ్య పొడెం సురేష్, విజయ్, నాగేశ్వరావు తదితరులు పాల్గొన్నారు.

## కొత్తగూడెం ఏరియాలో డబ్ల్యూపిఎస్ అండ్ జిఏ వార్షికోత్సవం

**రుద్రంపూర్, జనవరి 21 ప్రభాతవార్త:**

సింగరేణి కొత్తగూడెం ఏరియాలోని ఆర్‌సిఓఏ క్లబ్ లో మంగళవారం రాత్రి డబ్ల్యూపిఎస్ అండ్ జిఏ వార్షికోత్సవం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కొత్తగూడెం ఏరియా జనరల్ మేనేజర్ ఎం. షాలేం రాజు ముఖ్య అతిథిగా విచ్చేసారు. ముందుగా జ్యోతి ప్రజ్వలన కార్యక్రమమును నిర్వహించి, అనంతరం ఈ ఆర్థిక సంవత్సరం 202526 లో నిర్వహించిన వివిద ఆటల పోటీల కు సంబంధించిన ఆన్యువల్ రిపోర్ట్ (వార్షిక) ను హానరరీ సెక్రెటరీ తెలియజేయడం జరిగింది. ఈ సందర్భంగా జిఎం మాట్లాడుతూ.. కార్మికులు తమ ఆరోగ్యాన్ని కాపాడుకోవడానికి, మానసిక ఉల్లసానికి క్రీడలు ఎంతో దోహదపడతాయని అన్నారు. కార్మికులలో టీమ్ స్పిరిట్ పెంపొందించడానికి క్రీడలు ఎంతో ఉపయోగపడతాయని తెలిపారు. ఈ టీమ్ స్పిరిట్ తో బొగ్గు ఉత్పత్తి మరియు రక్షణలో కూడా మెరుగుదల ఉందని అన్నారు. సింగరేణిలో అధిక సంఖ్యలో యువ రక్తం ఉందని, క్రీడలపై ఆసక్తి చూపించే విధంగా కార్మికులు క్రీడలు ఆడేలా వెటరన్ క్రీడాకారులు, కోఆర్డినేటర్ లు ప్రోత్సహించాలని సూచించారు. క్రీడాకారులందరూ క్రీడా స్ఫూర్తితో ఆటలు ఆడాలని, కొత్తగూడెం ఏరియాకి కంపెనీ లెవెల్ లో అధిక సంఖ్యలో బహుమతులు గెలచి, కోల్ ఇండియాలో కొత్తగూడెం ఏరియా ప్రతిభ కనబరిచినందుకు అభినందించారు. డెపార్ట్మెంటల్ క్రీడలు మరియు ఆటలు పరదర్శకంగా మరియు విజయవంతంగా నిర్వహించినందుకు సంబంధించిన అధికారులకు మరియు



డబల్యూపిఎస్ జిఏ టీమ్ సభ్యులను అభినందించారు. అనంతరం కోల్ ఇండియా లో బాడీ బిల్డింగ్ విభాగంలో పాల్గొని గోల్డ్ మెడల్స్ సాధించిన ఎం. రామకృష్ణ, అసిస్టెంట్ చైన్మెన్, జేవిఆర్ ఓసి.॥ ను శాలువాతో సత్కరించి చెక్కులను అంధించారు. అదేవిధంగా డెపార్ట్మెంటల్ క్రీడలలో పాల్గొన్ని గెలుపొందిన క్రీడాకారులకు బహుమతుల ప్రధాన కార్యక్రమం జరిగింది. అనంతరం సేవా సభ్యులకు మరియు అధికారులకు బహుమతులను బహుకరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో కొత్తగూడెం ఏరియా ఏఐటియూసి యూనియన్ అసిస్టెంట్ బ్రాంచ్ సెక్రెటరీ జక్కుల గట్టయ్య, ఐఎన్‌టియూసి యూనియన్ వైస్ ప్రెసిడెంట్ ఎండి. రజాక్, కొత్తగూడెం ఏరియా అధికారుల సంఘం ప్రెసిడెంట్ ఎం.వి నరసింహారావు, ఎస్ఓటు జిఎం జి.వి కోటి రెడ్డి, ఎజిఎం (పర్సనల్) జి.వి. మోహన్ రావు, అధికారులు ఉపేంద్ర బాబు, అజ్మీరా శ్రీనివాస్, జి. హరీష్, ఎం. మురళీ, యూ.అభిలాష్, స్పోర్ట్స్ కొ ఆర్డినేటర్ భూక్యా భీముడు, జనరల్ కెప్టెన్ బి. వెంకటేశ్వర్లు, స్పోర్ట్స్ మెంబర్స్ సిహెచ్. సాగర్, కె. శ్రీనివాస రెడ్డి, ఎన్.వెంకటేశ్వర్లు, ఏ. మహేశ్ ఇతర క్రీడాకారులు పాల్గొన్నారు.

## ఐద్వా జాతీయ మహాసభలను జయప్రదం చేయండి

### - పెనుబల్లి మండల కార్యదర్శి మిట్టపల్లి నాగమణి

**పెనుబల్లి, జనవరి 21, ప్రభాతవార్త:** ఈనెల 25 నుండి 28 వరకు హైదరాబాదులో జరుగుతున్న ఐద్వా 14వ జాతీయ మహాసభలను జయప్రదం చేయాలని అఖిల భారత ప్రజాతంత్ర మహిళా సంఘం ( ఐద్వా



) పెనుబల్లి మండల కార్యదర్శి మిట్టపల్లి నాగమణి కోరారు. బుధవారం మండల పాడు లంకపల్లి గ్రామంలో బహిరంగ సభకు సంబంధించిన వాల్ పోస్టర్లను ఆవిష్కరించారు.

## సీఎం కప్ క్రీడలు ప్రారంభం

**దుమ్ముగూడెం ప్రభాతవార్త:** దుమ్ముగూడెం మండల పరిధిలోని



గౌరవరం గిరిజన బాలికల ఆశ్రమ పాఠశాలలో సీఎం కప్ క్రీడలు బుధవారం ప్రారంభమయ్యాయి గౌరవరం క్లస్టర్ పరిధిలోని తొమ్మిది గ్రామపంచాయతీలకు చెందిన ఈ క్రీడలను గౌరవరం సర్పంచ్ శ్యామల రవివర్మ ప్రారంభించారు దుమ్ముగూడెం మండల తహసిల్దార్ మామిడి అశోక్ కుమార్ ఎంపీడీవో వివేక్ రామ్ లు మాట్లాడుతూ క్రీడలు మానసిక ఉల్లాసాన్నిస్తాయని స్నేహభావాన్ని పెంపొందించుతాయని అన్నారు దుమ్ముగూడెం మండలానికి సీఎం కప్ సాధించాలని ఈ సందర్భంగా గౌరవరం సర్పంచ్ రవి వర్మ క్రీడాకారులకు తెలిపారు ఈ కార్యక్రమంలో పాఠశాల హెచ్ఎం మడకం మోతీరు పలువురు ప్రజాప్రతినిధులు గ్రామస్తులు క్రీడాకారులు పాల్గొన్నారు.

## చిన్నారులకు వ్యాధి నిరోధక టీకాలు

**బూర్గంపహాడ్ ,ప్రభాతవార్త:**



బూర్గంపాడు మండల పరిధిలోని ఇరవెండి పంచాయతీ పల్లెదవాఖానలో చిన్న పిల్లలకు ప్రతినెల వేయాల్సిన వ్యాధి నిరోధక టీకాల కార్యక్రమాన్ని బుధవారం నిర్వహించారు. చిన్నారులకు టీకాలు వేసి, తల్లిదండ్రులకు చిన్నారుల ఆరోగ్యంపై అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా ఇరవెండి పంచాయతీ ఉపసర్పంచ్ మహంకాళి రామారావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన తల్లి దండ్రుల ను ఉద్దేశించి మాట్లాడుతూ మూఢనమ్మకాలతో ఆలోచించకుండా ప్రభుత్వం నిర్దేశించిన సమయాలలో పిల్లలకు టీకాలు వేయించాలని తద్వారా వ్యాధులనుండి పిల్లలను రక్షి ంచిన వాళ్ళం అవుతామని తల్లిదండ్రులకు ఆయన సూచించారు.ఈ కార్యక్రమంలో పల్లెదవాఖాన సిబ్బంది పి. జ్యోతి (ఎంఎల్‌హెచ్‌పీ), పి. సుందర్ వాణి, ఎస్. సుజాత (ఏఎన్ఎం), ఆశా కార్యకర్తలు ఈ. తారాదేవి, కె. సీత, కె. పద్మ పాల్గొన్నారు.

## మాజీ సర్పంచ్‌ను హత్యచేసిన మావోయిస్టులు

**చర్ల, జనవరి 21,(ప్రభాతవార్త ):** చత్తీస్‌గఢ్ రాష్ట్రంలోని బీజాపూర్ జిల్లా పామేడు పోలీస్ స్టేషన్ పరిధిలోని కవురుగట్ట గ్రామంలో మాజీ సర్పంచ్ భీమ మడ్కంను మావోయిస్టులు తన పొలంలో ప్రజల మధ్య కాల్చి చంపారు.భీమపై గతంలో నక్సలైట్లు దాడి చేసిన సంఘటన జరిగింది.అయితేభీమ దంతెవాడ జిల్లాలోని బచేలి నుండి గ్రామానికి తిరిగి వచ్చిన రోజే ఈ ఘటన జరిగినట్లు తెలిసింది.హత్య సంఘటనతోగ్రామంలో భయానక వాతావరణం నెలకొంది.ఈ ఘటనపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

## ఘనంగా భక్త మార్కండేయ జయంతి వేడుకలు

**మణుగూరు, ప్రభాతవార్త, జనవరి 21:** మణుగూరు మండల పద్మశాలి సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో బుధవారం సమితి సింగారంలోని పద్మశాలి సంఘం భవనంలో పద్మశాలి సంఘం మండల అధ్యక్షులు తెలంగాణ ప్రాంత పద్మశాలి సంఘం రాష్ట్ర కార్యదర్శి డాక్టర్ దుస్సా సమ్మయ్య ఆధ్వర్యంలో భక్త మార్కండేయ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. తొలుత భక్తిశ్రద్ధలతో మార్కండేయ చిత్రపటానికి పూజలు నిర్వహించారు. అనంతరం డాక్టర్ దుస్సా సమ్మయ్య మాట్లాడుతూ పద్మశాలి కులం ఐక్యంగా నిలిచి విద్య, ఉపాధి, సామాజిక సేవల రంగాల్లో ముందుండాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి కోట శ్రీనివాస్,గౌరవ అధ్యక్షులు తుమ్మ లక్షీ ్మనారాయణ,వర్కింగ్ ప్రెసిడెంట్ మహేశ్వరపు రమేష్, ప్రధాన కార్యదర్శిలు కొలిపాక ప్రభాకర్, దాసరి విశేషం, గంగిశెట్టి శ్రీనివాస్, సిరిపురం కోటేశ్వరరావు, తాటి సత్యనారాయణ, యరం రత్నాకర్, దాసరి అనిల్ కుమార్,పద్మ బ్రాహ్మణుడు గుండారపు వెంకటేశ్వరరావు, కానూరి రామకృష్ణారావు, ఆమంచి సత్యనారాయణ, గోదారి రాజేశ్వరరావు ,కూచన మల్లేష్ ,జాగిరపు కనకయ్య, కూచన రవి, తదితరులు పాల్గొన్నారు.

# సీఎం కప్ క్రీడా పోటీలను ప్రారంభించిన వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ బండారు నరసింహారావు...





జనవరి 21 ప్రభాతవార్త ఎర్రుపాలెం:

ఎర్రుపాలెం మండలం మామునూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఆధ్వర్యంలో సీఎం కప్ క్రీడలను ప్రారంభించిన చైర్మన్ నరసింహారావు అనంతరం మాట్లాడుతూ ఈ క్రీడలు విద్యార్థులకు మానసిక ఉల్లాసాన్ని, మనోధైర్యాన్ని నింపుతాయని చదువు ఎంత ముఖ్యమో క్రీడలు కూడా అంతే ముఖ్యమని తెలిపారు .ప్రజా ప్రభుత్వం ఏర్పడిన తర్వాత ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క విద్యకు ఎంతో ప్రాధాన్యతనిస్తూ ప్రభుత్వ పాఠశాలలో మెరుగైన విద్యను అందించటంతో పాటు పాఠశాల మౌలిక వసతులు కల్పించడంతోపాటు విద్యారంగాన్ని అన్ని విధాల అభివృద్ధి చేస్తున్నారు. అట్లనే యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ స్కూల్లోను నిర్మించి ప్రతి పేదవాడికి ఉచితంగానే నాణ్యమైన విద్యను అందించాలనే లక్ష్యంతో భాటలు వేస్తున్నారు కనుక మీరందరూ మంచి విద్యతోపాటు క్రీడల్లో కూడా రాణించి తెలంగాణ రాష్ట్రాన్ని అగ్రగామిగా నిలపాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ అధ్యక్షుడు వేమిరెడ్డి సుధాకర్ రెడ్డి, మామునూరు సర్పంచ్ షేక్ పెదబాబు సాహెబ్, రాజులదేవరపాడు సర్పంచ్ పాశం అనూష, చెప్పకట్లపాలెం సర్పంచ్ బొగ్గుల శ్రీనివాసరెడ్డి, లక్ష్మీపురం సర్పంచ్ తల్లపురెడ్డి నాగిరెడ్డి, సముద్రాల పురుషోత్తమరావు, బొగ్గుల రామకోటరెడ్డి, మారబత్తుల స్వామి, ఉప సర్పంచులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా నాయకుడు, ఉద్యమ నేత బచ్చల లక్ష్మయ్య మృతి

## - భౌతికకాయం వద్ద పలువురు ప్రముఖులు నివాళి





జూలూరుపాడు, ప్రభాతవార్త, జనవరి 21:

మండల పరిధిలోని నల్లబండబోడు గ్రామానికి చెందిన గ్రామీణ పేదల సంఘం జిల్లా నాయకుడు బచ్చల లక్ష్మయ్య (75) బుధవారం కన్నుమూశారు. ఆయన మృతదేహాన్ని పలువురు రాజకీయ ప్రముఖులు, ఆదివాసీ, గిరిజన సంఘాల నాయకులు సందర్శించి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ మారుమూల అటవీ గ్రామంలో ఆదివాసీ నిరుపేద కుటుంబంలో జన్మించిన ఆయన ఆదివాసీ నిరుపేద గిరిజనులు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారం కోసం ఎన్నో ఉద్యమాలు చేశారని అన్నారు. సిపిఐ పార్టీ మండల కార్యదర్శి గుండెపెన్ని వెంకటేశ్వర్లు భౌతికకాయం వద్ద నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నిరుపేదల పక్షాన లక్ష్మయ్య అలుపెరుగని పోరాటం చేశారని, ఆయన మరణం ఈ ప్రాంత ఉద్యమాలకు తీరనిలోటని అన్నారు. కుటుంబ సభ్యులకు సిపిఐ ఎల్లప్పుడు అండగా ఉంటుందని ప్రగాఢ సంతాప, సానుభూతి తెలిపారు. వెంట ఏఐవైఎఫ్ జిల్లా సహాయ కార్యదర్శి చాంద్ పాషా, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కొలిపాక వెంకటేశ్వర్లు ఉన్నారు. గ్రామీణ పేదల సంఘం జిల్లా నాయకుడు, గిరిజన బిడ్డ, పేదల పక్షపాతి కామ్రేడ్ బచ్చల లక్ష్మయ్య మృతి పట్ల సిపిఐ (ఎంఎల్) కొత్తగూడెం డివిజన్ కమిటీ ప్రగాఢ సంతాపం ప్రకటించింది. కుటుంబానికి సానుభూతి తెలిపారు. లక్ష్మయ్య గత 30 ఏళ్లుగా గ్రామీణ పేదలు, గిరిజనుల హక్కుల కోసం అనేక ప్రజా పోరాటాలు నిర్వహించారని తెలిపారు. జూలూరుపాడు, చండ్రుగొండ, అన్నపురెడ్డిపల్లి, దమ్మపేట అనేక ప్రాంతాల్లో పేద ప్రజల కోసం చివరి శ్వాస వరకు ఆయన పనిచేశారని అన్నారు. ఆయన మరణం ప్రజా ఉద్యమాలకు తీరని లోటని సిపిఐ (ఎంఎల్) మాస్ లైన్ కొత్తగూడెం డివిజన్ కమిటీ సబ్ డివిజన్ కార్యదర్శి జాటోత్ కృష్ణ, డివిజన్ నాయకులు ఏదులాపురం గోపాలరావు, బానోతు ధర్మ, మిడుదుల రాజశేఖర్, పెద్దబోయిన సతీష్, లింగాల వీరభద్రం ఆవేదన వ్యక్తం చేశారు. ఆదివాసీ ఉద్యమ నేత బచ్చల లక్ష్మయ్య పార్థివదేహానికి కొమరం భీమ్ విగ్రహ ఆవిష్కరణ కమిటీ, కొమరం భీమ్ ఫౌండేషన్ మండల కమిటీ ఆధ్వర్యంలో నాయకులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. భూసమస్యల పరిష్కారంతో పాటు ప్రపంచ ఆదివాసీ దినోత్సవాలు, కొమరం భీమ్, బీర్సాముండా ఉత్సవాలను నిర్వహిస్తూ ఆదివాసీలను ఐక్యం చేయడంలో, మండల కేంద్రంలో కొమరం భీం విగ్రహాన్ని ఏర్పాటు చేయడంలో ఆయన కీలకపాత్ర పోషించారని అన్నారు. సంతాప కార్యక్రమంలో ఆదివాసీ ఉద్యోగుల సంఘం అధ్యక్షులు సోడే శ్రీరాములు, అనంతారం గ్రామ సర్పంచ్ కొర్సా రమేష్, శంబునిగూడెం సర్పంచ్ తాటి అరుణ్ కుమార్, మల్కం వీరభద్రం, ఈసాల వెంకటేశ్వర్లు, ముక్తి రమేష్ , ఇర్పా రామారావు, కాలం నరసింహారావు, వాడే నరసింహారావు, సిద్ధబోయిన మోహన్, సిద్ధబోయిన పుల్లారావు, రామ్మూర్తి, బచ్చల రాంబాబు, ఈసం రాము, మడి రవి, తెల్లం మహేష్, పూనం సూరయ్య , తురసం నరసింహారావు, దొడ్డా వెంకటేశ్వర్లు, బచ్చల రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు. ఆదివాసి గిరిజన నేత బచ్చల లక్ష్మయ్య పార్థివదేహానికి తెలంగాణ ఉద్యమ నేత వేల్పుల నరసింహారావు, జూలూరుపాడు సీనియర్స్ ప్రెస్ క్లబ్ సభ్యులు పూలమాలలు వేసి నివాళులర్పించారు.

# బీజేపీలోకి 44వ డివిజన్ ప్రజల స్వచ్ఛంద చేరిక...

## - బీజేపీ జిల్లా అధికార ప్రతినిధి పొనిశెట్టి వెంకటేశ్వర్లు

పాల్వంచ టౌన్, జనవరి 21 ప్రభాతవార్త:



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, కొత్తగూడెం మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని 44వ డివిజన్‌లో భారతీయ జనతా పార్టీకి ప్రజల నుంచి విశేష ఆదరణ లభిస్తోంది. 44వ డివిజన్‌లో బీజేపీ పార్టీ తరఫున ప్రచారం నిర్వహిస్తున్న బీజేపీ జిల్లా అధికార ప్రతినిధి పొనిశెట్టి వెంకటేశ్వర్లు నాయకత్వంపై విశ్వాసం ప్రకటిస్తూ, గాంధీనగర్ ప్రాంతానికి చెందిన ప్రజలు స్వచ్ఛందంగా బీజేపీ పార్టీలో చేరుతున్నారు. పార్టీ చేపడుతున్న అభివృద్ధి కార్యక్రమాలు, ప్రధాని నరేంద్ర మోదీ నాయకత్వం, బీజేపీ సంక్షేమ విధానాలపై నమ్మకంతో ప్రజలు పార్టీలో చేరడం గమనార్హం. 44వ డివిజన్‌లో బీజేపీ బలం రోజు రోజుకీ పెరుగుతుంది. పార్టీ లో చేరిన వారు చింతలచెర్వు శేఖర్, బానోత్ బాలాజీ, జర్పుల లాలు, చింతలచెర్వు దుర్గ, బొంకూరి బుచ్చమ్మ, ప్రమీల, బానోత్ దేవి, అచ్చమ్మ, కళ్యాణి తదితరులు చేరినారు.

# ఐఎన్టియుసి బలోపేతానికి శక్తివంచన లేకుండా పనిచేస్తా

## - జిల్లా మహిళా అధ్యక్షురాలుగా మీనాక్షి ఎంపిక



కొత్తగూడెం టౌన్, జనవరి 21 ప్రభాతవార్త: ఐ ఎన్ టి యు సి సింగరేణి వ్యాప్తంగా బలోపేతం చేస్తానని కార్మికుల హక్కుల సాధన కోసం శక్తి వంచన లేకుండా ఉద్యమాలు చేపట్టి కార్మికుల పక్షాన పోరాడుతానని కొదురుపాక మీనాక్షి అన్నారు. బుధవారం జిల్లా కేంద్రమైన కొత్తగూడెంలోని ఐఎన్టీయూసీ కార్యాలయంలో నూతనంగా ఐఎన్టీయూసీ జిల్లా మహిళా అధ్యక్షురాలు గా మీనాక్షి ఎంపికయ్యారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మహిళల హక్కుల సాధన కోసం బీసీ సంక్షేమ సంఘం జిల్లా మహిళా అధ్యక్షురాలుగా తాను పనిచేస్తున్నానని తనపై నమ్మకం ఉంచి నూతనంగా ఐఎన్టియుసి జిల్లా బాధ్యతలను మహిళా పక్షాన చేపట్టడం ఎంతో ఆనందంగా ఉందన్నారు. సింగరేణిలో కార్మికుల పక్షాన పోరాడేందుకు తాను ఎప్పుడు సిద్ధంగా ఉంటామని అన్నారు. సమాజంలో మహిళల పట్ల జరుగుతున్న అన్యాయాన్ని ఎదిరించడంలో తాను ఎంతో కృషి చేసినట్లు తెలిపారు. అనంతరం ఐఎన్ టి యు సి ముఖ్య నేతల చేతుల మీదుగా జిల్లా అధ్యక్ష పదవి నియామక పత్రాన్ని అందుకున్నారు. ఈ కార్యక్రమంలో ఐఎన్టీయూసీ జిల్లా అధ్యక్షులు జలీల్ సింగరేణి లేబర్ కోల్మెన్స్ ఉపాధ్యక్షులు త్యాగరాజన్ పీతాంబర్ కార్పొరేట్ ఉపాధ్యక్షులు శనగ రామచంద్రరావు బీసీ సంఘం జిల్లా కార్యదర్శి సమ్మయ్య అభిషేక్ మహేష్ ఎం వీరభద్రం పుష్పలత చాంద్ పాషా పాల్గొన్నారు.




# 27న మున్సిపల్ ఎన్నికలకు నోటిఫికేషన్..?

## - శివరాత్రికి కొత్త పాలకవర్గాలు

## - ఎన్నికలకు సిద్ధమవుతున్న మున్సిపల్ శాఖ

మధిర జనవరి 21 ప్రభాతవార్త :

రాష్ట్రంలో మున్సిపల్ ఎన్నికలకు రాష్ట్ర ప్రభుత్వం సిద్ధమైంది. ప్రభుత్వ ప్రకటన నేపథ్యంలో రాష్ట్ర ఎన్నికల సంఘం అవసరమైన ఏర్పాట్లను ముమ్మరం చేస్తూ చర్యలు చేపట్టింది. ఈ క్రమంలో రాష్ట్రంలో ఉన్న అన్ని జిల్లాల కలెక్టర్లతో విడతల వారీగా వీడియో కాన్ఫరెన్స్లు నిర్వహిస్తుంది. మూడు రోజులపాటు కొనసాగనున్న ఈ ప్రక్రియ అనంతరం పోలింగ్ సిబ్బందికి అవసరమైన శిక్షణ కార్యక్రమాన్ని చేపట్టనున్నది. ఏ క్షణమైనా ఎన్నికలు నిర్వహించేందుకు షెడ్యూల్ను ప్రకటించే అవకాశం ఉన్న ట్లు ప్రకటనలు వెలుబడుతున్న క్రమంలో రాష్ట్ర ఎన్నికల సంఘం ఎన్నికలను పూర్తిస్థాయిలో విజయవంతం చేసే దిశగా మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ ప్రత్యేక పర్యవేక్షణ అధికారులు జిల్లా కలెక్టర్లు మున్సిపల్ కమిషనర్లతో ఎన్నికల నిర్వహణ పై చేపట్టవలసిన మార్గదర్శక ప్రక్రియలను కొనసాగిస్తోంది. ఇదిలా ఉండగా రాష్ట్రంలో ఆసియా ఖండంలోనే పెద్దదిగా నిర్వహించుకునే మేడారం జాతర ఈనెల 28 నుండి 31 వరకు కొనసాగనున్న నేపథ్యంలో ఎన్నికలకు సంబంధించి నోటిఫికేషన్ విడుదలకు కొంత సమయాన్ని కేటాయించాలని ప్రాథమికంగా అందిన విన్నపాల నేపథ్యంలో ఎన్నికల సంఘం షెడ్యూల్ను నోటిఫికేషన్ ఈ నెల 27 లేదా 29 తేదీలలో ప్రకటించే అవకాశం ఉన్నట్లు విశ్వసనీయ సమాచారం. నోటిఫికేషన్ ఇచ్చిన రోజు నుండి 15 రోజుల వ్యవధిలో ఎన్నికల ప్రక్రియ పూర్తి కావాల్సి ఉండేలా రూపొందించనున్నట్లు సమాచారం. ఎన్నికలు పోలింగ్ ప్రక్రియ అనంతరం కౌంటింగ్ కూడా ఫిబ్రవరి 12 13 తేదీల్లో పూర్తి చేసి కొత్త పాలకవర్గాలు శివరాత్రి మహా పర్వదినం ముందు నాటికి కొలువుదీరేలా ముహూర్తాలు ఖరారు చేసే అవకాశం ఉన్నట్లు తెలిసింది.

# జాతీయ స్థాయి పురస్కారానికియువ కవి

## - కొమ్ము రవి



బోనకల్, ప్రభాతవార్త :

ఖమ్మం జిల్లా అక్షరాలతోవ 8వ వార్షికోత్సవ మహోత్సవాన్ని పురస్కరించుకొని జాతీయ స్థాయి కవితల పోటీలు నిర్వహించారు.ఇందులో కొమ్ము.రవి తాను రాసిన కవిత ఒకరికొకరుఅనే కవిత జాతీయ స్థాయి పురస్కారానికి ఎంపికైంది ఖమ్మంలో జరిగే అక్షరాలతోవ 8వ వార్షికోత్సవం రోజున ఈ పురస్కారాన్ని నిర్వాహకులు అందించనున్నారు. ముష్టికుంట్ల గ్రామానికి చెందిన సాహితీవేత కొమ్ము రవి ని గ్రామ జాతీయస్థాయి కవితా పోటీలలో పాల్గొని విజయం సాధించినందుకు గ్రామ ప్రజలు హర్షం వ్యక్తం చేశారు.

# జాతీయ స్థాయి క్రికెట్ క్రీడల్లో సత్తా చాటిన చేతన క్రికెట్ అకాడమీ విద్యార్థి

**భద్రాచలం టౌన్ ప్రభాతవార్త :** రాజస్థాన్ లో జరుగుతున్న 69 వ జాతీయ స్కూల్ గేమ్స్ లో భద్రాచలం చేతన క్రికెట్ అకాడమీ చెందిన హృషికేష్ ప్రధాన్ (చిట్టి) అద్భుతమైన ఆల్ రౌండ్ ప్రదర్శనతో జట్టుని గెలిపించి క్వాటర్ ఫైనల్స్ కి చేర్చాడు.. హృషికేష్ ఈ మ్యాచ్ లో 28 బంతుల్లో ( 4ఫోర్లు 3సిక్సర్లు) సహాయంతో 60 పరుగులు చేసి అజయంగా నిలిచాడు. బౌలింగ్లో మూడు ఓవర్లు వేసి 15 పరుగులు ఇచ్చి కీలకమైన ఒక వికెట్ తీసి , అద్భుతమైన ఫీల్డింగ్ తో ప్రత్యర్థి జట్టు లోని కీలక బ్యాట్స్మన్ ని రన్ ఔట్ చేసి మ్యాచ్ ను గెలిపించటం లో కీలక పాత్ర పోషించాడు.. ఈ సందర్భంగా ఎస్ జి ఎఫ్ తెలంగాణ టీం కోచ్ లు టీం మేనేజెంట్ హృషికేష్ ని అభినందించారు. అదేవిధంగా హృషికేష్ ప్రధాన కోచ్ చరన్ తేజ, పలువురు హర్షం వ్యక్తం చేశారు.

# హద్దులు మీరుతున్న "కరెంటోళ్లు"

- సమాచారం లేకుండా విద్యుత్ స్తంభాలు ఏర్పాటు
- అధికారుల తీరుపై అన్నదాతలు ఆగ్రహం
- తొలగించకపోతే ఫిర్యాదు చేస్తాం

**చుంచుపల్లి, జనవరి 21 ప్రభాతవార్త:**

జనావాసాలకు సమీపంలో సెల్ఫోన్ కంపెనీల టవర్లు ఉండకూడదని... టవర్ల ద్వారా వచ్చే రేడియేషన్ తో ప్రజలకు అనారోగ్య సమస్యలు ఏర్పడతాయని అధికారులు అనుమతులు ఇవ్వకుండా నిరాకరిస్తారు. అయితే కొంతమంది అధికారులు లంచాలకు అలవాటు పడి ఈ నిబంధనలేవి లెక్కచేయకుండా ఇళ్లకు సమీపంలోనే టవర్లు ఏర్పాటు చేసుకోవచ్చని అనధికారికంగా ఆదేశాలు కూడా ఇస్తుంటారు. దీంతో మండలంలోని ఎస్ కే నగర్ బాదావత్ తండా పంచాయతీ సమీపంలో జనావాసాలకు చేరువలో ఓ సెల్ఫోన్ కంపెనీ టవర్ ను ఏర్పాటు చేసుకుంది. అయితే ఆ టవర్కు విద్యుత్ సరఫరాను అందించేందుకు కరెంటు అధికారులు అత్యుత్సాహం ప్రదర్శిస్తున్నారు. రైతులకు ఎలాంటి సమాచారం లేకుండానే వారి పొలాల్లో కరెంటు స్తంభాలను పాతారు. ఈ విడ్డూరం చూసిన రైతు బాదావత్ రాములు అధికారుల తీరుపై ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. తనకు తెలియకుండా తన పొలంలో విద్యుత్ స్తంభాలు ఎందుకు పాతారంటూ అధికారులను నిలదీస్తున్నాడు. వెంటనే ఆ స్తంభాలను తొలగించాలని, లేకపోతే గురువారం పోలీస్ స్టేషన్, సంబంధించిన విద్యుత్ శాఖ



అధికారులకు, జిల్లా కలెక్టర్ కు ఫిర్యాదు చేస్తానని అన్నారు. ఈ విషయమై సంబంధిత విద్యుత్ అధికారులను వివరణ కోరగా... ఆ పొలంలో రహదారి ఉందని అనుకున్నామని, అందుకే కరెంట్ పోల్స్ ఏర్పాటు చేయడం జరిగిందని, సిబ్బందితో కలిసి స్వయంగా పరిశీలించి కరెంటు పోల్స్ తొలగిస్తామని చెప్పారు.

# కార్పొరేషన్ ఎన్నికల ప్రచారజోరు పెంచిన సిపిఐ

- రామవరం 6 డివిషన్ల విస్తృత సమావేశం
- రామవరం డివిజన్లలో మరింత పట్టు సాధించాలి
- సాబీర్ పాషా

**కొత్తగూడెం టౌన్, జనవరి 21 ప్రభాతవార్త:**

త్వరలో జరగనున్న కొత్తగూడెం మున్సిపల్ కార్పొరేషన్ ఎన్నికల ప్రచార జోరును సిపిఐ పెంచింది. ఎన్నికలకు పార్టీ నాయకులు, కార్యకర్తలను సంసిద్ధులను చేసేందుకు జరుగుతున్న డివిజన్ల స్థాయి సమావేశాల్లో భాగంగా రామవరం పరిధిలోని ఆరు డివిజన్ల విస్తృత స్థాయి సమావేశం బుధవారం పార్టీ కార్యాలయం విఠల్ రావు మెమోరియల్ హాల్లో జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ కె సాబీర్ పాషా పాల్గొని మాట్లాడారు. కొత్తగూడెం మున్సిపాలిటీలో అంతర్భాగంగా ఉన్న రామవరం పట్టణంలో సిపిఐకి తిరుగులేదని, అనాదిగా ఇక్కడి ప్రజలు సిపిఐని ఆదరిస్తున్నారని, ప్రజలకు సిపిఐ అందిస్తున్న సేవలే ఇందుకు కారణమన్నారు. కొత్తగూడెం పట్టణ అభివృద్ధి సిపిఐతోనే సాధ్యమని, ప్రజా సమస్యలపై నిరంతరం పోరాడేది తమ పార్టీయేనని స్పష్టం చేశారు. ముఖ్యంగా రామవరం ప్రాంతంలోని డివిజన్లలో పార్టీకి బలమైన పట్టు ఉందని, రాబోయే ఎన్నికల్లో ఈ ఆరు డివిజన్లలో సిపిఐ జెండా ఎగురవేయడమే లక్ష్యంగా ప్రతి కార్యకర్త పని చేయాలని కోరారు. వార్డుల వారీగా ఉన్న సమస్యలను గుర్తించి, వాటి పరిష్కారానికి ప్రజలతో



కలిసి పోరాడాలని సూచించారు. స్థానిక శాసనసభ సభ్యులు కూనంనేని సాంబశివరావు కృషితో కొత్తగూడెం కార్పొరేషన్ పరిధిలో జరిగిన, జరుగుతున్న అభివృద్ధి, నిస్పక్షపాతంగా అమలవుతున్న సంక్షేమ పథకాలను ప్రజల్లోకి వెళ్లాలని ఆయన పిలుపునిచ్చారు. రామవరం ప్రాంత ప్రజలకు పొజేషన్ సర్టిఫికెట్లు, మాజీ కార్మికులు, పేదలు నివసిస్తున్న సింగరేణి క్వార్టర్లపై హక్కు కల్పించేందుకు కృషి జరుగుతోందన్నారు. కార్యకర్తలు ఐక్యమత్యంతో శ్రమించి అభ్యర్థుల విజయానికి కృషి చేయాలని, అప్పుడే మున్సిపల్ కార్పొరేషన్లో సమస్యలన్యుల గొంతు వినిపిస్తుందని సాబీర్ పాషా ఉద్ఘాటించారు. సమావేశంలో జిల్లా కార్యవర్గ సభ్యులు కంచర్ల జమలయ్య, ఎస్ కె ఫహీమ్, జిల్లా సమితి సభ్యులు భూక్యా శ్రీనివాస్, మునిగడప వెంకటేశ్వర్లు, మునిగడప పద్మ, నాయకులు గోపి కృష్ణ, రంగా రావు, గుత్తుల శ్రీనివాస్, తూముల శ్రీను, మండల రాజు, సుధాకర్, ఖయూమ్, సత్యనారాయణ చారి, జలీల్, షాహీన్తదితరులు పాల్గొన్నారు.

# పర్యావరణ పరిరక్షణలో న్యూ ఇందిరా ప్రియదర్శిని పాఠశాలకు రాష్ట్ర స్థాయి గుర్తింపు

**పాల్వంచ టౌన్, జనవరి 21(ప్రభాతవార్త):**

పర్యావరణ పరిరక్షణలో ఉత్తమ సేవలు అందించిన కేఎల్ఆర్ న్యూ ఇందిరా ప్రియదర్శిని పాఠశాల మరో ప్రతిష్టాత్మక ఘనతను సాధించింది. పర్యావరణ అవగాహన, వ్యర్థాల నిర్వహణలో చేసిన విశిష్ట కృషికి గాను రాష్ట్ర స్థాయి అవార్డుల కార్యక్రమంలో ద్వితీయ బహుమతికి ఎంపికైంది. వ్యర్థాలను మూలస్థాయిలోనే వేరు చేయడం, పొడిగా ఉండే పునర్వినియోగ వ్యర్థాల సేకరణపై విద్యార్థుల్లో అవగాహన కల్పిస్తూ పాఠశాల చేపట్టిన కార్యక్రమాలు ప్రశంసలు అందుకున్నాయి. విద్యార్థులలో వచ్చిన సానుకూల మార్పులు ఈ పర్యావరణ కార్యక్రమం విజయానికి దోహదపడ్డాయని నిర్వాహకులు తెలిపారు. ఈ అవార్డుల ప్రదానోత్సవం జనవరి 21, 2026న రవీంద్రభారతి, హైదరాబాద్లో ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా శ్రీ జిష్ణు దేవ్ వర్మ హాజరై, విజేతలను అభినందించారు. ఈ కార్యక్రమంలో కే.సిద్ధార్థ రెడ్డి, పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు సుమతి పాల్గొన్నారు. పర్యావరణ పరిరక్షణతో




పాటు పరిశుభ్రత లక్ష్యాల సాధనలో పాఠశాల భాగస్వామ్యం అభినందనీయమని పాఠశాల ఛైర్పర్సన్ కే.నాగమణి పేర్కొన్నారు. ఈ సందర్భంగా పాఠశాల యాజమాన్యం, ఉపాధ్యాయులు, విద్యార్థులు ఆనందం వ్యక్తం చేస్తూ, భవిష్యత్తులో కూడా పర్యావరణ పరిరక్షణ కార్యక్రమాల్లో చురుకుగా పాల్గొంటామని స్పష్టం చేశారు.

# అంబరాన్నంటిన సంబురాలు

- ఘనంగా డాక్టర్ బి.ఎస్.రావు జన్మదిన వేడుకలు
- నియోజకవర్గంలో కేక్ కటింగ్లు

**కొత్తగూడెం, జనవరి 21 ప్రభాతవార్త:**



వృత్తిపరంగా వైద్యరంగంలో మెరుగైన సేవలు అందిస్తూనే సామాజిక సేవా కార్యక్రమాలతో అందరి ఆదరాభిమానాలు చురగొన్న ఇండియన్ మెడికల్ అసోసియేషన్ జిల్లా సెక్రెటరీ ప్రముఖ వైద్యుడు డాక్టర్ బి.ఎస్.రావు జన్మదిన వేడుకలు బుధవారం రాత్రి కొత్తగూడెం నియోజకవర్గంలో అంబరాన్నంటే ల జరిగాయి. అభిమానులు, మిత్రులు, శ్రేయోభిలాషులు అందరు కలిసి ఘనంగా నిర్వహించారు. వెంగళరావు కాలనీ తోపాటు నాగారం కాలనీ తదితర ప్రాంతాల్లో యువకులు ప్రత్యేకంగా తయారు చేయించిన కేక్ ను డాక్టర్ బి.ఎస్ రావుతో కట్ చేయించారు. శాలువ కప్పి సన్మానించి పూలమాలలు వేశారు. జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఆయన మరిన్ని పుట్టినరోజు వేడుకలు జరుపుకోవాలని ఆకాంక్షి ంచారు. అదేవిధంగా కార్పొరేట్ ఎన్నికల్లో మేయర్ పదవిని కట్టబెట్టేందుకు తమ శక్తివంచన లేకుండా పాటుపడతామని అన్నారు. సామాజిక సేవ కార్యక్రమాలు చురుగ్గా పాల్గొని ఆయన రాజకీయాల్లో అడుగుపెట్టి మేయర్ పదవిని వస్తె ప్రజల కచ్చితంగా మేలు




చేస్తారని పలువులు అభిప్రాయం వ్యక్తం చేశారు .నియోజకవర్గ వ్యాప్తంగా ఈ జన్మదినం వేడుకలు జరిగాయి.




**చుంచుపల్లి, జూలూరుపాడు, సుజాతనగర్**

# 44వ డివిజన్ నుంచి కాంగ్రెస్ పార్టీ బీ-ఫారం కేటాయించాలని విజ్ఞప్తి

**పాల్వంచ టౌన్, జనవరి 21(ప్రభాతవార్త):**



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, పాల్వంచ-కొత్తగూడెం సుజాతానగర్ మున్సిపల్ కార్పొరేషన్కు వచ్చే నెలలో నిర్వహించనున్న ఎన్నికల నేపథ్యంలో 44వ డివిజన్ నుంచి కాంగ్రెస్ పార్టీ తరఫున బీ-ఫారం కేటాయించాలని కేసుపాక వెంకటేశ్వర్లు లేదా కేసుపాక లక్ష్మి కోరారు. కాంగ్రెస్ పార్టీ కోసం నిరంతరం కష్టపడి పని చేస్తున్నామని, ముఖ్యంగా సామాజిక మాధ్యమాల ద్వారా పార్టీ కార్యక్రమాలు, ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లడంలో కీలక పాత్ర పోషిస్తున్నామని తెలిపారు. ముఖ్యమంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, మంత్రి తుమ్మల నాగేశ్వరావు, ఉపముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్కల కార్యక్రమాలను సామాజిక మాధ్యమాల్లో విస్తృతంగా ప్రచారం చేస్తున్నట్లు పేర్కొన్నారు. 44వ డివిజన్ నుంచి బీ-ఫారం కేటాయిస్తే తప్పకుండా ఘన విజయం సాధించి, కాంగ్రెస్ పార్టీ తరఫున కార్పొరేటర్గా ఎన్నికై ప్రజలకు సేవ చేస్తామని కేసుపాక వెంకటేశ్వర్లు, కేసుపాక లక్ష్మి ధీమా వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా పాల్వంచలోని ముఖ్యమంత్రి క్యాంపు కార్యాలయంలో ఎన్నికల ఇన్చార్జి తాళ్లూరు బ్రహ్మయ్యను కలిసి వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో తమ గురువులు అయిన మాజీ డీసీఎంఎస్ చైర్మన్ కొత్తవల్లి శ్రీనివాసరావు, పెద్దమ్మతల్లి ఆలయ మాజీ చైర్మన్ మైపత్తి రామలింగం, పెద్దమ్మతల్లి ఆలయ మాజీ డైరెక్టర్ ఎస్వీఆర్ చారిల ఆశీస్సులతో బీ-ఫారం కేటాయించాలని కోరారు. 44వ డివిజన్ ప్రజల సమస్యల పరిష్కారానికి అంకితభావంతో పని చేస్తామని తెలిపారు.

# 29వ డివిజన్లో ప్రచారం...

**పాల్వంచ టౌన్, జనవరి 21 ప్రభాతవార్త:**



29వ డివిజన్లో మాజీ మంత్రి వనమా వెంకటేశ్వరరావు, రాఘవ ఆధ్వర్యంలో బిఆర్ఎస్ పార్టీ పోస్టర్లు అంటించడం, కాంగ్రెస్ బ్యాంక్ కార్డుల పంచడం కార్యక్రమం నిర్వహించబడింది. ఈ సందర్భంగా ప్రజలకు కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యాలను వివరించడం జరిగింది. బిఆర్ఎస్ పార్టీకి ప్రజల నుంచి విశేష స్పందన లభించింది. అలాగే బిఆర్ఎస్ పార్టీ సంక్షేమ విధానాలపై ప్రజల్లో అవగాహన కల్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకుడు కరాటే శ్రీనివాస్, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఉమ్మడి ఖమ్మం జిల్లా అగ్రి ఇన్పుట్ డీలర్స్‌కి సేంద్రీయ వ్యవసాయం, వర్మీ కంపోస్ట్ పై, అవగాహన, క్షేత్ర ప్రదర్శన



**ఖమ్మం గాంధీచౌక్ ప్రభాతవార్త జనవరి 21 :**

బుధవారం నాడు ఉమ్మడి ఖమ్మం జిల్లా అగ్రి ఇన్పుట్స్ డీలర్ల కు సేంద్రీయ వ్యవసాయంపై మరియు, వర్మీ కంపోస్ట్ తయారీ, వాడే విధానం పై ఖమ్మం రూరల్ మండలం, ముత్తగూడెం గ్రామంలో అనుముల రామిరెడ్డి వరి (పంట) సేంద్రీయ వ్యవసాయ క్షేత్రం లో అవగాహన సదస్సు ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి ఖమ్మం జిల్లా నుండి 80 మంది అగ్రి ఇన్పుట్స్ డీలర్స్ పాల్గొన్నారు. అనుముల రామిరెడ్డి సేంద్రీయ వ్యవసాయం వల్ల కలుగు లాభాలని, వర్మీ కంపోస్ట్ తయారీ, వాడే విధానం గురించి వివరించారు. ప్రతి రైతు పశువులను పెంచాలని, పశువుల మూత్రము, పేడ, వేప పిండి, వేప నూనె, జీవామృతం వలన పంటలకు కలిగే లాభాలను, వివిధ రకాల కాషాయాలను తయారు చేసే విధానాన్ని వివరించారు. వ్యవసాయ రంగంలో రసాయన ఎరువులు, పురుగుమందులు ఎంత తక్కువగా వాడితే అంత మంచిదని, దీని వలన ఆహార పదార్థములపై విష ప్రభావం ఎక్కువగా ఉంటుందని తెలియజేశారు సేంద్రీయ వ్యవసాయం విధానం వలన, భూమిని కూడా కాపాడిన వాళ్ళను అవుతావని తెలియజేశారు. సేంద్రీయ వ్యవసాయం పై రైతాంగానికి గ్రామాలలో అవగాహన కల్పించాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిదని అనుముల రామిరెడ్డి అభిప్రాయం వ్యక్తం చేశారు . ఈ కార్యక్రమంలో దేశీయ నిర్వాహకులు డేవిడ్ జైపాల్, రంజిత్ తదితరులు పాల్గొన్నారు



# ప్రియదర్శినిలో ఐటీ సొల్యూషన్స్ ప్రాంగణ నియామకాలు





**ఖమ్మం విద్యా విభాగం జనవరి 21, ప్రభాతవార్త:**

ఖమ్మం కేంద్రంగా పనిచేస్తున్న సావరిన్ ఐటీ సొల్యూషన్స్ సంస్థ ప్రియదర్శిని ఇంజినీరింగ్ కళాశాలలో ఐటీ ప్రొఫెషనల్స్ నియామకానికి క్యాంపస్ ఇంటర్వ్యూలను నిర్వహించింది. ఈ కార్యక్రమంలో వివిధ విభాగాలకు చెందిన విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా కళాశాల ప్రాంగణంలో నిర్వహించిన సమావేశంలో అకాడమిక్ లెర్నింగ్, పరిశ్రమకు అవసరమైన నైపుణ్యాల మధ్య ఉన్న గ్యాప్‌ను తగ్గించడమే లక్ష్యంగా శిక్షణతో కూడిన నియామక విధానం అమలు చేస్తున్నట్లు నిర్వాహకులు తెలిపారు. ఎంపికైన విద్యార్థులకు పరిశ్రమ ప్రమాణాలకు అనుగుణంగా ప్రత్యేక శిక్షణ అందించి, ఉద్యోగాల్లో స్థిరపడేలా చేయనున్నట్లు వెల్లడించారు. ఈ సందర్భంగా కళాశాల చైర్మన్ కాటేపల్లి నవీన్ బాబు మాట్లాడుతూ, నేటి వేగంగా మారుతున్న ఐటీ రంగంలో విద్యార్థులు కేవలం అకాడమిక్ జ్ఞానంతోనే కాకుండా, పరిశ్రమకు అవసరమైన ప్రాక్టికల్ నైపుణ్యాలతో ముందుకు రావాల్సిన అవసరం ఉందన్నారు. కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ బత్తుల గోపాల్ మాట్లాడుతూ ప్రియదర్శిని ఇంజినీరింగ్ కళాశాల విద్యార్థులను సమగ్రంగా అభివృద్ధి చేసి, పరిశ్రమకు పూర్తిస్థాయిలో సిద్ధం చేయడమే మా సంస్థ ప్రధాన లక్ష్యమని, నేటి పోటీ ప్రపంచంలో విద్యార్థులు కేవలం అకాడమిక్ జ్ఞానం పొందడమే కాకుండా, పరిశ్రమకు అవసరమైన ప్రాక్టికల్ నాలెడ్జ్, టెక్నికల్ స్కిల్స్, సమస్య పరిష్కార సామర్థ్యం ప్రొఫెషనల్ నైపుణ్యాలు కూడా కలిగి ఉండాలని అన్నారు. మొత్తం 102 మంది విద్యార్థులు పాల్గొనగా 26 మంది విద్యార్థులు ఎంపికయ్యారని తెలిపారు. సావరిన్ ఐటీ సొల్యూషన్స్ అధ్యక్షుడు ప్రకాశ్ మాట్లాడుతూ ఖమ్మం కేంద్రంగా పనిచేస్తున్న సావరిన్ ఐటీ సొల్యూషన్స్ ఒక ప్రముఖ ఐటీ శిక్షణ సేవల సంస్థగా తనదైన గుర్తింపును సంపాదించుకుందని అన్నారు. ఈ కార్యక్రమంలో అకాడమిక్ డైరెక్టర్ అట్లూరి వెంకటరమణ , వివిధ విభాగాల అధిపతులు, అధ్యాపకులు, ట్రైనింగ్ ఎంప్లాయిమెంట్ ఆఫీసర్ మన్మోహన్ తివారి, ఫైనలియర్ విద్యార్థులు పాల్గొన్నారు.

# ముందస్తు అడ్మిషన్లు చేస్తున్న కార్పొరేట్ స్కూల్స్‌పై చర్యలు తీసుకోవాలి

**- డిఈఓకు పిడిఎస్‌యు వినతి**

**ఖమ్మం విద్యా విభాగం జనవరి 21, ప్రభాతవార్త:**

నిబంధనలు పాటించకుండా ముందస్తు అడ్మిషన్లు చేస్తున్న కార్పొరేట్, ప్రైవేట్ పాఠశాలలపై చర్యలు తీసుకోవాలని కోరుతూ ఖమ్మం జిల్లా పాఠశాల విద్యాశాఖ అధికారి చైతన్య జైని కి ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం పి డి ఎస్ యు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఖమ్మం జిల్లా అధ్యక్షులు గోకినపల్లి మస్తాన్ పాల్గొని మాట్లాడుతూ . ఖమ్మం జిల్లా వ్యాప్తంగా ఉన్న ప్రైవేటు, కార్పొరేట్ పాఠశాలలు ఎటువంటి నిబంధనలు పాటించకుండా అక్రమంగా ఇష్టారాజ్యంగా కొనసాగుతున్నాయన్నారు. ఇంకా 2025-26 విద్యా సంవత్సరం ముగియకముందే వచ్చే విద్యా సంవత్సరానికి 2026-27 సంబంధించిన అడ్మిషన్లను అక్రమంగా చేర్చుకుంటున్నారన్నారు. మాఫియా తరహాలో ప్రైవేట్ విద్యాసంస్థల యాజమాన్యాలు లక్షలాది రూపాయల ఫీజులను ముందస్తుగానే వసూలు చేస్తున్నాయన్నారు. బహాటంగానే బోర్డులు పెట్టి మరి అడ్మిషన్లు చేస్తున్న చర్యలు తీసుకోవలసిన అధికారులు చూసి చూడనట్టు వ్యవహరిస్తున్నారన్నారు. అదేవిధంగా అనేక పాఠశాలలు టెక్నో, ఈటెక్నో, ఒలంపియాడ్, జీనియస్, ఇంటర్నేషనల్ పేరుతో కొనసాగుతున్నాయి. ఇలాంటి తోక పేర్లతో కొనసాగవద్దని ఇదివరకే జీవో నెంబర్ 1, జీవో 100, విద్యా హక్కు చట్టం చెప్తున్నాయన్నారు. ఈ విద్యాసంస్థల్లో ఫీజులను నియంత్రణ చట్టం అమలు కావడం లేదు అన్నారు. క్వాలిఫైడ్ టీచర్స్, విద్యార్థుల సంఖ్య కనుగుణంగా మౌలిక వసతులు టీచింగ్, నాన్ టీచింగ్ సిబ్బంది లేరు. లక్షలాది రూపాయల ఫీజులను వసూలు చేస్తున్నా దానికి తగ్గట్టు విద్యార్థులకు వసతులు కల్పించడం లేదు. అదేవిధంగా విద్యాహక్కు చట్ట ప్రకారం 25 శాతం అడ్మిషన్లను పేద, బడుగు, బలహీన వర్గాల విద్యార్థులకు ఉచితంగా ఇవ్వాలి. కానీ అమలు చేయడం లేదని అన్నారు. నిబంధనలు పాటించకుండా ఇష్టారాజ్యంగా కొనసాగుతున్న ప్రైవేట్, కార్పొరేట్ పాఠశాలలపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పిడి ఎస్ యు జిల్లా కమిటీ సభ్యులు రాము శ్రీకాంత్ విశ్వంత్ డివిజన్ కమిటీ నాయకులు లక్ష్మీనారాయణ చందు కార్తీక్ సంతోష్ పాల్గొన్నారు..







# జాతీయ చెస్ పోటీలలో "హార్వెస్ట్" విద్యార్థికి సిల్వర్ మెడల్

**ఖమ్మం విద్యా విభాగం జనవరి 21, ప్రభాతవార్త:**



స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా వారి ఆధ్వర్యంలో ఝార్ఖండ్ రాష్ట్రంలోని రాంచిలో నిర్వహించిన జాతీయ స్థాయి బాలికల చదరంగ పోటీలకు (అండర్ 14) దేశవ్యాప్తంగా వివిధ రాష్ట్రాలనుండి అనేక మంది క్రీడాకారులు హాజరవగా, తెలంగాణ రాష్ట్రం నుండి పాల్గొన్న హార్వెస్ట్ విద్యార్థిని ఆళ్ళ హిమ శ్రీనిక మంచి ప్రదర్శన కనబరచి జాతీయ చదరంగ పోటీలలో సిల్వర్ మెడల్ను అందుకోవడం జరిగిందని హార్వెస్ట్ విద్యాసంస్థల కరస్పాండెంట్ పి.రవిమారుత్ , ప్రిన్సిపల్ ఆర్. పార్వతీ రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ రవిమారుత్ , ప్రిన్సిపల్ ఆర్.పార్వతీ రెడ్డిమాట్లాడుతూ తమ పాఠశాల విద్యార్థినీ, విద్యార్థులకు ప్రతీరోజు క్రమం తప్పకుండా చదరంగ పోటీలతో పాటు వివిధ రకాల క్రీడాంశాలను నేర్పించడం జరుగుతుందని, ఆత్మవిశ్వాసాన్ని పెంపొందించేందుకు వివిధ పోటీలలో శిక్షణనిస్తూ దేశంలోని ఏ ప్రాంతంలో పోటీలు నిర్వహించినా తమ విద్యార్థినీ, విద్యార్థులు పాల్గొంటూ బహుమతులను, సర్టిఫికెట్లను పొందడం గర్వకారణమన్నారు. శిక్షణ ఇచ్చిన కోచ్ సుబ్బారావు, హుస్సేన్ ను ప్రత్యేకంగా అభినందించారు.

# వన్యప్రాణుల గణన కార్యక్రమంలో పాల్గొన్న రేంజర్ ఎల్లయ్య

**– ఎం స్ట్రిప్స్ ఎకలాజికల్ యాప్లో జంతువుల వివరాలు నమోదు**

అన్నపురెడ్డిపల్లి, జనవరి 21, ప్రభాతవార్త: తెలంగాణ అటవీశాఖ ఇటీవల చేపట్టిన వన్యప్రాణుల గణన కార్యక్రమంలో భాగంగా చంద్రుగొండ రేంజ్ పరిధిలోని అన్నపురెడ్డిపల్లి సెక్షన్ పెంట్లం అటవీ ప్రాంతంలో(ఫారెస్ట్ బీట్) అఖిల భారత పులులు అంచనా(అల్ ఇండియా టైగర్ ఎస్టిమేషన్)సర్వే కార్యక్రమంను బుధవారం నిర్వహించారు. అటవీ ప్రాంతంలో జరిగిన సర్వే కార్యక్రమంలో చంద్రుగొండ రేంజర్ చాట్ల ఎల్లయ్య పాల్గొన్నారు. అటవీ జంతువులు గణన కార్యక్రమం జనవరి 25వ తేదీ వరకు జరుగుతుందని. అధికారులు తెలియజేశారు. జంతువుల పాదముద్రలు, వెంట్రుకలు, విసర్జనాలు, చెట్లపై గీతలు వంటి గుర్తులను గుర్తించి. ఎం స్ట్రిప్స్ ఎకలాజికల్ యాప్లో (వన్య జీవుల పర్యవేక్షణ వ్యవస్థ సమగ్ర రక్షణ, పర్యావరణ స్థితి వివరాల నమోదు వాడే యాప్) నమోదు చేస్తారని తెలిపారు. ఈ కార్యక్రమంలో పెంట్లం ఫారెస్ట్ బీట్ ఆఫీసర్ నరసింహా, వాలంటీర్ సంతోష్, బేస్ క్యాంప్ సిబ్బంది మల్లేష్ ఉన్నారు.



# అన్నింటా అభివృద్దే కీలకం

**- అన్ని రకాల అభివృద్ధి పనులు వేగంగా పూర్తి అయ్యేలా చర్యలు తీసుకోవాలి**

**- పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు**

మణుగూరు, ప్రభాతవార్త, జనవరి 21:

అన్నింటా అభివృద్ధి కీలకమని, పినపాక నియోజకవర్గం లో అన్ని రకాల అభివృద్ధి పనులు వేగవంతంగా పూర్తి అయ్యేలా చర్యలు తీసుకోవాలని ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు అన్నారు. ఆయన బుధవారం మణుగూరు ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయం ప్రజా భవన్ నందు పినపాక నియోజకవర్గ స్థాయి అన్ని శాఖల అధికారులతో విస్తృత సమీక్ష సమావేశం నిర్వహించారు. ఆయన తొలుత పీఆర్, ఐటీడీఏ, ఆర్‌డబ్ల్యూఎస్, విద్యుత్, టీజీఎస్‌ఈడబ్ల్యూ, వైద్య ఆరోగ్య, విద్యా శాఖల అధికారులతో పాటు సీడీపీఓలు, సూపర్వైజర్లు, అలాగే అన్ని పీహెచ్‌సీ డాక్టర్లు తో పినపాక నియోజకవర్గ అభివృద్ధికి సంబంధించి శాఖల వారీగా ఉన్న సమస్యలు,



అవసరమైన నిధులు, చేపట్టాల్సిన పనులపై వివరాలు అడిగి తెలుసుకున్నారు. ముఖ్యంగా పాఠశాలలు, కళాశాలలు, హాస్టళ్లు, అంగన్వాడీ కేంద్రాలకు కావాల్సిన మౌలిక సదుపాయాలు, త్రాగునీటి సమస్యలు, విద్యుత్ మరమ్మతులు, కొత్త భవనాల అవసరం, రోడ్లు తదితర అంశాలపై సమీక్ష జరిపారు. అనంతరం ఆయన మాట్లాడుతూ నియోజకవర్గ ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా అభివృద్ధి పనులు వేగవంతంగా పూర్తి చేయాలన్నారు. మరింత అభివృద్ధి కోసం అవసరమైన నిధులను ప్రభుత్వ నుండి తీసుకొస్తానని ఆయన తెలిపారు.




# మంచినీటి సమస్య పరిష్కరించిన ప్రజాప్రతినిధులు

పినపాక, ప్రభాతవార్త, జనవరి 21:



మండల పరిధిలోని సింగిరెడ్డిపల్లి గ్రామపంచాయతీ మొద్దులగూడెం గ్రామంలో స్థానిక ప్రజలు ఎదుర్కొంటున్న మంచినిటీ సమస్యను నూతనంగా ఎన్నికైన ప్రజాప్రతినిధులు పరిష్కరించి నల్లాను ప్రారంభించారు. సిపిఎం పార్టీ మండల సీనియర్ నాయకులు దడిగల వెంకన్న ఇంటి వద్ద నల్లాను వార్డు సభ్యుడు బొగ్గం శంకర్ బుధవారం ప్రారంభించారు. గ్రామ ప్రజలకు తాగునీటి సమస్య పరిష్కారంలో ఇది కీలకంగా ఉపయోగపడుతుందని ఈ సందర్భంగా నాయకులు తెలిపారు. వేసవి కాలంలో నీటి ఎద్దడి ఎదుర్కొనే గ్రామస్తులకు నల్లా వలన తాగునీరు అందుబాటులోకి రానుందని అన్నారు. బొగ్గం శంకర్ మాట్లాడుతూ గ్రామ అభివృద్ధే లక్ష్యంగా ప్రజాప్రతినిధులు నిరంతరం పనిచేయాలని అన్నారు. ప్రతి ఇంటికి తాగునీరు అందించాలనే సంకల్పంతో ఇటువంటి అభివృద్ధి కార్యక్రమాలు చేపడుతున్నామని తెలిపారు. ప్రజల అవసరాలను గుర్తించి, వాటి పరిష్కారానికి కృషి చేయడమే తమ బాధ్యత అని పేర్కొన్నారు. కార్యక్రమంలో సిపిఎం పార్టీ స్థానిక నాయకులు, కార్యకర్తలు, గ్రామస్తులు పాల్గొన్నారు.

# వన్యప్రాణుల గణనకు శ్రీకారం

**- మాంసాహార-శాఖాహార జంతువుల లెక్కింపు ప్రారంభం**

అశ్వాపురం, ప్రభాతవార్త జనవరి 21:

మణుగూరు సబ్ డివిజన్ పరిధిలోని అశ్వాపురం అటవీ రేంజ్‌లో వన్యప్రాణుల గణన కార్యక్రమం ప్రారంభమైంది. ఈ గణనలో భాగంగా మాంసాహార మరియు శాఖాహార జంతువుల సంఖ్యను ఖచ్చితంగా లెక్కించనున్నారు. ఈ నెల 25వ తేదీ వరకు ఈ గణన కొనసాగనుంది. అశ్వాపురం రేంజ్ పరిధిలోని పలు బీట్లల్లో అటవీ శాఖ సిబ్బంది సర్వే చేపడుతున్నారు. రోజుకు సుమారు ఐదు కిలోమీటర్ల పరిధిలో అడవుల్లో సంచరిస్తూ, వన్యప్రాణుల పాదముద్రలను పరిశీలించి, జంతువుల కదలికలు, జాడలు, ఉనికిని గుర్తించి గణాంకాలను నమోదు చేయనున్నారు. ఈ వన్యప్రాణుల గణన ద్వారా అడవుల్లో జీవవైవిధ్య




పరిస్థితిని అంచనా వేయడంతో పాటు, వన్యప్రాణుల సంరక్షణకు అవసరమైన చర్యలు చేపట్టేందుకు ఉపయోగపడుతుందని అటవీ అధికారులు తెలిపారు. మాంసాహార–శాఖాహార జంతువుల సమతుల్యతను తెలుసుకోవడంలో ఈ గణన కీలకంగా మారనుందని పేర్కొన్నారు.

# ఆశ్రమ పాఠశాలలో సిసి రోడ్డుకు శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే పాయం

**మణుగూరు, ప్రభాతవార్త, జనవరి 21 :** పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు బుధవారం మణుగూరు మండలం కేంద్రం లోని గిరిజన ఆశ్రమ పాఠశాలలో రూ.5 లక్షల అంచనా వ్యయంతో నిర్మాణం చేపట్టనున్న సిసి రోడ్డు కి శంకుస్థాపన నిర్వహించారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ నరేష్, ఎంపీవో వెంకటేశ్వర్లు, ఐటిడిఎ ఈఈ మధుకర్, ఏఈ ఐవిఎన్ ప్రసాద్, మున్సిపల్ కమిషనర్ ప్రసాద్, ప్రధానోపాధ్యాయురాలు మహాలక్ష్మి, మండల కాంగ్రెస్ అధ్యక్షులు పిరినాకి నవీన్, శివ సైదులు, రహీం పాషా, తరుణ్ రెడ్డి, గాండ్ల సురేష్, కోటుం మనోజ్ కుమార్, గోరంట్ల కనకయ్య, కోలపిన్ని మానస, కృష్ణవేణి, శ్వేతన్ , పాషా, పి. రాజు , జివి, కుర్రం రవి, బానోత్ లక్ష్మణ్, పాతూరి వెంకన్న, గోగినేని



వరలక్ష్మి, రామ్ రెడ్డి, ముఖ్య నాయకులు, పార్టీ కార్యకర్తలు, గ్రామస్థులు తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# నేరాల నియంత్రణలో భాగమే కార్డెన్ సెర్చ్

**- మణుగూరు డీఎస్పీ వి. రవీంద్రారెడ్డి**

మణుగూరు, ప్రభాతవార్త, జనవరి 21 :




సమాజంలో నానాటికి పెరిగిపోతున్న నేరాల నియంత్రణలో భాగంగా ప్రజలు అప్రమత్తం చేసేందుకు గ్రామాలల్లో కార్డెన్ సెర్చ్ నిర్వహిస్తున్నట్లు మణుగూరు డిఎస్పి వి రవీంద్రారెడ్డి తెలిపారు. ఆయన మణుగూరు పోలీస్ శాఖ ఆధ్వర్యంలో బుధవారం మణుగూరు పట్టణంలోని శేష గిరి నగర్ నందు నిర్వహించిన కార్డెన్ చర్చ్ లో పాల్గొని మాట్లాడారు. ప్రజలను అప్రమత్తం చేసేందుకే కార్డెన్ సెర్చ్ ముఖ్య ఉద్దేశం అని అన్నారు. ప్రజల వద్ద కొన్ని సమస్యలు తెలుసుకున్నాం, తప్పకుండా చర్యలు తీసుకోవడమే కాకుండా ఈ ప్రాంతంలో పెట్రోలింగ్ పెంచుతామని అన్నారు. అదే కాకుండా ఈ సందర్భంగా 41 ద్విచక్ర వాహనాలు సీజ్ చేసి న్నట్లు, అలాగే మూడు బెల్ట్ షాపుల పైన రైడ్ చేసినట్లు తెలిపారు. ఎవరైనా అనుమానిత వ్యక్తులు సంచరిస్తే పోలీస్ కి సమాచారం ఇవ్వాలని అన్నారు. ప్రజలకు సీసీ కెమెరాల ఆవశ్యకత, సైబర్ క్రైం, గ్రామాల్లోకి వచ్చే అనుమానిత వ్యక్తుల విషయంలో అవగాహన కల్పించారు. సైబర్ క్రైమ్ బాధితులు 1930 టోల్ ఫ్రీ నెంబర్‌ను వినియోగించుకోవాలని సూచించారు. ప్రజలు ఐక్యమత్యంగా ఉంటూ శాంతియుతంగా మెలగాలని, అప్పుడే గ్రామాలు అభివృద్ధి చెందుతాయని పేర్కొన్నారు. జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఆదేశాల మేరకు కమ్యూనిటీ కాంటాక్ట్ ప్రోగ్రాం నిర్వహించినట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో సిఐ పాటి



నాగబాబు, ఎస్సైలు నగేష్ కుమార్, శ్రావణ్ కుమార్, సురేష్, పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# సిఎంపీఫ్ ఆఫీసును కొత్తగూడెంలోనే ఉంచాలి

**- మణుగూరు ఏరియా హెచ్ఎంఎస్ వైస్ ప్రెసిడెంట్ కోడిపల్లి శ్రీలత**

మణుగూరు ప్రభాతవార్త జనవరి 21:



సిఎంపీఫ్ ఆఫీసు ను కొత్తగూడెం లోనే ఉంచాలని మణుగూరు ఏరియా హెచ్ఎంఎస్ వైస్ ప్రెసిడెంట్ కోడిపల్లి శ్రీలత అన్నారు. ఆమె బుధవారం విలేకరుల తో మాట్లాడారు. సింగరేణి సంస్థ లీజు లో ఉన్న కొత్త గూడెం కార్యాలయం స్థలం ను సింగరేణి యాజమాన్యం రాష్ట్ర ప్రభుత్వం కు స్వాధీనం చేసిన తర్వాత సిఎంపీఫ్ సిబ్బంది తన కార్యాలయం ను ఖమ్మం కు తరలించే ప్రయత్నం చేస్తున్నారని అన్నారు. గత కొన్ని సంవత్స రాలుగా కార్యాలయం కొత్తగూడెం లో ఉంటూ కొత్తగూడెం ,సత్తుపల్లి ఇల్లందు, మణుగూరు ఏరియా లు, సింగరేణి ప్రధాన కార్యాలయం ఉద్యోగుల కు నిరంతరం అందరికీ అందుబాటులో ఉంటుందని అన్నారు. సిఎంపీఫ్ కార్యాలయన్నీ వేరే చోటకు మార్చాలనే ప్రయత్నాన్ని విరమించు కావాలన్నారు. గతంలో హైద్రాబాద్ లో ఉన్న కార్యాలయంను సింగరేణి కార్మికుల కు అందుబాటులో ఉండాలని కార్మిక సంఘాల పోరాటాల ఫలితంగానే గోదావరి ఖని, కొత్త గూడెం లో ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. సిఎంపీఫ్ కార్యకలాపాలను కొత్తగూడెం లోనే నిర్వహించాలని సింగరేణి మైనర్స్ అండ్ ఇంజనీరింగ్ వర్కర్స్ యూనియన్ హెచ్ ఎం ఎస్ తరుపున డిమాండ్ చేస్తున్నట్లు ఆమె తెలిపారు.

# ఘనంగా ప్రారంభమైన రాధిక స్కూల్ వార్షిక క్రీడలు

**- విద్యర్థులు క్రీడలలో సైతం రాణించాలి: ఎస్సై సురేష్**

పినపాక, ప్రభాతవార్త, జనవరి 21:

మండల పరిధిలోని ఏడూళ్ళ బయ్యారం క్రాస్ రోడ్ లో గల రాధిక పాఠశాల నందు బుధవారం ఘనంగా వార్షికోత్సవ క్రీడలు ప్రారంభమయ్యాయి. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఏడూళ్ళ బయ్యారం ఎస్సై పి సురేష్ పాల్గొన్నారు. పాఠశాల విద్యార్థులు ఆయనకు కవాతు తో ఘనంగా స్వాగతం పలికారు. అనంతరం క్రీడాకారులు ముఖ్య అతిథికి గౌరవ వందనం సమర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు చదువుతోపాటు క్రీడల్లో సైతం రాణించాలని అన్నారు. క్రీడలు మానసిక ఒత్తిడి తగ్గించి ఉల్లాసంగా ఉత్సాహంగా ఉండేందుకు ఉపయోగపడతాయని తెలిపారు. విద్యార్థులు క్రమశిక్షణతో ఉండి తమ



గురువులను గౌరవించాలని సూచించారు. అనంతరం రాధిక స్కూల్ వార్షికోత్సవ 2026 క్రీడలను పాఠశాల యాజమాన్యంతో కలిసి ప్రారంభించారు. కార్యక్రమంలో రాధిక విద్యాసంస్థల చైర్మన్ గంగిరెడ్డి మధుసూదన్ రెడ్డి డైరెక్టర్స్ చింతకుంట జయసింహా రెడ్డి, సంపత్ రెడ్డి, కళాశాల ప్రిన్సిపాల్ నిరోషా, పాఠశాల ప్రిన్సిపాల్ సాజీమన్ వర్మ, ఇంచార్జ్ హిమబిందు, పిఈటీ మహేష్, ఉపాధ్యాయులు, సిబ్బంది పాల్గొన్నారు.

# లేబర్ కోడ్‌లను రద్దు చేయాలి

**- సింగరేణిని కాపాడుకోవాలి**

**- బొగ్గు గనుల రక్షణకు పోరాటం..**

**- ఈనెల 24న కొత్తగూడెంలో జిఎల్‌బికేఎస్ ధర్నా**

ఇల్లందు అర్బన్, జనవరి 21, ప్రభాతవార్త:

కేంద్రంలోని మోడీ ప్రభుత్వం తీసుకొచ్చిన నాలుగు లేబర్ కోడ్‌లు కార్మికులను కట్టుబానిసలుగా మార్చేలా ఉన్నాయని, వాటిని తక్షణమే రద్దు చేయాలని గోదావరి లోయ బొగ్గు గని కార్మిక సంఘం (జిఎల్‌బికేఎస్) జనరల్ సెక్రటరీ జె. సీతారామయ్య డిమాండ్ చేశారు. సింగరేణి బొగ్గు గనులను రక్షి ంచడం, కార్మిక హక్కుల సాధన కోసం ఈ నెల 24న కొత్తగూడెంలోని సింగరేణి హెడ్ ఆఫీస్ వద్ద ధర్నా నిర్వహిస్తామని ఆయన ప్రకటించారు. ఈ ధర్నాను విజయవంతం చేయాలని కార్మిక వర్గానికి విజ్ఞప్తి చేశారు. బుధవారం ఇల్లందులోని ఐఎఫ్టియు కార్యాలయంలో కొప్పుల శ్రీనివాస్ అధ్యక్షతన జరిగిన జిఎల్‌బికేఎస్ బ్రాంచ్ కమిటీ సమావేశంలో సీతారామయ్యమాట్లాడుతూ.గతంలో ఉన్న 29 కార్మిక చట్టాలను రద్దు చేసి, కార్పొరేట్ సంస్థల ప్రయోజనాల కోసమే నాలుగు లేబర్ కోడ్‌లు తీసుకొచ్చారని తీవ్రంగా మండిపడ్డారు. ఈ చట్టాల వల్ల కార్మికులకు కనీస హక్కులు, సౌకర్యాలు కరువవుతాయని, యాజమాన్యాల



దోపిడీకి అడ్డంకులు తొలగిపోతాయని ఆందోళన వ్యక్తం చేశారు. కార్మిక వర్గ మనుగడ కోసం ఈ నల్ల చట్టాలను రద్దు చేయాల్సిందేనని స్పష్టం చేశారు. సింగరేణికి జన్మనిచ్చిన ఇల్లందు, మణుగూరు, కొత్తగూడెం ఏరియాల్లోని బొగ్గు గనులను వేలం వేయడం సంస్థ మనుగడకు పెను ప్రమాదమని హెచ్చరించారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల పారిశ్రామిక వ్యతిరేక విధానాల వల్ల కొత్త గనులు రాకపోగా, ఉన్న గనులుమూతపడుతున్నాయని, కాంట్రాక్ట్ కార్మికులు ఉపాధి కోల్పోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. అదనంగా, జనవరి 22న హైదరాబాద్‌లో రాష్ట్రవ్యాప్త కార్యక్రమాలు, జనవరి 24న కొత్తగూడెం హెడ్ ఆఫీస్ వద్ద ధర్నా, ఫిబ్రవరి 12న దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెకు సన్నాహకంగాకార్మికులందరూ ఐక్యంగా పోరాడాలని, సింగరేణిని కాపాడుకోవడానికి సిద్ధంగా ఉండాలనిపిలుపునిచ్చారు. ఈ సమావేశంలో జిఎల్‌బికేఎస్ బ్రాంచ్ కార్యదర్శి కొప్పుల శ్రీనివాస్, నాయకులు బయ్యా వరప్రసాద్, కొండపల్లి శ్రీనివాస్, పోషం బాబు, ఐఎఫ్టియు జిల్లా అధ్యక్షులు కే.సారంగపాణి, సహాయ కార్యదర్శి రాసుద్దీన్ తదితరులు పాల్గొన్నారు.




## ఇల్లెందు, గుండాల, టేకులపల్లి

## టేకులపల్లి సర్పంచ్ ను అభినందించిన వద్దిరాజు రవిచంద్ర

టేకులపల్లి జనవరి 21 ప్రభాతవార్త :



మున్సిపల్ ఎన్నికల ప్రచారంలో భాగంగా కొత్తగూడెం నుంచి ఇల్లందు వెళుతున్న మార్గమధ్యంలో టేకులపల్లి గ్రామపంచాయతీ కార్యాలయాన్ని సందర్శించిన రాజ్యసభ ఎంపీ వద్దిరాజు రవిచంద్ర టేకులపల్లి సర్పంచ్ గా ఎన్నికైన బోడ బాలు నాయక్ ను అభినందించి సర్పంచ్ కోరిక మేరకు గ్రామ పంచాయితీ అభివృద్ధి కొరకు 25 లక్షల గ్రాండ్ మంజూరు చేశారు త్రాగునీరు డ్రైనేజ్ వ్యవస్థ అభివృద్ధి కొరకు ఈ గ్రాంట్ ను కేటాయించారు.

## సింగరేణిని నిలువునా ముంచుతున్న కాంగ్రెస్..

**- ఇల్లందులో బీఆర్ఎస్ గర్జన**

**- కేటీఆర్ పిలుపుతో కదిలిన గులాబీ శ్రేణులు..**

**- తెలంగాణ తల్లి విగ్రహం వద్ద ధర్నా**

**- నైని బ్లాక్ టెండర్లలో "బంధుప్రీతి"..**

**- నిబంధనలు మార్చి దోపిడీ**

**- టీబీజీకేఎస్ నేతల ధ్వజం**

**- అప్పులు చేస్తే తప్ప జీతాలివ్వలేని స్థితికి సంస్థ దిగజారిందని ఆవేదన**

ఇల్లందు, జనవరి 21, ప్రభాతవార్త:





ఒకప్పుడు లాభాలతో అలరారి "నల్ల బంగారు గని"గా పేరుగాంచిన సింగరేణి సంస్థ నేడు కాంగ్రెస్ పాలకుల చేతిలో చెదపురుగు పట్టినట్లుగా మారిందని బీఆర్ఎస్ నాయకులు మండిపడ్డారు. బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పిలుపు మేరకు బుధవారం ఇల్లందులో టీబీజీకేఎస్ ఆధ్వర్యంలో భారీ నిరసన ప్రదర్శన నిర్వహించారు. పట్టణంలోని తెలంగాణ తల్లి విగ్రహం వద్ద బీఆర్ఎస్ శ్రేణులు బైఠాయించి ప్రభుత్వంపై నిప్పులు చెరిగారు.టెండర్ల వెనుక భారీ కుంభకోణం?ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ వ్యవస్థాపక నాయకులు దిండిగల రాజేందర్, టీబీజీకేఎస్ డిప్యూటీ జనరల్ సెక్రెటరీ రంగనాధ్, వైస్ ప్రెసిడెంట్ మొహమ్మద్ జాఫర్, పట్టణ అధ్యక్షుడు జబ్బార్ ప్రసంగిస్తూ.. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక సింగరేణిని ఏటీఎంలా వాడుకుంటోందని ఆరోపించారు. ముఖ్యంగా నైని బ్లాక్ టెండర్లలో తమ బంధువులకు మేలు చేసేలా 'సైట్ విజిట్' అనే కొత్త నిబంధన తెచ్చి ఇతర సంస్థలను భయభ్రాంతులకు గురిచేస్తున్నారని విమర్శించారు. పారదర్శకతను తుంగలో తొక్కి సింగరేణి ప్రతిష్టను ప్రపంచవ్యాప్తంగా దిగజార్చుతున్నారని వారు ఆగ్రహం వ్యక్తం చేశారు.అటకెక్కిన హామీలు ఆందోళనలో అధికారులుసింగరేణి అధికారులకు రావాల్సిన పి.ఆర్.పి ని కమిషన్లు ఇస్తేనే విడుదల చేస్తామనే స్థాయికి పైస్థాయి ఒత్తిళ్లు ఉన్నాయని, అందుకే గత రెండేళ్లుగా అవి పెండింగ్‌లో ఉన్నాయని నేతలు పేర్కొన్నారు. వారసత్వ ఉద్యోగాల (డిపెండెంట్ రైట్స్) అంశం మళ్ళీ గందరగోళంలో పడిందని కార్మికులు ఆందోళన చెందుతున్నారు. కార్మికులకు ఇస్తామన్న ఐటి మాఫీ అడ్రస్ లేకుండా పోయిందని ఎద్దేవా చేశారు.కార్మికుల సొంతింటి కల కలగానే మిగిలిపోయిందని ఆవేదన వ్యక్తం చేశారు.ప్రభుత్వంపై పోరు తప్పదుసింగరేణిలో జరుగుతున్న అవినీతిని కార్మికులు, అధికారులు గమనిస్తున్నారని, రాబోయే రోజుల్లో ప్రభుత్వంపై పోరాటం మరింత ఉధృతం చేస్తామని నాయకులు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో భూక్య. దళిత సింగ్ నాయక్, లక్కినేని సురేందర్, పరుచూరి వెంకటేశ్వర్లు, అబ్దుల్ నబీ, బావ సింగ్, రంగనాథ్, తదితరులు పాల్గొన్నారు.

## సీఎం కప్ క్రీడలు ప్రారంభం

టేకులపల్లి జనవరి 21 ప్రభాతవార్త :



టేకులపల్లి మండలం గంగారం ఆశ్రమ పాఠశాలలో సీఎం కప్ సీజన్ 2 లో కోకో, కబడ్డీ, వాలీబాల్ ఆటల పోటీలు ప్రారంభమయ్యాయి.ఈ కార్యక్రమాన్ని గంగారం క్లస్టర్ సీఎం కప్ చైర్మన్ గంగారం సర్పంచ్ ఇర్ప రుక్మిణి, కిష్టారం సర్పంచ్ కోర్సా రామకృష్ణ ప్రారంభించారు.ఈ సందర్భంగా పాఠశాల ఇంచార్జి హెచ్ ఎం బి. వాల్య, బి. వెంకటేశ్వర్లు, పీడీలు సీత, బి. ఖస్న, మొతీలాల్, పాఠశాల సిబ్బంది, గ్రామ సెక్రటరీలు కోరం అనిల్ కుమార్, ఎం. సతీష్, గ్రామ పెద్దలు జోగ రామనాధం, ప్రవీణ్ కుమార్, పాయం అబ్బయ్య, జోగ సుమన్ పాల్గొన్నారు. విద్యార్థులలో క్రీడల ద్వారా శారీనిక దృఢత్వం క్రమశిక్షణ పెరుగుతాయని నిర్వాహకులు తెలిపారు.

## నర్సాపురం సమ్మక్క, సారలమ్మల జాతర ప్రారంభం

**- దేవతలను దర్శించుకున్న రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర**

జూలూరుపాడు, ప్రభాతవార్త, జనవరి 21:





మండల పరిధిలోని పడమట నర్సాపురంలో కొలువుదీరి ఉన్న శ్రీ సమ్మక్క, సారలమ్మ జాతర బుధవారం అత్యంత వైభవంగా ప్రారంభమైంది. ఆదివాసీ ఆచార సాంప్రదాయాల రీతిన తొలి రోజు పూజా కార్యక్రమాలను నిర్వహించారు. గుట్టపై నుంచి పుట్ట బంగారాన్ని తీసుకొచ్చి సమ్మక్క, సారలమ్మ గద్దెలపై ప్రధాన పూజారులు కట్రం నరసింహారావు, కిన్నెర అంజిబాబు, బచ్చల నాగరాజు చేతుల మీదుగా ప్రతిష్టించారు. ఉదయం జూలూరుపాడు పోలీస్ సబ్ ఇన్స్పెక్టర్ బాదావత్ రవి జాతర కార్యక్రమాన్ని ప్రారంభించారు. జాతర తొలి రోజు ఉదయం నుంచే మండలంలోని పలు గ్రామాలకు చెందిన భక్తులు అధిక సంఖ్యలో హాజరై గద్దెల వద్ద ప్రత్యేక పూజలు చేశారు. జాతర సందర్భంగా పలు రకాల దుకాణాలు వెలిశాయి. భక్తుల రద్దీని దృష్టిలో పెట్టుకొని అవసరమైన తాగునీరు, విద్యుత్ దీపాలను కమిటీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేశారు. వనదేవతల జాతర సందర్భంగా సమ్మక్క, సారలమ్మ గద్దెలతో పాటు ఆ ప్రాంగణాన్ని రంగురంగుల విద్యుత్ దీపాలతో సుందరీకరణ చేశారు. బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు, రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు రేగా కాంతారావులు వనదేవతలను దర్శించుకున్నారు. ఈ సందర్భంగా రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్రకు సాంప్రదాయ కొమ్ము నృత్యంతో ఘన స్వాగతం పలికారు. బీఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకులు యల్లంకి సత్యనారాయణ, బేబీ దంపతులు సమ్మక్క సారలమ్మ గద్దెల వద్ద అమ్మవార్లను దర్శించుకుని పూజలు చేశారు. బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు యదళ్లపల్లి వీరభద్రం, వైరా నియోజకవర్గ నాయకులు లకావత్ గిరిబాబు, మాజీ సర్పంచ్ కట్రం మోహన్ రావు, బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు చాపలమడుగు రామ్మూర్తి, పోతురాజు రామారావు, మద్దిశెట్టి ప్రకాష్, తాళ్లూరి రామారావు, ఇల్లంగి తిరుపతి, పదిమల రాంబాబు పలువురు నాయకులు పూజా కార్యక్రమాల్లో పాల్గొన్నారు.




## మండలంలో పులి సంచారం
## కావిడగుండ్లలో పర్యటించిన పోలీస్‌లు
## ప్రజలు అప్రమత్తంగా ఉండాలని హెచ్చరిక



**అశ్వారావుపేట రూరల్, జనవరి 21 ప్రభాతవార్త:**

అశ్వరావుపేట మండలంలోని కావడిగుండ్ల చుట్టుపక్కల గ్రామ ప్రాంతాల్లో పులి సంచారం ఆందోళన కలిగిస్తుంది. ఈ క్రమంలో స్థానికులు భయాందోళనకు గురవుతున్నారు. ఈ క్రమంలో బుధవారం మంలంలోని కావిడగుండ్ల ప్రాంతంల పోలీస్‌లు పర్యటించారు. గ్రామ సమీప అటవీ ప్రాంతంలో పులి ఆవుల పై దాడ చేసినట్లు, పులి అడుగుజాడలు గుర్తించినట్లు అధికారులు తెలిపారు. ఈ నేపథ్యంలో ప్రజలు అత్యంత అప్రమత్తంగా ఉండాలని ముఖ్యంగా రాత్రి వేళల్లోఒంటరిగా బయటకు రావద్దని ఎసఐ యయాతి రాజు సూచించారు. పశువులను మేతకుతీసుకెళ్లే సమయంలో జాగ్రత్తలు పాటించాలని, అటవీ ప్రాంతాలకు సమీపంలోనివసించే వారు అవసరం లేకుండా బయటకు వెళ్లవద్దని హెచ్చరించారు. అటవీ శాఖ అధికారులకు సమాచారం అందించగా పులి కదలికలపై నిఘా పెంచినట్లు తెలిపారు. ఏదైనా అనుమానాస్పద కదలికలు కనిపిస్తే వెంటనే పోలీసులకు లేదా అటవీ శాఖ అధికారులకు తెలియజేయాలని సూచించారు.

## పోటా పోటీగా సాగిన వాలీబాల్ టోర్నమెంట్



**దమ్మపేట, జనవరి 21 ప్రభాతవార్త:**

దమ్మపేట మండల పరిధిలోని గోపాలపురం గ్రామంలో గోపాలపురం, గుర్వాయిగూడెం, జమేధారు బంజరు గ్రామాల యూత్ ఆధ్వర్యంలో జరిగిన నాలుగు(4) జిల్లాల స్థాయి వాలీబాల్ టోర్నమెంట్ పోటా పోటీగా జరిగింది. మూడు రోజుల పాటు నిర్వహించిన ఈ టోర్నమెంట్‌కు ఎక్కువ టీమ్‌లు హాజరు కావడంతో రాత్రి 10గంటల వరకూ నువ్వా నేనా అన్నట్లుగా జట్ల మధ్య పోటీలు జరిగాయి. కాగా ఈ పోటీల్లో ప్రథమ బహుమతి రూ.25వేలను గుండుపట్టువారిగూడెం జట్టు, ద్వితీయ బహుమతి రూ.20వేలు మారప్పగూడెం టీమ్, త తీయ బహుమతి పెద్దగొల్లగూడెం రూ.15వేలతో పాటు ఇతర స్థానాలకు దాతల సహకారంతో బహుమతులను అందజేశారు. ఈ కార్యక్రమంలో బిఆరఎస్‌నాయకులు సోయం వీరభద్రం, మాజీ ఉప సర్పంచ్ దారా యుగంధర్, మాజీ వైస్ ఎంపిపి దారా మల్లిఖార్జునరావు, రావుల శ్రీనివాసరావు, ఈశ్వరప్రగడ నాగభూషణం, ఆంగోతు శ్రీనివాసరావు, యార్లగడ్డ శ్రీను, పాశం ప్రసాద్, యూత్ కమిటీ నిర్వాహకులు, క్రీడాకారులు తదితరులు పాల్గొన్నారు.

## కేంద్ర విధానాలను నిరశిస్తూ ఫిబ్రవరి 12న దేశవ్యాప్త సమ్మె



**అశ్వారావుపేట రూరల్, జనవరి 21 ప్రభాతవార్త:**

మోడీ సర్కార్ అనుసరిస్తున్న ప్రజా కార్మిక రైతు వ్యతిరేక విధానాలనునిరసిస్తూ ఫిబ్రవరి 12న కేంద్ర కార్మిక సంఘాల ఆధ్వర్యంలో దేశవ్యాప్తసార్వత్రిక సమ్మె చేస్తున్నట్టు సిఐటియు జిల్లా ఉపాధ్యక్షుడు పిట్టలఅర్జున్ అన్నారు. బుధవారం సిఐటియు మండల కమిటీ సమావేశం ముడియం సీత అధ్యక్షతన స్థానిక సుందరయ్య భవన్లో జరిగింది. ఈ సందర్భంగా అర్జున్ మాట్లాడుతూ లేబర్ కోడ్ లు అమలు జరిగితే యూనియన్లు పెట్టుకునే హక్కు సమ్మె చేసే హక్కులపై తీవ్రమైన దాడి జరుగుతుందని వెంటనే లేబర్ కోడులను వెనక్కి తీసుకోవాలని అన్నారు. లేబర్ కోడ్ లను కేరళ ప్రభుత్వం అమలు చేయమంటూ ప్రకటించిందని అదే తరహాలో తెలంగాణ లో రేవంత్ రెడ్డి ప్రభుత్వం కూడా ప్రకటించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిఐటియు మండల కన్వీనర్ కేసుపాక, నరసింహారావు, నన్ని, పార్వతి, సారమ్మ, భాగ్యలక్ష్మి, జానకమ్మ, కనక తదితరులు పాల్గొన్నారు.

## పెట్టుబడిదారులకు అనుకూలంగా వ్యవహరిస్తున్న కేంద్రం



**అశ్వారావుపేట అర్బన్ జనవరి 21 ప్రభాతవార్త**

నరేంద్ర మోడీ నేతృత్వం లో నడుస్తున్న కేంద్రప్రభుత్వం మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకాన్ని మార్చి తనకు అనుకూలం అయిన పెట్టుబడిదారులకు అనుకూలంగా వ్యవహరిస్తుందని వ్యవసాయ కార్మిక సంఘం ప్రధాన కార్యదర్శి బి.వెంకట్ అన్నారు. స్థానిక సిపిఎం అనుబంధ ప్రజాసంఘాల కార్యాలయం లో విలేఖర్లతో మాట్లాడారు. ఎన్నో పోరాటాలు చేసి రూపొందించుకున్న చట్టాలను,హక్కులను కాల రాసి కోడ్ లు చేయడం అంటే కార్మికులను పారిశ్రామిక వేత్తలకు బానిసలను చేయడంమేనని ఆయన వాపోయారు. బీజేపీ కంటే ముందు ప్రభుత్వాలు పేదలు, కార్మికుల చట్టాలు, హక్కులను కనీసం గుర్తించాయని కానీ మోడీ ప్రభుత్వం నియంతలా వ్యవహరిస్తుందని అన్నారు. ఉపాధి పథకం మార్పు, సీడ్ చట్టం,విద్యుత్ సవరణలు నేడు దేశ ప్రజానీకానికి సవాల్ గా మారాయి అని అన్నారు. మోడీ ప్రభుత్వాన్ని ప్రతిఘటించడం కోసమే తలపెట్టిన ఫిబ్రవరి 12 జాతీయ సమ్మె ను విజయవంతం చేయాలని ప్రజానీకానికి పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో రైతు సంఘం నాయకులు కొక్కెరపాటి పుల్లయ్య,వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు బి.చిరంజీవి లు పాల్గొన్నారు.

## అశ్వరావుపేట మున్సిపాలిటీని కైవసం చేసుకోవాలి
## మాజీ ఎమ్మెల్యే తాటితో కేటీఆర్

**దమ్మపేట రూరల్ జనవరి 21 ప్రభాతవార్త**



:కొత్తగా ఏర్పడిన అశ్వారావుపేట మున్సిపాలిటీని బిఆర్ఎస్ పార్టీ మున్సిపల్ ఎన్నికల్లో కైవసం చేసుకోవాలని బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కల్వకుంట్ల తారకరామారావు మాజీ ఎమ్మెల్యే తాటి వెంకటేశ్వర్లకు సూచించారు. హైదరాబాద్ గాంధీ నగర్ లో మాజీ మంత్రి కేటీఆర్ ను ఆయన నివాసంలో అశ్వారావుపేట నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే తాటి వెంకటేశ్వర్లు తన కుమారుడితో కలిసి మర్యాదపూర్వకంగా కలిశారు. అశ్వారావుపేట నియోజకవర్గ రాజకీయాలపై చర్చించిన అనంతరం అశ్వారావుపేట మున్సిపాలిటీ ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీ జెండా ఎగరాలని కేటీఆర్ సూచించారన్నారు.

## ఎన్టీఆర్ పై అనుచిత వ్యాఖ్యలు చేసిన వ్యక్తిపై పోలీసులకు ఫిర్యాదు



**దమ్మపేట రూరల్ జనవరి 21 ప్రభాత వార్త :**

తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపక అధ్యక్షుడు, ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి దివంగత నందమూరి తారకరామారావు పై సోషల్ మీడియాలో అనుచిత వ్యాఖ్యలు చేసిన రంగ ప్రవీణ్ పై చర్యలు తీసుకోవాలని దమ్మపేట ఎస్సై సాయి కిషోర్ రెడ్డికి చౌదరి వెల్ఫేర్ సంఘం ఫిర్యాదు చేసింది. ఈ సందర్భంగా మాట్లాడుతూ మహానుభావుడు ఎన్టీరామారావు వర్ధంతి రోజున ఎన్టీ రామారావుపై అలాగే కమ్మ కులస్తులను అవమాన పరుస్తూ మాట్లాడి సోషల్ మీడియాలో పోస్ట్ చేసిన రంగ ప్రవీణ్ అనే వ్యక్తి పై తగు చర్యలు తీసుకోవాలని పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేసిన కమ్మ సంఘ నాయకులు తెలిపారు. కార్యక్రమంలో చౌదరి వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు పోతినేని శ్రీ వెంకట్రావు, గడ్డిపాటి సత్యం, పారుపల్లి భద్రం, కొంక శ్రీనివాసరావు, అల్లాడ రమాదేవి, తోమటి మల్లేశ్వరరావు, గొల్ల మోహన్ రావు, ఈలప్రోలు కిరణ్ బాబు, ఎలమర్తి కిషోర్ కుమార్, పారుపల్లి రజిని, పెనికిలపాటి హరి నాయుడు, పెనికిలపాటి కృష్ణయ్య పాల్గొన్నారు.

## గోవుల తరలింపును అడ్డుకున్న యువత



**అశ్వారావుపేట రూరల్, జనవరి 21 ప్రభాతవార్త:**

అక్రమంగా వ్యాన్‌లో కిక్కిరిసి విచక్షణా రహితంగా తరలిస్తున్న గోవుల తరలింపును అర్ధరాత్రి సమయంలో అశ్వారావుపేటలో హిందు యువత అడ్డుకున్నారు. ఆవులు, దూడలను వ్యాన్‌లో తరలిస్తుండగా గుర్తించి అడ్డుకున్నారు. అనంతరం అట్టివ్యాన్‌ను స్థానిక పోలీస్ స్టేషన్‌కు తరలించగా ఎసఐ యయాతి రాజు గోవులను పాల్వంచ గోశాలకు అట్టి గోవులను తరలించారు.

# సికింద్రాబాద్ మణుగూరు రైలుకు హాల్టింగ్ పునరుద్ధరణ.

**కారేపల్లి జనవరి 21 ప్రభాతవార్త:**

సికింద్రాబాద్ మణుగూరు సూపర్ ఫాస్ట్ ఎక్స్ ప్రెస్ (12745) రైలుకు బుధవారం నుండి కారేపల్లి రైల్వే స్టేషన్ లో నిలుపుదలను పునరుద్ధరిస్తూ రైల్వే అధికారులు ఉత్తర్వులు జారీ చేశారు. మణుగూరు నుండి సికింద్రాబాద్ కు వెళ్లేటప్పుడు ఈ రైలుకు కారేపల్లి రైల్వే స్టేషన్ లో హాల్టింగ్ ఉండగా తిరుగు ప్రయాణంలో సికింద్రాబాద్ నుండి మణుగూరు వచ్చేటప్పుడు కారేపల్లి స్టేషన్ లో హాల్టింగ్ లేదు.ఈ సమస్యతో పాటు కరోనా సమయంలో రద్దు అయిన మిగతా రైళ్ళను పునరుద్ధరించాలని, భద్రాచలం రోడ్డు



తిరుపతి మధ్య కొత్త రైలును నడపాలని కోరుతూ సామాజిక కార్యకర్త ఇందుర్తి సురేందర్ రెడ్డి ఇటీవల కారేపల్లి పర్యటనకు వచ్చిన ఖమ్మం పార్లమెంటు సభ్యులు రామసహాయం రఘురామిరెడ్డి దృష్టికి తీసుకువచ్చారు. స్పందించిన ఎంపీ ఈ విషయాలను రైల్వే జనరల్ మేనేజర్ దృష్టికి తీసుకువెళ్లారు. ఇందులో భాగంగా సికింద్రాబాద్ మణుగూరు సూపర్ ఫాస్ట్ ఎక్స్ ప్రెస్ కు కారేపల్లి స్టేషన్లో హాల్టింగ్ కల్పిస్తూ రైల్వే అధికారులు ఉత్తర్వులు జారీ చేశారు. ఈ సమస్య పరిష్కారానికి కృషిచేసిన ఎంపీ రఘురాం రెడ్డి కి సామాజిక కార్యకర్త సురేందర్ రెడ్డి కృతజ్ఞతలు తెలిపారు.

## మున్సిపాలిటీ ఎన్నికలలో సిపిఐ పోటీకి సిద్ధం.....యర్రా బాబు.

వైరా టౌన్ జనవరి 21 (ప్రభాతవార్త)

రాబోయే మున్సిపల్ ఎన్నికల్లో వైరా మున్సిపాలిటీలో బలమున్న వార్డులలో సిపిఐ పోటీ చేస్తుందని సిపిఐ వైరా నియోజకవర్గ ఇన్చార్జి యార్రబాబు అన్నారు బుధవారం స్థానిక సిపిఐ కార్యాలయంలో మాచర్ల నాగభూషణం అధ్యక్షతన జరిగిన మున్సిపాలిటీ కార్యవర్గ కౌన్సిల్ సమావేశంలో పాల్గొని మాట్లాడుతూ మున్సిపాలిటీ ఎన్నికలలో కలిసివచ్చే రాజకీయ పార్టీలతో కలిసి ఎన్నికలలో పోటీ చేసి సత్తా చాటాలని కార్యకర్తలకు పిలుపునిచ్చారు. బలమున్న వార్డులలో ఎన్నికల పొత్తులు



కుదరని పక్షంలో ఒంటరిగానైనా పోటీ చేయటానికి సిద్ధంగా ఉండాలని సమావేశంలో పాల్గొన్న పలువురు కార్యకర్తలు అభిప్రాయపడ్డారు. ఇప్పటినుండి ఆయా వార్డులలో వార్డు సమావేశాలు నిర్వహించుకొని స్థానిక రిజర్వేషన్ల ప్రకారం పోటీకి అభ్యర్థులను నిర్ణయించుకొని ఎన్నికలకు సమాయత్తం కావాలని నిర్ణయించారు. ఈ సమావేశంలో సిపిఐ వైరా మండల కార్యదర్శి యామాల గోపాలరావు పాల్గొని మాట్లాడుతూ వైరా పట్టణంలో మున్సిపాలిటీ కార్మికులు ఆటో కార్మికులు ఇతర పేద వర్గాల కోసం కమ్యూనిస్టు పార్టీ ఆధ్వర్యంలో వాళ్ల సమస్యల పరిష్కారం కోసం కృషి చేయడం జరిగిందని భవిష్యత్తులో కూడా కమ్యూనిస్టు పార్టీ ఎప్పుడూ కూడా ప్రజా సమస్యల పరిష్కారం కోసం క్షేత్రస్థాయిలో అందుబాటులో ఉంటుందని తెలిపారు. మున్సిపాలిటీలో సిపిఐ తరఫున పోటీ చేసే అభ్యర్థులను ఆదరించి గెలిపించాలని విజ్ఞప్తి చేశారు ఈ సమావేశంలో వైరా పట్టణ కార్యదర్శి మిట్టపల్లి రాఘవరావు సహాయ కార్యదర్శి మూటకొండ దుద్దుపూడి వార్డు కార్యదర్శి అమర్లపూడి అనిల్, ఏఐటియుసి కార్యదర్శి గారపాటి అశోక్, రైతు సంఘం కార్యదర్శి కొండ రామకృష్ణ,పల్లిపాడు వార్డు కార్యదర్శి పరిటాల వీరయ్య, అమర్లపూడి అఖిల్, గుజర్లపూడి రామయ్య, తంబళ్ల భాస్కర్, తెల్లబోయిన వెంకటేశ్వర్లు, ఎస్కే షరీఫ్,గురుమూర్తి, మోరు శ్రీనివాసరావు, రాయి రవి, చింతపల్లి గోపాలరావుతదితరులు పాల్గొన్నారు.

## ముచ్చర్ల నర్సరీని సందర్శించిన సర్పంచ్‌లూసి

కామేపల్లి, జనవరి 21 ప్రభాతవార్త:

కామేపల్లి మండలం ముచ్చర్ల గ్రామంలో మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపా ధి హామీ పథకం నర్సరీని స్థానిక సర్పంచ్‌జాటోత్ జాయ్ లూసి బుధవారం సంద ర్శించారు.ఈ సందర్భంగా బ్యాగ్ ఫిల్లింగ్ పనులను ప్రారంభించారు.అనంతరం ఆమె మాట్లాడుతూ పథకము ను పేదలు, కూలీలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.నర్సరీలో నిర్దేశించిన లక్ష ్యం మేరకు మొక్కల పెంపకం చేపట్టడం జరుగుతుందన్నారు.అందుకు సంబం ధించిన అన్ని చర్యలను తీసుకోవడం జరుగుతుందన్నారు.పథకం కింద ప్రతి ఒక్కరికి ఉపాధి అవకాశాలను కల్పించ డం జరుగుతుందన్నారు.ఈ కార్యక్రమంలో ఈజీఎస్ సిబ్బంది,స్థానికులు, కూలీలు, పేదలు పాల్గొన్నారు.





## అధ్యాపకులు ఐక్యతతో ప్రభుత్వ కళాశాలలను కాపాడాలి

### నూతన సంవత్సర క్యాలెండర్ ఆవిష్కరణలో వక్తల పిలుపు

వైరా టౌన్ జనవరి 21 (ప్రభాత వార్త)

అధ్యాపకులు ఐక్యతతో ప్రభుత్వ జూనియర్ కళాశాలలను కాపాడాలని స్థానిక వైరా లోని ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ ,!! ఖమ్మం జిల్లా ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ అసోసియేషన్ జిల్లా ప్రధాన



కార్యదర్శి శ్రీమతి ఎల్. నవీన్ జ్యోతి తెలిపారు. బుధవారం వైరా స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాలలో, తెలంగాణ గెజిటెడ్ జూనియర్ లెక్చరర్స్ అసోసియేషన్ !!475 అసోసియేషన్ రూపొందించిన 2026 నూతన సంవత్సర క్యాలెండర్ ఆవిష్కరిస్తూ, ప్రస్తుత తరుణంలో అధ్యాపకులు అందరూ కూడా ఐక్యతతో కృషిచేసి ప్రభుత్వ కళాశాల కాపాడాల్సిన పరిస్థితి ఏర్పడిందని తెలిపారు.క్యాలెండర్ రూపొందించిన టి జి జె ఎల్ ఏ!!475 సంఘానికి శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో టి జి జె ఎల్ ఏ!!475 రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డాక్టర్ కొప్పిశెట్టి సురేష్ ,రాష్ట్ర మహిళా కార్యదర్శి ఎస్.కె రజియా సుల్తానా, రాష్ట్ర కౌన్సిలర్ కే శ్రీకాంత్ ,రాష్ట్ర ,జిల్లా నాయకులు, బండి ఈశ్వర్, మధు, సుధాకర్ ,కవిత, పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా జిల్లా అధ్యక్షులు శంకర్, జూనియర్ లెక్చరర్స్ అసోసియేషన్ నాయకులు స్వప్న,నాన్ టీచింగ్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు శ్రీనివాసరావు,అద్యాపకులు జీ శ్రీనివాస్ రావు, రమాదేవి, నాగ సర్వేష్ ,గౌరీ శంకర్, ఎంవి శ్రీనివాస్ రావు,నాన్ టీచింగ్ సిబ్బంది శ్రీనివాస్, రవి, రాంబాబు నరేష్ ,నాగేశ్వరరావు, కోటేశ్వరి తదితరులు పాల్గొన్నారు.

## వైరా శిక్షణ సబ్ రిజిస్ట్రార్ గ బి మాధవ్

## 8 ఉద్యోగాలు సాధించిన మాధవ్ గ్రూప్ I లో 36 వా ర్యాంక్

వైరా టౌన్ జనవరి 21 (ప్రభాతవార్త)

గ్రూప్ 1 ఫలితాలలో 36వ ర్యాంక్ సాధించిన వరంగల్ కు చెందిన బి మాధవ్ మంగళవారం డిస్టిక్ రిజిస్టర్ శిక్షణలో భాగంగా వైరాలో సబ్ రిజిస్ట్రార్ కార్యాలయం నందు శిక్షణ సబ్ రిజిస్ట్రార్ గా బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా కార్యాలయం సిబ్బంది మాధవ్ కు పుష్పగుచ్చం అందించి



స్వాగతం పలికారు. వరంగల్ కు చెందిన బి మాధవ్ విద్యాభ్యాసం మొత్తం అక్కడే జరిగింది. ఎస్సార్ యూనివర్సిటీలో మెకానికల్ ఇంజనీరింగ్ పూర్తి చేసిన మాధవ్ 2019లో సబ్ ఇన్స్పెక్టర్ గా ఉద్యోగం పొంది 2025 వరకు విధులు నిర్వహించారు. మాధవ తండ్రి పోస్ట్ మాన్ గా విధులు నిర్వహిస్తున్నారు.విద్యాభ్యాసంలో అత్యధిక మార్కులు సాధించుకుంటూ ర్యాంకులు సాధించిన మాధవ్ వరసగా 8 ప్రభుత్వ ఉద్యోగాలు సాధించాడు. 2018లో విఆర్ఓ, గ్రూప్ ఫోర్ లో 37వ ర్యాంక్, సివిల్ ఎస్సై ,రైల్వే ఎస్సై, ఫారెస్ట్ బీట్ ఆఫీసర్ ,అసిస్టెంట్ కమాండెంట్, రైల్వే ఇంజనీర్ ఇలా ఉద్యోగాలు వరుసగా సంపాదించిన మాధవ్ గ్రూప్ 1 లో 36వ ర్యాంకు సాధించి. ఉమ్మడి ఖమ్మం జిల్లా డిస్టిక్ రిజిస్ట్రార్ శిక్షణ లో భాగంగా వచ్చిన బి మాధవ్ వైరా సబ్ రిజిస్టర్ కార్యాలయం నందు శిక్షణ సబ్ రిజిస్టర్ గా బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా సబ్ రిజిస్టర్ఊ మాధవ్ మాట్లాడుతూ ప్రజలకు మెరుగైన సేవలు అందించడమే తన ద్వేయమని అన్నారు.

## 23న ఇసుక వేలం

తల్లాడ, జనవరి 21, ప్రభాతవార్త

ఇటీవల అక్రమంగా తరలిస్తున్న మూడు టిప్పర్ల ఇసుకను తల్లాడ పోలీస్‌లు స్వాధీనం చేసుకుని డ్రైవర్‌లపై కేసులు నమోదు చేసి, మధిర జూడిషియల్ మెజిస్ట్రేట్ కోర్టు ముందు హాజరు పరచగా వారి ఆదేశాల మేరకు తహశీల్దార్ 157 టన్నుల ఇసుకను ఈ నెల 23వ తేదీన తహశీల్దార్ కార్యాలయంలో వేలం వేయడం జరుగుతుందని తహశీల్దార్ టి. కరుణాకర్‌రెడ్డి తెలిపారు. వేలంలో పాల్గొనే వారు రూ. 50 వేలు డిపాజిట్ చెల్లించాలని, తుది నిర్ణయం తమదేనని తెలిపారు.




## 17 సంవత్సరాలుగా సామాజిక సేవలందిస్తున్నాం

### ఎంతోమంది నిరుపేదలను ఆదుకున్నాం

### డాక్టర్ కాపమురళీకృష్ణ

వైరా టౌన్ జనవరి 21 (ప్రభాతవార్త)

వైరా లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో గత 17 సంవత్సరాలుగా సమాజంలో అత్యంత నిరుపేదలకు ఆర్థిక సహాయంతో పాటు ఎన్నో సేవలు అందించామని ఫాస్ట్ జిల్లా గవర్నర్ డాక్టర్ కాపా మురళీకృష్ణ వివరించారు. వైరా లయన్స్ క్లబ్ అధ్యక్షులు వై బుచ్చి రామారావు ఆధ్వర్యంలో వైరాకు చెందిన కేశవ రాణి కి బుధవారం సాయిబాబా మందిరంలో రాయితీతో కూడిన కుట్టు మిషన్ ను అందించారు. ఈ సందర్భంగా మురళీకృష్ణ




మాట్లాడుతూ సమాజసేవే పరమావధిగా లయన్స్ క్లబ్ నుండి ఎంతో మందిని ఆదుకున్నామని పేదలను నిరుపేదలను విద్యార్థులను వృద్ధులను చేయూతనందించి కులాలకు మతాలకు అతీతంగా సేవలందించామని ఈ సందర్భంగా పేర్కొన్నారు. పేద వర్గాలు లేని సమాజం చూడటమే లయన్స్ క్లబ్బుల ధ్యేయమని అని అన్నారు. 17 సంవత్సరాలుగా నిరుపేద విద్యార్థులకు పైచదువుల నిమిత్తం ఆర్థికంగా కూడా ఆదుకున్నామని క్లబ్ ద్వారా చదువులో రాణించి ఎంతో మంది విద్యార్థిని విద్యార్థులు ఉద్యోగాలు సాధించారని ఆయన తెలిపారు. అన్ని వర్గాల వారిని ఆదుకుంటూ సమాజానికి సేవలు అందిస్తున్నామని డాక్టర్ మురళీకృష్ణ తెలిపారు. ఈ కార్యక్రమంలో రీజియన్ సెక్రటరీ పెనుగొండ ఉపేందర్ రావ్, క్లబ్ సెక్రటరీ చెరుకూరి శ్రీనివాసరావు, ఎల్ సి ఎఫ్ కోఆర్డినేటర్ చింతలపూడి వెంకటేశ్వరరావు, లయన్స్ క్లబ్మహిళా కోఆర్డినేటర్ మాది నేని సునీత తదితరులు పాల్గొన్నారు.

## మండల స్థాయి ప్రతిభా పాటవ పరీక్షలు ప్రారంభం

తల్లాడ, జనవరి 21, ప్రభాతవార్త

తల్లాడ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో బుధవారం మండల స్థాయి ప్రతిభా పాటవ పరీక్షలను మండల విద్యాశాఖ అధికారి దామోదర్ ప్రసాద్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పదవ తరగతి విద్యార్థులు నిరంతర సాధన ద్వారా ఉత్తమ ఫలితాలు సాధించాలని, టివిలు, సోషల్ మీడియాకు దూరంగా ఉండాలని, పోషకాహారం తీసుకోవాలని సూచించారు. ఈ పోటీలలో పినపాకకు చెందిన విద్యార్థి గుడిపూడి విక్రమ్ మొదటి స్థానంలో, ద్వితీయ స్థానంలో బిల్లుపాడు పాఠశాల విద్యార్థిని పి. శ్రీలక్ష్మి, తృతీయ స్థానంలో తల్లాడ పాఠశాల విద్యార్థిని శ్రీవాత్సవ్య నిలిచారు. తెలుగు మీడియంలో తొలి మూడు స్థానాల్లో అన్నారుగూడెం విద్యార్థులు నిలిచారు. తొలి మూడు స్థానాల్లో నిలిచిన విద్యార్థులు ఖమ్మంలో ఫిబ్రవరి 2వ తేదీన నిర్వహించనున్న జిల్లా స్థాయి సాంఘీక శాస్త్ర ప్రతిభా పాటవ పరీక్షలలో పాల్గొననున్నారు. వీరిని ఎంఈఓ అభినందించారు. ఈ కార్యక్రమంలో మండల నోడల్ అధికారి రమేష్, ప్రధానోపాధ్యాయులు ప్రసాదరావు, నరసింహారావు, సాంఘీక శాస్త్ర ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.






# ఆటల పోటీల్లోపల్లెలనుంచి ప్రపంచ స్థాయికి ఎదగాలి...

## - గ్రామస్థాయి క్రీడల ముగింపులో ఎమ్మెల్యే...

సత్తుపల్లి జనవరి 21 ప్రభాతవార్త:





గ్రామీణ స్థాయిలోని యువతి యువకుల్లోఉన్న క్రీడ నైపుణ్యాన్ని ప్రదర్శించి పల్లెల నుంచి ప్రపంచ స్థాయికి ఎదగాలని టీపిసిసి ప్రధాన కార్యదర్శి ఎమ్మెల్యే డాక్టర్ మట్ట రాగమయి దయానందు క్రీడాకారులకుపిలుపునిచ్చారు. రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాలు మేరకు కిష్టారం రుద్రాక్ష పెల్లి క్లస్టర్లలో బుధవారం జరిగిన గ్రామస్థాయిలోని సీఎం కప్పు క్రీడా పోటీల ముగింపు లో ఎమ్మెల్యే పాల్గొని పై విధంగా అన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గ్రామీణ స్థాయిలోని ఆటల పట్ల ఆసక్తి ఉన్న యువతే యువకులకు ప్రభుత్వం చక్కటి అవకాశం ఇచ్చిందని ఈ అవకాశాన్ని గ్రామీణ యువకులు ఉపయోగించుకోవాలని ఎమ్మెల్యే మట్టా రాగమయి దయనందు సూచించారు. కిష్టారం క్లస్టర్ పరిధిలో కిష్టారం, చెరుకుపల్లి, యాతాలకుంట, రుద్రాక్ష పెల్లి క్లస్టర్ పరిధిలోని, రుద్రాక్ష పల్లి, కాకర్లపల్లి, బుగ్గపాడు, రేగళ్ల పాడు, గ్రామపంచాయతీలోని యువతీ యువకులు పాల్గొనగా క్రీడా పోటీలను ఎమ్మెల్యే డాక్టర్ మట్ట రాగమయి దయానంద్ ప్రారంభించారు. క్రీడల్లో గెలిచినయువతయువకులకు బహుమతులనుఅందజేశారు. ఆటల పోటీలను ఎంపీడీవో సిహెచ్ నాగేశ్వరరావు ఎంఈఓ రాజేశ్వరరావు లు పర్యవేక్షించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు డాక్టర్ మట్టా దయానంద విజయ్ కుమార్, ఏఎంసి చైర్మన్ దోమ ఆనంద్ బాబు, కిష్టారం, రుద్రాక్ష పెల్లి, సర్పంచులు నరుకుల్ల రాజేశ్వరి అప్పారావు, పాయం నాగేంద్రబాబు, గ్రామ కార్యదర్శులు వెంకటరమణ, సురేష్, కాంగ్రెస్ నాయకులు నరుకుల్లా అప్పారావు, భరత్ తదితరులు హాజరైయ్యారు.

# రోడ్డు భద్రత ప్రతి ఒక్కరి బాధ్యత...

## - ఏఎంవిఐ రాజశేఖర్ రెడ్డి...

సత్తుపల్లి జనవరి 21 ప్రభాతవార్త:





రోడ్డు భద్రత ప్రతి ఒక్కరి బాధ్యత,రోడ్డు భద్రతా నియమాలు పాటిస్తూ ప్రతి ఒక్కరు విధిగా డ్రైవింగ్ చేయాలని సత్తుపల్లి అసిస్టెంట్ మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ రాజశేఖర్ రెడ్డి పేర్కొన్నారు. సత్తుపల్లి డిపో గ్యారేజీలో డిపో మేనేజర్ గురిజాల లక్ష్మీ మ్నారాయణ అధ్యక్షతన బుధవారం జరిగిన జాతీయ రోడ్డు భద్రత మాసోత్సవాల కార్యక్రమం సందర్భంగా ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రసంగించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భద్రతా నియమాలు పాటిస్తూ డ్రైవింగ్ చేసినట్లయితే ప్రమాదాలనునివారించవచ్చునని ఆయన అన్నారు. డిపో మేనేజర్ గురిజాల. లక్ష్మీ మ్నారాయణ మాట్లాడుతూ సెల్ఫోన్ మాట్లాడుతూ డ్రైవింగ్ చేయరాదు అని, ప్రమాదాల నివారణలో డ్రైవర్ పాత్ర చాలా విలువైనది అని ప్రయాణికులను గమ్యస్థానానికి చేర్చ సమయంలో అప్రమత్తంగా వ్యవహరిస్తూ డ్రైవింగ్ చేయాలని ఆయన డ్రైవర్లకు సూచించారు. సూచిక్షి తులైన డ్రైవర్లు ఆర్టీసీలో ఉండటం వలన ప్రమాదాలు తక్కువగా జరుగుతున్నాయని ఆయన ఈ సందర్భంగా డ్రైవర్లను కొనియాడారు. ప్రభుత్వ వైద్యాధికారిని కారం పూజ మాట్లాడుతూ డ్రైవర్లు అప్రమత్తతో డ్రైవింగ్ చేయడంతో పాటు ప్రతి ఆరు నెలలకు ఒకసారి వైద్య పరీక్షలు చేయించుకోవాలని ఆమె సందర్భంగా డ్రైవర్లకు సూచించారు. జాతీయ రోడ్డుభద్రత మాత్స వాలలో భాగంగా సత్తుపల్లి డిపోలో ఉత్తమ ప్రమాద రహిత సర్వీసు కలిగిన డ్రైవర్లు అయిన ఏబి. గఫార్, వీకే చారి, జి శంకర్ లను ప్రశంసా పత్రాలతో పాటు, నగదు బహుమతి ఇచ్చి దుశ్యాలతో ఘనంగా సన్మానించారు. అదేవిధంగా మెకానిక్ లు అయిన సిహెచ్ కే చారి, ఏ మహేంద్ర లను కూడా ఈ సందర్భంగా దుశ్యాలువతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ మేనేజర్ పి ప్రవీణ్ కుమార్ అసిస్టెంట్ మెకానికల్ ఇంజనీర్ సిలివేరి.సాహితీ, డిపో ఉద్యోగులు , ఏడీసీలు తదితరులు పాల్గొన్నారు.

# సింగరేణి సంస్థ ప్రైవేటీకరణ వ్యతిరేకిస్తూ బిఆర్ఎస్ ధర్నా....

## - జిఎం కార్యాలయం ముందు

## ధర్నాలో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే సండ్ర...

సత్తుపల్లి జనవరి 21 ప్రభాతవార్త:



కాంగ్రెస్ ప్రభుత్వ విధానాలకు వ్యతిరేకంగా బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పిలుపు మేరకు సత్తుపల్లి సింగరేణి జీఎం కార్యాలయం వద్ద బుధవారం మాజీ ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య ఆధ్వర్యంలో బిఆర్ఎస్ ధర్నా కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య పాల్గొని సింగరేణి సంస్థపై కాంగ్రెస్ ప్రభుత్వం తీసుకుంటున్న వ్యతిరేక విధానాలకు తీవ్ర స్థాయిలో విమర్శలు గుప్పించారు.బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఆదేశాల మేరకు రాష్ట్రవ్యాప్తంగా అన్ని సింగరేణి కార్యాలయాల వద్ద ధర్నాలు చేపట్టినట్లు ఆయన తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత సింగరేణి సంస్థ మనుగడకే ప్రమాదం ఏర్పడిందని అన్నారు. ఎక్సెస్ టెండర్లు పిలిచి, అర్హత ఉన్న కంపెనీలను పక్కన పెట్టి, అవినీతి చేసే తమ అనుకూల సంస్థలకుటెండర్లుకట్టబెడుతున్నారని సండ్ర వెంకట వీరయ్య ఆరోపించారు.ప్రతిపక్షాల ఆందోళనలు, పత్రికలలో వచ్చిన కథనాల నేపథ్యంలో నైని బ్లాక్‌లో టెండర్లు రద్దు చేశారని అదే తరహాలో ఇప్పుడు కూడా అక్రమ టెండర్లను రద్దు చేయాలని డిమాండ్ చేశారు. కొత్త కొత్త నిబంధనలు తీసుకొచ్చి తమకు కావలసిన కంపెనీలకే లాభం చేకూర్చేలా కాంగ్రెస్ప్రభుత్వంవ్యవహరిస్తోందని విమర్శించారు.బీజేపీ, కాంగ్రెస్ కలిసి సింగరేణి సంస్థకు అన్యాయం చేస్తున్నాయని, కేంద్ర ప్రభుత్వానికి 49 శాతం వాటా ఉన్నప్పటికీ ఈ అక్రమాలపై ప్రశ్నించకపోవడం దురదృష్ట కరమన్నారు. కేసీఆర్ ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో సింగరేణి లాభాల్లో కార్మికులకు కూడా వాటా ఇచ్చారని, ఇప్పుడు మాత్రం దీపావళి బోనస్‌లకే దిక్కు లేకుండా పోయిందని ఆవేదన వ్యక్తం చేశారు. అలాగే డీఎంఎఫ్నిధులు పక్కదారిపడుతున్నాయని ఆరోపించిన ఆయన, ఆ నిధులన్నీ కలెక్టర్ ఖాతాలో జమ చేసి పారదర్శకంగా వినియోగించాలని సండ్ర డిమాండ్ చేశారు. పనులు చేసిన వారికి సమయానికి, న్యాయంగా డబ్బులు చెల్లించాలని, సింగరేణిలో జరుగుతున్న అక్రమాలకు తక్షణమే చెక్ పెట్టాలని అన్నారు.సింగరేణి సంస్థలో జరిగిన అన్ని అక్రమాలపై సిట్టింగ్ జడ్జితో విచారణ జరిపించాలి అని డిమాండ్ చేస్తూ, కాంగ్రెస్ ప్రభుత్వం సింగరేణిని నిర్వీర్యం చేసేందుకు పూనుకుంటే బీఆర్ఎస్ పార్టీ పోరాటాన్ని మరింత ఉధృతం చేస్తుందని సండ్ర వెంకట వీరయ్య హెచ్చరించారు. అనంతరం సింగరేణి జిఎం చింతల శ్రీనివాస్ తో కలిసి మాజీ ఎమ్మెల్యే సండ్ర వెంకటయ్య పలు సమస్యలను వివరించారు. ఈ ధర్నాలో జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ కొత్తూరు ఉమామహేశ్వరావు, మాజీ మున్సిపల్ చైర్మన్ కూచంపూడి మహేష్, బిఆర్ఎస్ నాయకులు దొడ్డ శంకర్రావు, వనమా వాసు, మల్లూరు అంకం రాజు, ఎస్ కే రఫీ, వల్లభనేని పవన్, మాధురి మధు, షేక్ చాందుపాషా, తదితరులు హాజరైన వారిలో ఉన్నారు.

# భక్తుల ఇంటి వద్దకే సమ్మక్క సారలమ్మ(బంగారం) ప్రసాదం...

## - రూ.299లకే ప్రసాదం కరపత్రాలు విడుదల చేసిన డిఎం

సత్తుపల్లి జనవరి 21 ప్రభాతవార్త:



కుంభమేళానీతలపించే విధంగా కొనసాగే మూడు రోజులసమ్మక్క సారలమ్మ జాతర ఉత్సవా సమ్మక్క సారలమ్మ ప్రసాదం (బంగారం) సత్తుపల్లి డిపో టి జే ఎస్ ఆర్ టి సి లాజిస్టిక్స్ ద్వారా అందించనున్నట్లు డిపో మేనేజర్ గురిజాల లక్ష్మీ మ్నారాయణ తెలిపారు. డిపో మేనేజర్ కార్యాలయంలో బుధవారంమేడారం సమ్మక్క సారలమ్మ ప్రసాద పంపిణీ బ్రోచర్లను ఆవిష్కరించారు. అనంతరంఆయనమాట్లాడుతూ మేడారం వెళ్లలేని భక్తుల సౌకర్యార్థం టీజీఎస్ఆర్టిసి భక్తుల ఇంటి వద్దకే నేరుగా కేవలం 299 రూపాయలతో సమ్మక్క సారలమ్మ ప్రసాదాన్ని పంపిణీ చేయనున్నట్లు ఆయన వివరించారు. దేవాదాయ శాఖ సహకారంతో అమ్మవార్ల ప్రసాదంతో పాటు దేవతల ఫోటో, పసుపు కుంకుమలు అందించనున్నట్లు ఆయన తెలిపారు. మేడారం బంగారాన్ని ఆన్లైన్లో ద్వారా కూడా బుకింగ్ చేసుకోవచ్చు అని అన్నారు. టిఎస్ఆర్టిసి లాజిస్టిక్ ద్వారా బుకింగ్ చేసుకునే సదుపాయాన్ని కల్పించినట్లు డిపో మేనేజర్ తెలిపారు. మరిన్ని వివరాలకు 9154298585,9154298594 సంప్రదించవచ్చునని మేనేజర్ తెలిపారు. సత్తుపల్లి డిపో పరిధిలోని భక్తులందరూ ఈ సదా అవకాశాన్ని సద్వినియోగంచేసుకోవాలనిడిపో మేనేజర్ గురిజాల. లక్ష్మీ మ్నారాయణ భక్తులను కోరారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ మేనేజర్ పి ప్రవీణ్ కుమార్, డిపో మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్ ఎస్కెమునీర్ పాషా, అకౌంటెంట్ హుస్సేన్, డిసి గురవయ్య, సీనియర్ అసిస్టెంట్ బాబురావు, వి. బి. వో ఆనంద్ తదితరులు పాల్గొన్నారు.

# మాజీ సీఎం ఎన్టీఆర్‌ని విమర్శించిన వారిపై చర్య తీసుకోండి...

## - పోలీసులకు ఫిర్యాదు చేసిన దేశం నేతలు....

ఏంసూర్ జనవరి 21 ప్రభాతవార్త :



ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి, తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపక అధ్యక్షులు, విశ్వవిఖ్యాత నటసార్వభౌమ స్వర్గీయ నందమూరి తారక రామారావుని వర్ధంతి సందర్భంగా ఖమ్మం వాసి రంగా ప్రవీణ్ విమర్శించడానికి తెలుగుదేశం పార్టీ నేతలు తీవ్రంగా ఖండించారు. యావత్ ఉమ్మడి రాష్ట్రాల తెలుగు ప్రజల హృదయాల్లో చిరస్థాయిగా చెరగని ముద్ర వేసుకున్న ఆ మహనీయుని విమర్శించిన ప్రవీణ్ పై తీవ్రమైన చర్యలు తీసుకోవాలని యంసూరు పోలీస్ స్టేషన్ లో బుధవారం తెలుగుదేశం పార్టీ అనుబంధ రాష్ట్ర తెలుగు రైతు ప్రధాన కార్యదర్శి బొంతు భాస్కరరావు, తెలుగుదేశం నాయకులుమోరంపూడి నరసింహారావు పెద్దిన భాస్కరరావు ఎం రవీంద్రబాబు, సత్యనారాయణ, కేశవరావు రంగా ప్రవీణ్ తదితరులు ఏఎస్ఐ జయబాబుకు ఫిర్యాదు చేశారు.

# బ్రహ్మణులు సామాజికంగా, ఆర్థికంగా, రాజకీయంగా ఎదగాలి

## మున్సిపాలిటీ ఎన్నికలలో అన్ని పార్టీలు సీట్లు కేటాయించాలి

**నేలకొండపల్లి, జనవరి 21 ప్రభాతవార్త:**

బ్రహ్మణులు సామాజికంగా, ఆర్థికంగా, రాజకీయంగా ఎదగాలని కేంద్ర మాజీ మంత్రి సముద్రాల వేణుగోపాలచారి వెల్లడించారు. బుధవారం నేలకొండపల్లి నందు అఖిల భారత బ్రహ్మణ ఫ్రంట్ ఆధ్వర్యంలో రాష్ట్ర నూతన కమిటి రాష్ట్ర అధ్యక్షుడుగా ఇంగువ రామకృష్ణతో పాటు కమిటి ప్రమాణాస్వీకారం చేశారు. ఈ ప్రమాణ స్వీకారోత్సవంకు ముఖ్య అతిధిగా హజరై సముద్రాల వేణుగోపాలచారి మాట్లాడుతూ బ్రహ్మణులకు అన్ని రాజకీయ పార్టీలు గుర్తింపు



ఇవ్వాలంటే అంతా సంఘటితంగా ముందుకు సాగాలని చెప్పారు. త్వరలో జరగనున్న కార్పోరేషన్, మున్సిపాలిటీ ఎన్నికలలో అధిక స్థానాలు బ్రాహ్మణులకు కేటాయించాలని చెప్పారు. నూతనంగా ఎన్నికైన కార్యవర్గం సంఘం బలోపేతం కు కృషి చేయాలని అన్నారు. వృత్తి ధర్మంతో పాటు సమాజంలో ప్రభుత్వం అందించే పథకాలను లబ్ధిపొందాలని ఆయన చెప్పారు. రాజకీయ పార్టీలు గుర్తించాలంటే ముందుగా బ్రహ్మణులు ఏకతాటి పై రావాలని అందుకు వారిలో చైతన్యం తీసుకరావాల్సిన బాధ్యత కమిటి ప్రతినిధుల పై ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు తుమ్మల యుగంధర్, సంఘం ప్రతినిధులు సాయినాథ్, కె.నరసింహారావు, ఉమాప్రసాద్, నిశాంత్ శర్మ, లావణ్య, లింగమూర్తి, నరసింహామూర్తి, నేలకొండపల్లి గ్రామ సర్పంచ్ శీలం వెంకటలక్ష్మి, వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులు మానుకొండ దుర్గారావు, వడ్డె జగన్, కడియాల నరేష్, ఆశోక్ తదితరులు పాల్గొన్నారు.

# సమాజ చైతన్యం కోసం విద్యార్థులు కృషి చేయాలి

**నేలకొండపల్లి జనవరి 21 ప్రభాతవార్త:**

ప్రజాస్వామ్యం వ్యవస్థలో నేటి విద్యార్థులే రేపటి రథసారధులని, సమాజ చైతన్యం కోసం విద్యార్థులు కృషి చేయాలని నేలకొండపల్లి ప్రభుత్వ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు గోపగాని రమేష్ వెల్లడించారు. బుధవారం నేలకొండపల్లి ప్రభుత్వ ఉన్నత పాఠశాల నందు సాంఘిక శాస్త్ర ప్రతిభా పాఠవ పరీక్ష పోటీలు నిర్వహించారు. ఈ పోటీలో ఇంగ్లీష్ మీడియం నందు ప్రథమ బహుమతి నేలకొండపల్లి జిహెచ్ఎస్ పాఠశాల విద్యార్థి సిహెచ్ మహేష్, ద్వితీయ బహుమతి పైనంపల్లి జెడ్ పిహెచ్ఎస్ పాఠశాల విద్యార్థిని యస్.కె. సమీర, తృతీయ



బహుమతి రాజేశ్వరపురం జెడ్ పి హెచ్ ఎస్ విద్యార్థిని సాయిసింధు గెలుపొందారు. తెలుగు మీడియంలో నేలకొండపల్లి ప్రభుత్వ ఉన్నత పాఠశాల విద్యార్థులు కె.శ్రావణ్ కుమార్, కె.మహర్షిత, యస్.సిరి ప్రథమ, ద్వితీయ, తృతీయ మెరిట్ అవార్డ్స్ సాధించారు. విజేతలైన విద్యార్థులకు మెమెంటోలు, ప్రశంసా పత్రాలను నేలకొండపల్లి ప్రభుత్వ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు గోపగాని రమేష్ అందజేశారు. ఈ కార్యక్రమంలో రాజేశ్వరపురం ప్రభుత్వ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు పిల్లలమర్రి కృష్ణారావు, మండల సాంఘిక శాస్త్రం టీచర్స్ ఫోరం అధ్యక్షులు పెంటి రామారావు, జనరల్ సెక్రటరీ బేతమల్ల ప్రసాద్, సాంఘిక శాస్త్ర ఫోరం ఉపాధ్యాయులు ఏ.గణేష్, ఎస్.కే నవాబ్ సాహెబ్, వి.పూర్ణచందర్ రావు, పంబా రమేష్, రమణ ప్రసాద్, పి.రాములు, బి. నాగేశ్వర రావు, సునిత, విజయలక్ష్మి, నాగుల్ మీరా, మానుకొండ భాస్కర రావు తదితరులు పాల్గొన్నారు.

# గుర్తు తెలియని వాహనం ఢీకొన్న ప్రమాదంలో వ్యక్తి మృతి

**అన్నపురెడ్డిపల్లి, జనవరి 21, ప్రభాతవార్త:**

ద్విచక్ర వాహనంను గుర్తు తెలియని వాహనం ఢీకొని వ్యక్తి మృతి చెందిన సంఘటన అన్నపురెడ్డిపల్లి మండలంలో బుధవారం నెలకొంది. వివరాలు ఇలా ఉన్నాయి. అన్నపురెడ్డిపల్లి మండలంలోని కంపగూడెం గ్రామస్తుడు చాప వీరస్వామి(69). ద్విచక్ర వాహనంపై సుజాతనగర్ మండలం గరీబ్ పేట గ్రామంలోని అత్తగారింటికి వెళుతున్న క్రమంలో అన్నపురెడ్డిపల్లి మండలం బుచ్చన్నగూడెం గ్రామ సమీపంలో రోడ్డుపై ఎదురుగా వచ్చిన గుర్తు తెలియని వాహనం ఢీకొందని. సంఘటన స్థలంలో చాప వీరస్వామి







మృతి చెందాడని. ద్విచక్ర వాహనం ను ఢీకొన్న వాహనం ఆగకుండా పరారైందని. స్థానికులు తెలిపారు. మృతుడికి భార్య, ఇరువురు కుమారులు, కుమార్తె ఉన్నారు. వీరస్వామి మరణ వార్తను తెలుసుకున్న బంధువులు సంఘటన స్థలంలో రోధిస్తున్న తీరు పులువురిని కంటతడి పెట్టించింది. ప్రమాద సమాచారంతో సంఘటన స్థలానికి చేరుకున్న సబ్ ఇన్స్పెక్టర్ విజయసింహారెడ్డి దర్యాప్తు చేపట్టారు.

# బాధిత కుటుంబాలను పరామర్శించిన బానోతు మంజుల

**కారేపల్లి జనవరి 21 ప్రభాతవార్త**

బి ఆర్ఎస్ నేత దివంగత వైరా మాజీ ఎమ్మెల్యే బానోత్ మదన్లాల్ సతీమణి బానోతు మంజుల బుధవారం సింగరేణి మండలం లో పలు బాధిత కుటుంబాలను పరామర్శించి మాజీ ఎమ్మెల్యే మదన్ లాల్ లేరు అని ఎవరు ఆధైర్య పడకండి నేను మీకు అండగా ఉంటా అని హామీ ఇచ్చారు . మండల పరిధిలోని బోటి తండా గ్రామం పంచాయతీ సర్పంచ్ భూక్యా తులసిరాం అనారోగ్యాలతో మృతి చెందగా తులసిరారాం భౌతికయాన్ని పూల మాల వేసి నమస్కరించి నివాళి అర్పించారు కుటుంబ సభ్యులను ఓదార్చారు . జేతారాం తండా గ్రామం గూగులోతు వాలిగాదేపాడు గ్రామంసీనియర్ నాయకుడు దాచేపల్లి కృష్ణారెడ్డి గుండెపోటుతో మృతిచెందగా భౌతికయాన్ని సందర్శించి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు డోకేన రవీందర్. ధావరత్ వికాస్. సోముధుల నాగరాజు. జడల కళ్యాణ్. పొడుగు హరీష్. సర్పంచ్ చిన్న మాజీ ఎంపీటీసీ మటుకు. స్వామి. భూక్యా కోటేష్. రవికుమార్. రమేష్. సత్తి. లాలు నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు



## ఆర్థిక సహాయం అందజేసిన జనార్ధన్‌రెడ్డి

**చండూరు రూరల్, జనవరి 21, ప్రభాతవార్త:**

చండూరు మండలంలో గల గుండ్రపల్లి గ్రామానికి చెందిన నక్క యాదయ్య మృతి చెందారు. ఈ విషయం తెలుసుకున్న కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు కాసాల జనార్దన్ రెడ్డి బుధవారం మృతదేహానికి పూలమా లవేసి నివాళులు అర్పించి. 10వేల రూపాయలు ఆర్థిక సహాయం అందజేశారు. ఆ భూతరాజు ఆంజనేయులు, కురుపాటి గణేష్, ఉన్నారు.




# మధ్యాహ్నా భోజనం నాణ్యత లో రాజీపడోద్దు



**నేలకొండపల్లి, జనవరి 21 ప్రభాతవార్త:**

విద్యార్థులకు ప్రభుత్వం అందించే మధ్యాహ్నాం భోజనం నాణ్యతలో రాజీ పడొద్దని మంగాపురతండా సర్పంచ్ ధీరావత్ అశోక రాణి వెల్లడించారు. బుధవారం మంగాపురం తండా ప్రభుత్వ పాఠశాలను ఆమె సందర్శించారు. విద్యార్థుల కోసం ఏర్పాటు చేసిన మధ్యాహ్నా భోజనం వంటలను ఆమె పరిశీలించారు. విద్యార్థులతో కలిసి మధ్యాహ్నాం భోజనం చేశారు. అనంతరం, రిపబ్లిక్ డే సందర్భంగా విద్యార్థులకు నిర్వహించిన క్రీడా పోటీలను ఆమె ప్రారంభించారు. విద్యార్థులతో కలిసి కబడ్డీ ఆట ఆడి విద్యార్థులను ప్రోత్సాహించారు. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ అశోక రాణి మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేసేందుకు ప్రతీ ఒక్కరూ సహకరించాలని చెప్పారు. మధ్యాహ్నాం భోజనం ను ఇంటి దగ్గర తిన్నంత ఫీలింగ్ ఉండేలా అందించాలని అన్నారు. అదే విధంగా విద్యార్థులకు చదువు తో పాటు క్రీడలు చాలా అవసరం అన్నారు. గ్రామీణ స్థాయి క్రీడల నుంచి జాతీయ స్థాయి వరకు విద్యార్థులు ఎదగాలని ఆమె చెప్పారు. ఈ కార్యక్రమంలో చెరువుమాధారం మత్స్య పారిశ్రామిక సహకార సంఘం ఉపాధ్యక్షుడు ధీరావత్ రాధాకృష్ణమూర్తి, సొసైటీ మాజీ చైర్మన్ డి.బాలాజీ, ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# టాలెంట్ టెస్ట్ లో చేగొమ్మ విద్యార్థుల ప్రతిభ



**కూసుమంచి, జనవరి 21 (ప్రభాతవార్త) :**

కూసుమంచి మండల కేంద్రంలోని జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాలలో జరిగిన మండలస్థాయి సోషల్ స్టడీస్ టాలెంట్ టెస్ట్ లో ఇంగ్లీష్ మీడియం విభాగంలో చేగొమ్మ విద్యార్థినీలు కే స్నేహ (పదవతరగతి) ప్రథమస్థానం, టీ జోషిత ద్వితీయ స్థానంలో నిలిచారని చేగొమ్మ పాఠశాల ఉపాధ్యాయులు హెచ్ఎం టీ రాధాక్రిష్ణ, సోషల్ ఉపాధ్యాయుడు వీ శ్రీనివాసరావు తెలిపారు. బుధవారం కూసుమంచి పాఠశాలలో నిర్వహించిన కార్యక్రమంలో వారు తెలిపారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఫిబ్రవరి 2న జరగబోయే జిల్లాస్థాయి టాలెంట్ టెస్ట్ కు వీరు ఎంపికైనట్లు తెలిపారు. తమ పాఠశాల విద్యార్థులు ఇద్దరు సోషల్ స్టడీస్ టాలెంట్ టెస్ట్ లో అగ్రస్థానంలో నిలవడం తమకెంతో గర్వకారణం అన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, పాఠశాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# బోటి తండా గ్రామ సర్పంచ్ మృతి

**కారేపల్లి, జనవరి 21 ప్రభాతవార్త:**

ఇటీవల జరిగిన స్థానిక సంస్థల ఎన్నికల్లో సింగరేణి మండలం బోటి తండా గ్రామ సర్పంచిగా ఏకగ్రీవంగా ఎన్నికైన భూక్య తులసీరామ్ అనారోగ్యానికి గురై వైద్య చికిత్స పొందుతూ బుధవారం మృతి చెందాడు. సింగరేణి(కారేపల్లి)మండల పరిధిలోని బోటితండా గ్రామపంచాయతీ సర్పంచ్ భూక్య తులసిరాం(45)అనారోగ్యంతో ఆసుపత్రిలో చికిత్స పొందుతూ బుధవారం తెల్లవారుజామున కన్నుమూశారు. ఇటీవల జరిగిన గ్రామపంచాయతీ ఎన్నికలలో తులసీరామ్ బోటితండా సర్పంచ్ గా ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. సర్పంచుగా ప్రమాణ స్వీకారం చేసిన మరుసటి రోజే తులసీరామ్ అనారోగ్యానికి గురి కావడంతో కుటుంబ సభ్యులు ఖమ్మం పట్టణంలోని ఓ ప్రైవేటు ఆసుపత్రిలో చేర్పించారు.

# ప్రతి ఇంటికి తాగునీరు అందించడమే లక్ష్యం

**జల్ శక్తి అంకల్ ను పకడ్బందీగా అమలు చేయాలి**

**జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్**



**కొత్తగూడెం, జనవరి 21 ప్రభాతవార్త:** ప్రతి ఇంటికి నాణ్యమైన త్రాగునీరు అందించడమే లక్ష్యంగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ప్రతిష్టాత్మక జల్ జీవన్ మిషన్ కార్యక్రమంలో భాగంగా "జల్ శక్తి అంకల్" ప్రత్యేక కార్యక్రమాన్ని రూపొందించడం జరిగిందని జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ తెలిపారు. బుధవారం ఐడీఓసీ కార్యాలయంలోని కలెక్టర్ ఛాంబర్‌లో జిల్లా స్థాయి త్రాగునీటి సరఫరా పర్యవేక్షణ కమిటీ సమావేశాన్ని జిల్లా కలెక్టర్ నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ... ఫిబ్రవరి 1వ తేదీ నుండి 20 రోజులపాటు ప్రత్యేక కార్యాచరణగా జల్ శక్తి అంకల్ కార్యక్రమాన్ని అమలు చేయనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమం ద్వారా ప్రతి ఇంటికి త్రాగునీటి సరఫరాలో ఉన్న లోపాలను గుర్తించి, వెంటనే పరిష్కరించేలా కార్యాచరణ రూపొందించామని చెప్పారు. ఈ కార్యక్రమాన్ని సమర్థవంతంగా అమలు చేయడానికి గ్రామ, మండల స్థాయిలలో ప్రత్యేక కమిటీలను ఏర్పాటు చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. జిల్లా వ్యాప్తంగా ఉన్న అంగన్వాడీ కేంద్రాలు, ప్రభుత్వ పాఠశాలల్లో త్రాగునీటి సరఫరా పరిస్థితిని పరిశీలించి, ఎక్కడైనా సమస్యలు ఉన్నట్లయితే తక్షణమే గుర్తించి సమగ్ర నివేదికలు సమర్పించాలని సూచించారు.

జిల్లా వ్యాప్తంగా నీటి ఎద్దడి ఉన్న ప్రాంతాలను గుర్తించి, వివరాలతో కూడిన నివేదికలు తయారు చేయాలని ఆదేశించారు. త్రాగునీటి సమస్య పరిష్కారానికి అవసరమైన చోట కొత్త వాటర్ ట్యాంకుల నిర్మాణం, మరమ్మత్తులు, అదనపు వనరుల ఏర్పాటు కోసం ప్రతిపాదనలు సమర్పించాలని తెలిపారు. ప్రజలకు నీటి వృధా నివారణపై విస్తృత స్థాయిలో అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని కలెక్టర్ సూచించారు. రహదారుల వెంట, పైపులైన్ల ద్వారా జరుగుతున్న నీటి లీకేజీలను వెంటనే గుర్తించి మరమ్మత్తులు చేపట్టాలని ఆదేశించారు. రానున్న వేసవి కాలంలో నీటి ఎద్దడి తలెత్తకుండా ముందస్తు కార్యాచరణ రూపొందించి, త్రాగునీటి సమస్యలు ఉత్పన్నం కాకుండా సంబంధిత శాఖల అధికారులు సమన్వయంతో ప్రణాళికాబద్ధంగా పనిచేయాలని జిల్లా కలెక్టర్ స్పష్టం చేశారు. ఈ సమావేశంలో విద్యాశాఖ అధికారి నాగలక్ష్మి ్మ, మిషన్ భగీరథ ఈఈ లు, తిరుమలేష్, నళిని, జిల్లా పంచాయతీ అధికారి సుధీర్, మహిళా శిశు సంక్షేమ శాఖ అధికారి స్వర్ణలత లెనినా అదనపు డిఆర్డిఓ రవి, సంబంధిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# వచ్చే నెల 25 నుంచి ఇంటర్ పరీక్షలు

**జిల్లాలో మొత్తం 37 పరీక్షా కేంద్రాలు**

**ఫస్ట్ ఇయర్‌కు 9,278 మంది, సెకండ్ ఇయర్‌కు 9,407 మంది విద్యార్థులు**

**పరీక్షలు సజావుగా నిర్వహించేందుకు పకడ్బందీ ఏర్పాట్లు చేయాలి**

**జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్**



**కొత్తగూడెం ఎడ్యుకేషన్, జనవరి 21 ప్రభాతవార్త:**

జిల్లాలో నిర్వహించనున్న ఇంటర్మీడియట్ పబ్లిక్ పరీక్షలను సజావుగా, ప్రశాంత వాతావరణంలో నిర్వహించేందుకు అన్ని శాఖల సమన్వయంతో పకడ్బందీ ఏర్పాట్లు చేపట్టాలి అని జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ అధికారులను ఆదేశించారు . బుధవారం ఐడీఓసీ కార్యాలయంలో అదనపు కలెక్టర్ డి వేణుగోపాల్ తో కలిసి నిర్వహించిన జిల్లా స్థాయి సమీక్ష సమావేశంలో పరీక్షల నిర్వహణపై సంబంధిత అధికారులతో విస్తృతంగా చర్చించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ... జిల్లాలో ఇంగ్లిష్ ఫైనల్ ప్రాక్టికల్ పరీక్షలు జనరల్, వొకేషనల్ కోర్సుల ఫస్ట్ ఇయర్ విద్యార్థులకు జనవరి 21, 2026న (9,278 మంది), సెకండ్ ఇయర్ విద్యార్థులకు జనవరి 22, 2026న (9,413 మంది) నిర్వహించినట్లు తెలిపారు. అదేవిధంగా, ఎథిక్స్ అండ్ హ్యూమన్ వ్యాల్యూస్ పరీక్షలు జనవరి 23న, ఎన్విరాన్‌మెంటల్ ఎడ్యుకేషన్ పరీక్షలు జనవరి 24న నిర్వహించనున్నట్లు వెల్లడించారు. ఇందులో భాగంగా, ఇంటర్మీడియట్ జనరల్ మరియు వొకేషనల్ కోర్సుల ప్రాక్టికల్ పరీక్షలు ఫిబ్రవరి 2 నుంచి ఫిబ్రవరి 20 వరకు ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు, అలాగే మధ్యాహ్నం 2 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు రెండు సెషన్లలో నిర్వహించనున్నట్లు తెలిపారు.

**వచ్చేనెల 25 నుంచి ఇంటర్ పరీక్షలు...**

ఇంటర్మీడియట్ ఫస్ట్, సెకండ్ ఇయర్ థియరీ పరీక్షలు ఫిబ్రవరి 25 నుంచి మార్చి 18 వరకు ప్రతిరోజూ ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు నిర్వహించనున్నట్లు తెలిపారు. జిల్లాలో మొత్తం 37 థియరీ పరీక్షా కేంద్రాలు ఏర్పాటు చేయగా, ఫస్ట్ ఇయర్‌కు 9,278 మంది, సెకండ్ ఇయర్‌కు 9,407 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరుకానున్నారు. పరీక్షల నిర్వహణకు 550 మంది ఇన్విజిలేటర్లు, 37 మంది చీఫ్ సూపరింటెండెంట్లు, 14 మంది అడిషనల్ చీఫ్ సూపరింటెండెంట్లు, ఫ్లయింగ్ స్క్వాడ్‌లు, సిట్టింగ్ స్క్వాడ్‌లు నియమించనున్నట్లు తెలిపారు. ప్రశ్నాపత్రాలు, జవాబు పత్రాల భద్రతకు పోలీస్ శాఖ సహకారంతో కట్టుదిట్టమైన చర్యలు చెపట్టాలి అని అధికారులను ఆదేశించారు. పరీక్షా కేంద్రాల వద్ద విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా తాగునీరు, విద్యుత్ సరఫరా, ఫర్నిచర్, శుభ్రత, వైద్య సదుపాయాలు తదితర అన్ని మౌలిక వసతులు సమకూర్చాలని సంబంధిత అధికారులను జిల్లా కలెక్టర్ ఆదేశించారు. విద్యార్థులు తమ హాల్ టికెట్లను ముందుగానే సిద్ధం చేసుకుని, నిర్ణీత సమయానికి ముందే పరీక్షా కేంద్రాలకు చేరుకోవాలని తెలిపారు. అదేవిధంగా, పరీక్షలు నిష్పక్షపాతంగా, ప్రశాంత వాతావరణంలో జరిగేలా విద్యాశాఖ, పోలీస్ శాఖ, రెవెన్యూ తదితర అన్ని శాఖల అధికారులు పరస్పర సమన్వయంతో పనిచేయాలని జిల్లా కలెక్టర్ దిశానిర్దేశం చేశారు. ఈ సమావేశంలో జిల్లా ఇంటర్మీడియట్ విద్యాశాఖ అధికారి వెంకటేశ్వరావు, టేకులపల్లి జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ సులోచన రాణి, ప్రభుత్వ జూనియర్ కళాశాల లెక్చరర్ అరవింద్ బాబు, డిప్యూటీ డిఎంహెచ్వో ప్రసాద్, పోలీస్ శాఖ అధికారులు, విద్యాశాఖ అధికారులు తదితరులు పాల్గొన్నారు.



## మిర్చి పంటకు రికార్డు స్థాయిలో ధర

**ఖమ్మం మార్కెట్లో రూ 20,000 పైనే**

**ధరల పెరుగుదలపై రైతాంగం హర్షం**

**ఖమ్మం గాంధీ చౌక్ ప్రభాతవార్త**

జనవరి 21 బుధవారం నాడు ఖమ్మం వ్యవసాయ మార్కెట్లో సన్న రకం మిరప పంటకు రూ 20,000 పైన ధర పలికింది. బుధవారం ఒక్కరోజే మార్కెట్ కి 13000 బస్తాల వరకు సరకు రాగా మిర్చి ధరలు పరుగులు పెడుతున్నాయి. గత రెండు సంవత్సరముల నుండి మిరపకు సరైన ధర లేకపోవడం వలన మిరప రైతులు ఆర్థికంగా చాలా నష్టపోయారు. ఒకవైపు రేటు లేకపోవడం, మరొకవైపు ప్రకృతి వైపరీత్యాలు వల్ల చీడ, పీడల వల్ల దిగుబడులు తగ్గటం మిరప రైతాంగం నష్టాల ఊబిలో కూరుకుపోయినట్లు అయింది. మిరప పంటకు గత వారం రోజులుగా 16,300 నుంచి 20 వేల వరకు ప్రతి రోజు మిరప ధరలు పెరుగుదల కనిపిస్తూ వస్తుంది. మన సమీప వరంగల్ మార్కెట్ లో కూడా ఇదే తంతు కొనసాగుతుంది.

## ప్రజా ఉద్యమాలకు పునరంకితం : డి. రాజా

**బెలూన్లు ఎగురవేసిన సిపిఐ నేతలు**

**ఖమ్మం టౌన్, ప్రభాతవార్త**

ప్రజా ఉద్యమాలకు పునరంకితమవుతున్నామని భవిష్యత్తులో విస్తృత ప్రాతిపదికన ప్రజా ఉద్యమాలను నిర్వహించనున్నామని సిపిఐ జాతీయ ప్రధాన కార్యదర్శి డి. రాజా తెలిపారు. సిపిఐ శతాబ్ది ఉత్సవాల సందర్భంగా ఖమ్మంలో జరిగిన జాతీయ స్థాయి సమావేశాలు ముగిసిన సందర్భంగా బుధవారం సాయంత్రం సిపిఐ నాయకులు బెలూన్లు ఎగురవేశారు. సమావేశ స్థలం వద్ద ఎర్రటి బెలూన్లకు సిపిఐ జెండాలు కట్టి గాలిలోకి ఎగురవేశారు. పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. ఈ సందర్భంగా రాజా మాట్లాడుతూ ప్రజాస్వామ్య పరిరక్షణ లక్ష్యంగా కార్యాచరణ చేపడతామని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జాతీయ నాయకులు పల్లా వెంకటరెడ్డి, కె. రామకృష్ణ, సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావు, జాతీయ సమితి సభ్యులు బాగం హేమంతరావు, ఎస్కె సాబీర్పాషా, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర కార్యదర్శి ముప్పాల నాగేశ్వరరావు, సిపిఐ జిల్లా కార్యదర్శి దండి సురేష్, పలువురు రాష్ట్ర సమితి సభ్యులు, జిల్లా కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు.

## ఘనంగా మార్కండేయ స్వామి జయంతి వేడుకలు

**ఖమ్మం టౌన్, ప్రభాతవార్త**



ఖమ్మం త్రీ టౌన్ ప్రాంతంలోని రంగ నాయకుల గుట్ట నందు మార్కండేయ స్వామి జయంతి ఉత్సవాలు బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా తెలంగాణ రాష్ట్ర పద్మశాలి సంఘం అధ్యక్షులు కమర్తపు మురళి సంఘ పెద్దలుజెలా లక్ష్మీనారాయణ, కమర్తపు గోపాలరావు కార్పొరేటర్ రుద్రగాని శ్రీదేవి ఉపేందర్ పాల్గొన్నారు .ముందుగా శివ నాగేంద్ర స్వామి దేవాలయంలో శివుడికి పంచామృతాలతో అభిషేకం చేశారు .తర్వాత మార్కండేయ స్వామి పూజ నిర్వహించారు. ఈ సందర్భంగా మురళి మాట్లాడుతూ మార్కండేయ స్వామి జీవితాన్ని స్ఫూర్తిగా తీసుకొని మనందరం సమాజానికి ఉపయోగపడే విధంగా సేవా కార్యక్రమాలు చేయాలని ,ఐకమత్యంతో ముందుకు సాగాలని తెలిపారు .అనంతరం మహిళలకు గిఫ్ట్ ,పురుషులకు ఉత్తరియం (కండువా) కప్పి సత్కరించారు .వచ్చిన భక్తులందరికీ తీర్థప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఖమ్మం జిల్లా ప్రధాన కార్యదర్శి చిలకమర్రి శ్రీనివాస్ బాబు ఖమ్మం అసెంబ్లీ నియోజకవర్గ అధ్యక్ష కార్యదర్శులు పెండెం జనార్ధన్ ,బండారు శ్రీనివాసరావు రిటైర్డ్ ఉద్యోగ విభాగ అధ్యక్ష కార్యదర్శులు దుస్సా సత్యనారాయణ ,కొండలరావు యువజన విభాగా అధ్యక్ష కార్యదర్శులు పులిపాటి సంపత్ కుమార్ చందా వీరభద్రం ,రచ్చ శీను ,పెంటి వెంకటేశ్వర్లు ,పంతంగి అశోక్ ,నక్క అజయ్ ,మసనం శివ ,గుర్రం కవి నాగేశ్వరరావు వేణు శీను భాను మేక భీమయ్య మహిళ భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు

# రైతుకు ఏది రైతు భరోసా..?

**యాసంగి ప్రారంభమై నెల రోజులు.**

**పెట్టుబడి సాయం కోసం రైతుల ఎదురుచూపు.**

**పథకం అమలు కు శాటిలైట్ సర్వే జాప్యం.!**

**క్షేత్రస్థాయిలో తొలగని ఇబ్బందులు..**

ఏన్కూరు, జనవరి 21, ప్రభాతవార్త :

వ్యవసాయ సాగు కోసం సంవత్సరంలో రెండు పంటలకు..పెట్టుబడుల కోసం రైతు భరోసా కింద ఇచ్చే డబ్బులు..యాసంగిలో డిసెంబర్ నెలలో ఇవ్వాల్సి ఉండగా నేటికీ అందకపోవడంతో రైతులు రైతు భరోసా డబ్బులు కోసం ఎదు రుచూస్తున్నారు.గత ప్రభుత్వం ఎకరానికి రెండు పంటలకు గాను పదివేల రూపాయలు పెట్టుబడులు కింద రైతుల ఖాతాలలో జమ చేసేది.కాంగ్రెస్ ప్ర భుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఎకరానికి ఆరు వేలు రూపాయలు చొప్పున రెండు పంటలకు12 వేల రూపాయలు అందిస్తున్నారు.యాసంగి సీజన్ ప్రారంభమై నెల రోజులైనా గాని ప్రభుత్వం నుంచి అందించాల్సిన రై తు భరోసా పెట్టుబడి సాయం ఇంకా రైతుల ఖాతాలలో జమ కాలేదు.దీంతో రైతుల్లో ఆందోళన పెరుగుతుంది.ప్రభుత్వం ఏడాదికి రెండు విడతలలో 600 0 వేల రూపాయలు చొప్పున12000వేల రూపాయలను రైతు భరోసా పథ కం కింద రైతుల బ్యాంకు ఖాతాలలో జమ చేస్తోంది.గత ఏడాది వానాకాలం సీజన్ లో జూన్ నెలలో పెట్టుబడి సాయం అందించిన ప్రభుత్వం..యాసంగి పెట్టుబడి సాయంపై ఇప్పటి వరకు ఎలాంటి స్పష్టత ఇవ్వకపోవడం చర్చనీ యాంశంగా మారింది.ఖమ్మం జిల్లాలోని రైతులు రైతు భరోసా కోసం ఎదురు చూస్తున్నారు.అయితే ఆపథకాన్ని మరింత పగడ్బందీగా అమలు చేయాలనే ఉద్దేశంతో ప్రభుత్వం..వారి పంట పొలాలను శాటిలైట్ ఇమేజ్ మ్యాపింగ్ (ఉ పగ్రహ చిత్రాల పరిశీలన)ద్వారా పంట పొలాల సర్వే చేపట్టినట్లు తెలుస్తోం ది.ఈ ప్రక్రియ కారణంగా రైతు భరోసా అమలులో జాప్యం జరుగుతోందని స మాచారం.అయితే రైతులు ఇప్పటికే బురదమడులు దున్నుకొని ఎరువులు విత్తనాలు కొనుగోలు చేసి..వరి నాట్లు వేసి పెట్టుబడుల కోసం అప్పులు చేసి న పరిస్థితుల్లో రైతు భరోసా సకాలంలో అందకపోవడంతో తీవ్ర ఇబ్బందులకు దారి తీస్తోంది. రైతు భరోసా జాప్యంతో రైతులకు భారం.రబీ సీజన్ ప్రారంభానికి ముందే..రైతు భరోసా నిధులు తమ ఖాతాలలో జ మ అవుతాయని అధికారుల ప్రకటనలు చేసినప్పటికీ..చాలామంది రైతుల ఖాతాలలో ఇప్పటికీ నిధులు జమ కాలేదు.విత్తనాలు..ఎరువులు కొనుగోలు చేయాల్సిన కీలక సమయంలో పెట్టుబడి సాయం అందకపోవడంతో రైతులు బయట అప్పులపై ఆధారపడాల్సి వస్తోంది.దీనివలన సాగు వ్యయం భారం పెరిగి రైతులపై అదనపు భారం పడుతోంది.ఖమ్మం జిల్లాలో లక్షల ఎకరాలలో పంటలు సాగయ్యాయి.అయితే భారీవర్షాలు..తుఫాన్ ప్రభావంతో వానకాల ము పంటలు దెబ్బతినడం..సరైన పండిన పంటలకు మద్దతు ధరలు లేక పో వడంతో రైతులు నష్టపోయారు.ఈ పరిస్థితుల్లో యాసంగి సీజన్ పై ఆశలు పె ట్టుకున్న రైతులకు ప్రభుత్వం నుంచి భరోసా లభించకపోవడంతో..నిరాశకు గురిచేస్తోంది.యూరియా కోసం రైతులు ఇబ్బందులు..యూరియా కొనుగోలుకు మొబైల్ యాప్ ద్వారా బుకింగ్ చేయాలనే నిబంధ న రైతులకు మరో సమస్యగా మారింది. రైతులకు స్మార్ట్ ఫోన్లు లేకపోవడం.. యాప్ లో కూడా సాంకేతిక అవగాహన..లేకపోవడంతో రైతులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.యాప్ లో సాంకేతిక లోపాలు..నోటిఫికేష న్లు సరిగా రా కపోవడం వలన యూరియా పొందడం కష్టమవుతోందని రైతులు వాపోతు న్నారు.పైలెట్ ప్రాజెక్టుగా ఈ విధానాన్ని ర్నాష్ట్రలోని ఐదు జిల్లాలకే అమలు చేస్తున్నామని అధికారులు చెబుతున్నారు.తొలగని క్షేత్రస్థాయి సమస్యలు..నాణ్యతలేని విత్తనాలు..సాగునీటి లభ్యతలో అసమానతలు..విద్యుత్ స రఫరాలో అంతరాయాలు..రబీ సాగును ప్రభావితం చేస్తున్నాయి.అధికారు ల తనిఖీలు ఉన్నప్పటికీ అక్రమాలపై పూర్తిస్థాయి నియంత్రణ లేదన్న ఆరోప ణలు వినిపిస్తున్నాయి.పంట రుణాలు..గడప దాటడం లేదు.ప్రభుత్వం ప్రకటించిన పంట రుణాలు బ్యాంకుల నుంచి సకాలంలో మంజూ రు కావడం లేదని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.భూమి రికార్డులు..ఈ కేవైసీ..పాత బకాయిలు..కొత్త షర తుల పేరుతో రైతులను బ్యాంకుల చుట్టూ తిప్పుతున్నారని రైతు సంఘాలు ఆరోపిస్తున్నాయి.బ్యాంకు రుణాలు అంద కపోవడంతో అధిక వడ్డీలకు బయట నుంచి అప్పులు చేయాల్సి న పరిస్థితి వ స్తుందని రైతులు ఆందోళన చెందుతున్నారు.సీజన్ మొదలైంది..కానీ రైతుభ రోసా లేదు.ఎరువులు లేవు..రుణాలు రావు..ఇలాంటి పరిస్థితుల్లో సాగు ఎ లా చేయాలంటూ రైతులు ప్రశ్నిస్తున్నారు.రైతు భరోసా నిధులను వెంటనే వి డుదల చేయాలని..ఎరువులు సరఫరాపై ప్ర త్యేక పర్యవేక్షణ చేపట్టాలని.. బ్యాం కులపై ఒత్తిడి తీసుకువచ్చి పంట రుణాలను సకాలంలో మంజూరు చేయా లని రైతుసంఘాలు డిమాండ్ చేస్తున్నాయి.లేనిపక్షంలో యాసంగి కూడా రైతులకు మరో కష్ట కాలంగా మారే ప్రమాదం ఉందని హెచ్చరిస్తున్నా యి.



## గ్రామీణ స్థాయి క్రీడాకారులనుప్రోత్సహించేందుకే సీఎం కప్

కారేపల్లి జనవరి 21 ప్రభాతవార్త

గ్రామీణ స్థాయి క్రీడాకారులను ప్రోత్స హించాలని ఉద్దేశంతో రాష్ట్ర ప్రభుత్వం సీఎం కప్ క్రీడలు నిర్వహిస్తుందని ఎంపీడీవో శ్రీనివాసరావు అన్నారు. సింగరేణి మండల పరిధిలోని కొత్త తండా గ్రామపంచాయతీ డోలమైట్ టౌన్షిప్ యందు గల జెడి ఏవి పాఠశాల యందు సీఎం కప్ రెండవ ఎడిషన్ క్రీడలు బుధవారం ప్రారంభమయ్యాయి. ఈ సందర్భంగా అధికారులు సర్పంచులు క్రీడాజ్యోతిని వెలిగించి ఆటల పోటీలు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎంపీడీవో మాట్లాడుతూతెలంగాణను క్రీడల హబ్గా మార్చే లక్ష్యంతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఖిముఖ్యమంత్రి కప్ 2026 నిర్వహిస్తున్నట్లు తెలిపారు. 2036 ఒలింపిక్సే ధ్యేయంగా "గ్రామీణ స్థాయి నుంచి ప్రపంచ స్థాయి వరకు" అనే నినాదంతో ఈ క్రీడలను రూపొందించా రన్నారు.. మొత్తం 46 క్రీడాంశాల్లో పంచాయతీ స్థాయి నుంచి రాష్ట్ర స్థాయి వరకు ఐదు అంచెల్లో ఈ పోటీలు జరుగుతాయి. పారదర్శకత కోసం ప్రతి క్రీడాకారుడికి డిజిటల్ గుర్తింపు కార్డులు, ఏఐ మానిటరింగ్ వంటి సాంకేతికతను వాడుతున్నారు. ఈ కార్యక్రమంలోఎంపీ ఓ రవీంద్ర ప్రసాద్ కొత్త తండా గ్రామ సర్పంచ్ దారావత్ మంగీలాల్ మంగళ్ తండా గ్రామ సర్పంచ్ డి వెంకటేశ్వర్లు పంచాయతీ కార్యదర్శి హరి తదితరులు పాల్గొన్నారు.



## సంపూర్ణ మద్యపాన నిషేధం దిశగా చిన్నరాంచర్ల గ్రామం

బచ్చన్నపేట, జనవరి 21 ప్రభాతవార్త :

బచ్చన్నపేట మండలంలోని చిన్నరాంచర్ల గ్రామం ఆదర్శ మార్గంలో పయనిస్తోంది. గ్రామాన్ని మద్యరహిత గ్రామంగా మార్చాలనే సంకల్పంతో గ్రామసభలో కీలక నిర్ణయం తీసుకున్నారు. బుధవారం గ్రామ సర్పంచ్ మహమ్మద్ ఆజం అధ్యక్షతన నిర్వహించిన గ్రామసభలో గ్రామస్తులందరి సమక్షంలో సంపూర్ణ మద్యపాన నిషేధానికి ఏకగ్రీవంగా తీర్మానం చేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ గ్రామప్రజల ఆరోగ్యం, కుటుంబాల ఆర్థిక స్థితిగతులు, శాంతిభద్రతలను దృష్టిలో ఉంచుకుని ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలిపారు. వచ్చేనెల అనగా ఫిబ్రవరి 1వ తేదీ నుండి గ్రామంలో మద్యం విక్రయాలు, సేవనంపై పూర్తిస్థాయి నిషేధం అమల్లోకి వస్తుందని సర్పంచ్ స్పష్టం చేశారు. ఎవరైనా ఈ నిబంధనలను అతిక్రమిస్తే కఠిన చర్యలు తీసుకోవడంతో పాటు, గ్రామ పంచాయతీ నిబంధనల ప్రకా రం జరిమానాలు విధిస్తామని హెచ్చరించారు. ఈ నిర్ణయానికి గ్రామస్థులం దరూ సహకరించి చిన్నరాంచర్లను మండలంలోనే ఆదర్శగ్రా మంగా తీర్చిది ద్దా లని సర్పంచ్ కోరారు. కార్యక్రమంలో ఉప సర్పంచ్ కంత్రి యాదయ్య, వార్డు సభ్యులు, మహిళా సంఘాల ప్రతిని ధులు, గ్రామ పెద్దలు భాగస్వాములయ్యారు. మహిళాసంఘం సభ్యులు ఈ నిర్ణయాన్ని హర్షిస్తూ, మద్యం మహమ్మారి వల్ల చితికిపోతున్న ఎన్నో కుటుంబాలకు ఈ నిషేధం కొత్త వెలుగునిస్తుందని ఆశాభావం వ్యక్తంచేశారు.

## సీఎంకప్ క్రీడలను పరిశీలించిన అధికారులు



చింతపల్లి, జనవరి 21, ప్రభాతవార్త:

చింతపల్లి మండలం కుర్మపల్లి జిల్లా పరిషత్ ఉన్నతపాఠశాలలో నిర్వహిస్తున్న సీఎం కప్ 2025-26 క్లస్టర్ స్థాయి క్రీడా టోర్నమెంట్ నుఎస్ ఏ టి ఎస్ అసిస్టెంట్ కమిషనర్ అనిత,నల్గొండ జిల్లా డివైఎస్ఓ అక్బర్ అలీ బుధవారం సందర్శించారు.ఈ సందర్భంగా వారు జరుగుతున్న కబడ్డీ,వాలీబాల్ తదితర క్రీడలను పరిశీలించారు.క్రీడాకారుల ఉత్సా హం,క్రమశిక్షణ,ఆటతీరుపట్ల ప్రశంసలు వ్యక్తం చేశారు.గ్రామీణ ప్రాంతాలనుండి ఇంత మంచి స్థాయిలో క్రీడలు నిర్వహించడం అభినందనీయమని పేర్కొన్నారు.కాగా జడ్పీహెచ్ఎస్ కుర్మపల్లి పాఠశాల మౌలిక సదుపాయాల ఏర్పాట్లు,క్రీడా మైదానం,క్రీడల నిర్వహణతీరుపట్ల వారు సంతృప్తి వ్యక్తం చేశారు.పాఠశాల ప్రధానోపాధ్యాయులతోపాటు క్రీడల నిర్వహణలో కీలక పాత్ర పోషించిన పి డిని ప్రత్యేకంగా విచ్చేసిన అధికారులు అభినందించారు.ఈ క్లస్టర్ టోర్నమెంట్ ద్వారా గ్రామీణ యువతలో క్రీడా ప్రతిభను వెలికితీయడంతో పాటు,ఆరోగ్యకరమైన జీవనశైలికి ఈ క్రీడలు దోహదపడుతాయని అధికారులు పేర్కొన్నారు.సీఎం కప్ లక్ష్యాలకు అనుగుణంగా క్రీడలను విజయవంతంగా నిర్వహిస్తున్న నిర్వాహకులకు వారు శుభాకాంక్షలు తెలిపారు.

## ఆర్థిక సహాయం అందజేసిన జనార్ధన్‌రెడ్డి

చండూరు రూరల్, జనవరి 21, ప్రభాతవార్త:

చండూరు మండలంలో గల గుండ్రపల్లి గ్రామానికి చెందిన నక్క యాదయ్య మృతి చెందారు.ఈ విషయం తెలుసుకున్న కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు కాసాల జనార్దన్ రెడ్డి బుధవారం మృతదేహానికి పూలమా లవేసి నివాళులు అర్పించి.10వేల రూపాయలు ఆర్థిక సహాయం అందజేశారు.ఆయన వెంట మార్కెట్ కమిటీ డైరెక్టర్ భూతరాజు ఆంజనేయులు,కాంగ్రెస్‌పార్టీ ఎస్సీ సెల్ జిల్లా ఉపాధ్యక్షులు కురుపాటి గణేష్,గ్రామ శాఖ అధ్యక్షులు కాసాల పాండురంగారెడ్డి,వందనపు నరేందర్, తీగల చంద్రశేఖర్,కట్కూరి వెంకట్‌రెడ్డి,కురుపాటి నరేష్,ఏఐఎస్ఎఫ్ చండూరు మండల ప్రధాన కార్యదర్శి కురుపాటి పరమేష్,ఉన్నారు.

## బిజెపిలో చేరిన వార్డు మెంబర్లు......

చండూరురూరల్, జనవరి 21, ప్రభాతవార్త:

బిజెపి మునుగోడు నియోజకవర్గ అసెంబ్లీ ఇంచార్జ్ డాక్టర్ గంగిడి మనోహర్ రెడ్డి సమక్షంలో చండూరు మండలంలో గల బోడంగిపర్తి గ్రామానికి చెందిన బిజెపి జిల్లా నాయకులు వరికుప్పల యాదగిరి నాయకత్వంలో వివిధ పార్టీలకు చెందిన వార్డు మెంబర్లు సుమారు



20మందికిపైగా కార్యకర్తలు బుధవారం బిజెపిలో చేరారు.ఈ కార్యక్రమంలో చండూరు మండల అధ్యక్షులు,చామలపల్లి సర్పంచ్ ముదిగొండ రామాంజనేయులు,జోగిగూడెం ఉపసర్పంచ్ పెండెం ఉపేందర్, గొల్లగూడెం ఉపసర్పంచ్ పల్లెపు స్వామి,మండల నాయకులు నల్పరాజు యాదగిరి,పడసనబోయిన శ్రీను,ఓబీసీ మోర్చా మండల అధ్యక్షులు మాదగోని వెంకన్న, బోడంగిపర్తి బూత్ అధ్యక్షులు కట్కూరి రామలింగయ్య,సరికొండ సైదులు,బిజెపి నాయకులు పాల్గొన్నారు.

## మున్సిపాలిటీ టికెట్ల ఎంపికలో కమిటీదే కీలకపాత్ర

ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ :

మున్సిపాలిటీ టికెట్ల ఎంపికలో స్క్రీనింగ్ కమిటీ ఏర్పాటు చేయడం జరుగుతుందని, కమిటీదే కీలకమైన పాత్ర అని టీపీసీసీ అధ్యక్షులు మహేష్‌కుమార్‌గౌడ్ సూచించారని జనగామ డీసీసీ అధ్యక్షురాలు లకావత్ ధన్వంతి లక్ష్మీనారాయణ నాయక్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. డీసీసీ అధ్యక్షురాలు లకావత్ ధన్వంతి, టీపీసీసీ సభ్యులు లక్ష్మీనారాయణ నాయక్ మాట్లాడుతూ త్వరలో జరగబోయే మున్సిపాలిటీ ఎన్నికల్లో కాంగ్రెస్‌పార్టీ తరుపున పోటీచేసే అభ్యర్థుల ఎంపిక కోసం టీపీసీసీ ఆధ్వర్యంలో స్క్రీనింగ్ కమిటీలను ఏర్పాటు చేయనున్నట్లు టీపీసీసీ అధ్యక్షులు మహేష్‌కుమార్‌గౌడ్ తెలియచేశారన్నారు. పార్లమెంట్ నియోజకవర్గం పరిధిలో కమిటీ ఏర్పాటులో ప్రతీ పార్లమెంట్‌కు ఇన్‌చార్జి మంత్రి చైర్మన్‌గా, పార్లమెంట్ పరిధిలోని డీసీసీ అధ్యక్షులు కన్వీనర్‌లుగా, పార్లమెంట్ నియోజకవర్గంలోని ఎంపీ, ఎమ్మెల్యేలు, పోటీచేసిన అభ్యర్థులు, సీనియర్ నాయకులతో కమిటీ ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు.